సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 141

సోమవారం | 19 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : విదియ సా.6.02, రేవతి రా.8.23, వర్జ్యం ఉ.8.19 నుంచి 9.55 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.24 గం; సూర్యాస్తమయం: సా. 6.23 గం.



ఇక కురుక్షేత్రమే

కాంగ్రెస్ ప్లీనరీలో ప్రధాని మోడీపై నిప్పులు చెరిగిన రాహుల్ గాంధీ

• మేము పాండవులం ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు కౌరవులు • అసాధారణ అధికారం వారికి ఉన్న ధర్మం మావైపు ఉంది • ధర్మ యుద్ధంలో విజయం మాదే • దేశ భవిష్యత్తు మార్చే సత్తా కాంగ్రెస్‌దే • దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకుంది • బిజెపి జాతీయ అధ్యక్షుడు హత్య కేసులో నిందితుడు • దేశ ప్రజలంతా కాంగ్రెస్ కోసం ఎదురుచుస్తున్నారు • మేక్ ఇన్ ఇండియా కాదని మేడ్ ఇన్ చైనా ప్రోత్సాహం • వేల కోట్లు దోచుకున్న వారిని దేశం దాటించేశారు • భారతీయుడిగా నేను ఎక్కడికైనా వేళతా

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి)లపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఒక హత్య కేసులో నిందితుడు అని రాహుల్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో రెండవ రోజు ఆదివారం కొనసాగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, ఒక నిందితుడిని అధ్యక్షుడిగా చేసుకున్న పార్టీ బిజెపి అనివిమర్శించారు. వేల సంవత్సరాల క్రితం కౌరవులు, పాండవుల మధ్య కురుక్షేత్ర సంగ్రామం జరిగిందని రాహుల్ పేర్కొంటూ, తాము పాండవుల్లా ధర్మం కోసం పోరాడుతుంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కౌరవుల్లా అధికారం కోసం పాకులాడుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఆ నాటి ధర్మ యుద్ధంలో కౌరవులకు అసాధారణ సైనిక బలం, యోధానుయోధులు, ధనం ఉండగా పాండవులు చాలా తక్కువ సైన్యంతోనే ధర్మం వైపు నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. చివరకు గెలిచింది ధర్మమేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లా ప్రవర్తించలేదని ఆయన చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకుందని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌కు గళమైతే కాంగ్రెస్ పార్టీ జాతికి గళమని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ ప్రజల పక్షాన వారి గొంతుకను వినిపిస్తున్నదని ఆయన చెప్పారు. గాంధీజీ 50 ఏళ్లు పోరాటం చేసి స్వాతంత్ర్యం తెచ్చారని, గాంధీజీ పోరాటం చేస్తే వీర్ సావర్కర్ అర్థిస్తూ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకుందని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం అంచనాలకు అనుగుణంగా పని చేయడం లేదని ఆయన విమర్శించారు. మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ ఆర్థిక వ్యవస్థలను కూలదోసిందని, జమ్ము కాశ్మీర్ అంశంలో సరైన నిర్ణయాలు తీసుకోలేక పోయిందని రాహుల్ విమర్శించారు. 'మనది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. ఎక్కడికైనా వెళ్లి ఒక యువకుడిని ఏమి చేస్తున్నావని అడిగితే ఏమీ చేయడం లేదని చెబుతాడు. యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతోంది. మా ఉపాధి సంగతి ఏమిటని దేశ యువత ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ హస్తమే

మిగతా 6లో

భారత్‌కే నిదహాస్ ట్రోఫీ



• బంగ్లాదేశ్‌పై 4 వికెట్లతో విజయం • టీ20 ముక్కోణపు సిరీస్ ఫైనల్ • చివర్లో చెలరేగిన దినేష్ కార్తీక్ • కెప్టెన్ రోహిత్ శర్మ అర్ధ శతకం

వివరాలు 12లో

ఇక తెలంగాణలో వెలుగులే

• మిగులులో తెలంగాణ వృద్ధి • రాష్ట్ర ప్రజానీకానికి శుభం జరగాలి • ప్రజల్లోకి వెళ్లండి సీట్లు వస్తాయి • మిగులు రాష్ట్రంగా తెలంగాణ ఖాయం • దేశాభివృద్ధిలో మనదే అగ్ర భాగం • రైతులు సుఖంగా ఉండాలని మా ప్రయత్నం • రాష్ట్రంలో శాంతి భద్రతలు భేష్ • హోమ్ ఆరోగ్య శాఖలకు సమర్థవంతంగా కృషి చేయాలని పిలుపు • టికెట్టు కావాలంటే ప్రజల్లోకి వెళ్లాల్సిందే • ఉగాది వేడుకల్లో సీఎం కేసీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం కొత్త సంవత్సరం 'విళంబి'లో మిగులు రాష్ట్రానికి డోకా లేదని, సుసంపన్నంగా మిగులు రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రజానీకానికి శుభం జరగాలని, మంచిగా పంటలు పండాలని, సకల జనులు సుఖసంతోషాలతో గడపాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు సీఎం చెప్పారు. ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌లో జరిగిన ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రజలు సకల సంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించాను. రైతాంగం సుభిక్షంగా ఉండాలి. ఈ రోజు స్వీకరించే పచ్చడి.. సందేశాత్మకంగా ఉంటుంది. తీపి, వగరు, పులుపులాగే జీవితం కూడా ఉంటుందన్నారు. భగవంతుడికి నమస్కరించి అన్ని సంవత్సరాల్లాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రజానీకానికి మంచి జరగాలని మంచి వర్షాలతో పంటలు పండి.. రైతాంగం సంతోషంగా ఉండాలని.. సర్వ ప్రజలు సకల సంతోషాలు కలిగి ఉండాలని భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నా. పంచాగ కర్త ఒక శుభకరమైన వార్త చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాశి కర్కాటక రాశి.. (నాది కూడా అదే రాశి) ఆదాయం 8, వ్యయం 2 అని చెప్పారు. తెలంగాణ బడ్జెట్ మిగులు రాష్ట్రంగా ఉంటుంది. మహేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు. రాబడి బాగుంటుంది కాబట్టి. ఇక డీజీపీ, నాయిని నర్సింహారెడ్డి చాలా సంతోషంగా ఉన్నారు. మేము ఎవరినీ కొట్టే పరిస్థితిలేదు.. ఎవరినీ పట్టుకునే పరిస్తితి లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుంటాయి. ఈ దుర్మార్గుల ప్రకోపం తగ్గుతుంది అని చెప్పారు. చాలా సంతోషం. సంతోష్ శర్మ చాలా చతురుడు. ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కాబట్టి .. ఏ రాశి వారికి టిక్కెట్లు ఢోకాలేదు. ఏ రాశి వారికి ఇబ్బంది అవుతుందో చెప్పారు. మరి ఆయా రాశుల వారు జాగ్రత్తగా ఉండాలి. టిక్కెట్లు సంపాదించుకోవాలంటే హైదరాబాద్‌లో ఎక్కవగా ఉండకుండా ప్రజల్లో ఉండి మంచి పేరు తెచ్చుకుంటే ఆటోమేటిక్‌గా వస్తుంది కాబట్టి దానిగురించి గొడవేలేదని సూచించారు. తెలంగాణ అద్భుతమైన వెలుగుజిలుగులతో విరాజిల్లుతుందని పంచాంగకర్తలు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాశి కర్కాటక రాశి. ఆదాయం 8, వ్యయం 2. రాష్ట్రం తప్పకుండా సుసంపన్నంగా ఉంటుంది. తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉంటుందని సంతోష్ కుమార్ శాస్త్రి చెప్పారు. ఆ విధంగానే రాష్ట్రం ఉండబోతుందని సీఎం స్పష్టం చేశారు. హోం, ఆరోగ్య శాఖల పనితీరు బాగుటుందని శాస్త్రి చెప్పడంతో ఆ శాఖల మంత్రులకు ఎలాంటి ఢోకా లేదనిసీఎం అన్నారు. శాంతి భద్రతలు సుభిక్షంగా ఉంటాయని

మిగతా 6లో

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ స్కెచ్

• నేడు కోల్‌కతాలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతాతో భేటీ • పలువురు కాంగ్రెస్,బీజేపేయేతర పార్టీ నేతలతో మంతనాలు • త్వరలో ప్రత్యేక సమన్వయ కర్తల నియామకం వరుస సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు

8లో



మాకేమి ఇచ్చారు

పీయూష్ గోయల్‌కు కేటీఆర్ ప్రశ్న

• హామీల అమలులో కేంద్రం తాత్సారంపై ఆగ్రహం • సామాజిక మాధ్యం వేదికగా కేంద్ర మంత్రిని నిలదీసిన వైనం • ఏపీకిచ్చిన నిధుల లెక్కలు చెబుతున్నట్లుగానే తెలంగాణకిచ్చిన నిధుల వివరాలు చెప్పాలన్న కేటీఆర్





హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమి చేసిందో చెప్పాలని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా కేంద్రం తాత్సారం చేస్తోందని టీఆర్‌ఎస్ నేతలు మండిపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ, వైస్సార్సీపీలు అవిశ్వాసాన్ని ప్రతిపాదించిన నేపథ్యంలో, ఏపీకి ఎంతో చేశామంటూ రైల్వేశాఖ మంత్రి పీయూష్‌గోయల్ సామాజిక మాధ్యం వేదికగా వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్న ఆయన, ఇప్పటికే ఎంతో చేశామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పురోగమించేందుకు తమవంతు మద్దతునిస్తున్నామనే చెప్పారు. పీయూష్‌గోయల్ చేసిన ట్వీట్‌పై, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు తామేమి చేశామో లెక్కలతో సహా వివరిస్తున్న కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ కోసం అదే రీతిలో గణాంకాలసహా వివరించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. కేటీఆర్ డిమాండ్‌తో కమలనాథులు ఒక్కసారి ఆత్మరక్షణలో పడ్డారు. ఏపీలో తమ పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు కేంద్రమంత్రి ట్వీట్ చేస్తే, దానిపై పొరుగు రాష్ట్ర మంత్రి స్పందించడమో ఏమి చెప్పాలో పాలుపోని పరిస్థితి నెలకొందని బీజేపీ

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మీరు పాండవులేంటి?



• రాహుల్‌పై భగ్గుమన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ • హిందూ దేవతల గురించి మాట్లాడటమేంటని ఎద్దేవా • ఇందిర హయాంలో మీడియాపై ఆంక్షల సంగతి ఏంటని నిలదీత • అమిషాపై ఎలాంటి కేసులు లేవని స్పష్టీకరణ

వివరాలు 11లో

దేశం దిగజారుతోంది

• దేశ ఆర్థిక పరిస్థితిపై మాజీ ప్రధాని మన్మోహన్ ఆందోళన • కాశ్మీర్‌తో సహా దేశంలో అభద్రత భావం నెలకొంది • జిఎస్టీ, నోట్ల రద్దుతో జనానికి ఇబ్బందులు • వ్యవస్థ పట్టాలు ఎక్కాలంటే కాంగ్రెస్ రాక తప్పదు • ప్రధాని నరేంద్ర మోడీపై మన్మోహన్ నిప్పులు

వివరాలు 11లో



అంతా ఇంతే!



ఈవీఎంల మీద మన గెలుపు ప్రజలకు అనుమానంగా ఉన్నట్టుంది

రానుంది రాజన్న పాలన

• వైఎస్సార్ పాలనను మళ్లీ చూడబోతున్నాం • ఉగాది వేడుకల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి • ఉగాది వేడుకల్లో పంచాంగకర్తల భవిష్యవాణి • జననేత వైఎస్ జగన్‌కు ఆశీర్వాదాలు



(గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : మహానేత వైఎస్సార్ సువర్ణ పాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజలు మళ్లీ చూడ బోతున్నారని పంచాంగకర్తలు పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో జననేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని చెప్పారు. ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా గుంటూరు జిల్లా కాకుమానులో జరిగిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని పురోహితులు ఆశీర్వదించారు. ప్రజాసంకల్ప యాత్ర శిబిరం వద్ద జరిగిన ఈ వేడుకల్లో పలువురు పండితులు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి 135 సీట్లు ఖాయం

విళంబి అంటే పొడవైనదనే అర్థం వస్తుందని, అధికమాసాలు ఎక్కువ ఉన్నందున దీనిని పొడవైన సంవత్సరంగా భావించవచ్చని పంచాంగకర్తలు చెప్పారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి వైఎస్ జగన్ జాతకంలోని సమస్యలన్నీ తీరిపోతాయని, అటుపై రాజయోగం పడుతుందన్నారు. 2019లో జగనన్న ముఖ్యమంత్రి అవుతారని, వైఎస్సార్‌సీపీకి 135 సీట్లు వస్తాయని తెలిపారు. జగన్‌కు, రాష్ట్రానికి మంచి జరుగాలనే ఉద్దేశంతో సహస్త్రచండీ యాగం తలపెట్టామని, రెండేళ్లపాటు యాగం నిర్వహిస్తామని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక జగన్ పూర్ణాహుతి కోసం వస్తారని స్వాములు శుభం పలికారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పిన వైఎస్ జగన్ ఇంటింటా మంచి జరగాలని కోరుతున్నానన్నారు.

115వ రోజు ప్రజాసంకల్పయాత్ర షెడ్యూల్

ప్రజాసమస్యలపై

మిగతా 6లో

సింగపూర్ పాలన కావాలి

• ఆ కల్చర్ పోతేనే అమరావతి విశ్వనగరం • రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చామన్నారు • అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలి • పద్ధతి లేకుండా విభజన చేశారనే పార్టీ ఏర్పాటు • ఉగాది వేడుకల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగి నప్పుడు రాజధాని లేకుండా గెంటేశా రు. ఒక పద్ధతి లేకుండా విభ జన చేశారన్న ఆవేదనతోనే తాను జనసేన పార్టీని స్థాపిం చినట్లు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆదివారం అమరావతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమరావతిని ప్రారంభించినప్పుడు అందరిలానే ఈ రాష్ట్రానికి సంబంధించిన వాడిగా, ముఖ్యంగా బాపట్లలో పుట్టిన వాడిగా ఇక్కడ రాజధాని రావడం నాకు ఇష్టమే. ప్రజలకు జరుగుతున్న

మిగతా 6లో

ప్రతి పండుగలో ఆధ్యాత్మికత, శాస్త్రీయత ఉంటుంది: డాక్టర్ కె.లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: భారతీయ సమాజంలో ప్రతి పర్వదినానికి ఓ విశిష్టత ఉందని, వేదాలు, పురాణాలు, పూర్వీకుల నుంచి సాంప్రదాయకంగా వస్తున్న ప్రతి పండుగలో ఎంతో శాస్త్రీయత, చరిత్ర ఇమిడి ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ అన్నారు. ఉగాది పండుగ కూడా ప్రకృతితో ముడిపడి ఉందని, ఆ విషయం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని చెప్పారు. ఆదివారం విళంబి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు ముందుగా విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మన పండుగల్లో ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయత ఉంటుందని, రాబోయే తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు మన పండుగల ప్రత్యేకతను సైతం వివరించి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజ స్థాపనతో పాటు సబ్ కా సాత్...సబ్‌కా వికాస్ పేరుతో కుల మతాలకతీతంగా, అంత్యోదయ సిద్ధాంతానికి అనుగుణంగా అందరూ బాగుపడాలన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. సర్వేజనా సుఖినోభవంతు అన్న సూత్రంతో బీజేపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అనేక చర్యలు చేపట్టిందని డాక్టర్ లక్ష్మన్ పేర్కొన్నారు.



అవిశ్వాసంపై సై అంటే సై

- ఢిల్లీ వేదికగా తెలుగుదేశం పార్టీ సమరం
- ఎవర్ని బలపరచడానికంటూ విపక్షాలపై సీఎం ఫైర్
- తీర్మానంపై ఓటింగ్‌కు పట్టుబట్టాలని ఎంపీలకు సూచన
- కేంద్రం కుతంత్రాల్ని తిప్పికొట్టిన చరిత్ర తమదని వ్యాఖ్య
- ఏపీతో చెలగాటమాడితే పరాభవం తప్పదని హెచ్చరిక

(న్యూఢిల్లీ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి)

దేశ రాజధానిలో సోమవారం ఏం జరగనుంది. ఈ ఉత్కంఠతోనే దేశం మొత్తం ఢిల్లీ వైపు చూస్తోంది. ఢిల్లీ వేదికగా మోదీపై టీడీపీ సమరం తీవ్రం చేస్తోంది. అన్ని పార్టీల మద్దతు కూడగడుతోంది. దారుణమైన వంచెనకు గురైన ఏపీకి న్యాయం చేసేందుకు ఇతర పార్టీలు కూడా పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నాయి. కానీ ఏపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. మోడీపై యుద్ధం చేస్తున్న చంద్రబాబుపై ప్రతిపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. దీంతో చంద్రబాబు మండిపడుతూ ఎవరిని బలపరచడానికి ఇలా చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. కానీ జనసేన, వైసీపీల పోరాటం మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రిపైనే సాగుతోంది. టీడీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసును స్పీకర్ సుమిత్రా మహాజన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. నిబంధనలకు అనుగుణంగా 50 మందికిపైగా సభ్యులు మద్దతు తెలిపితే చర్చ జరుగుతుంది. చర్చ అంటూ జరిగితే అవిశ్వాసం వీగిపోయినా విపక్ష పార్టీలకు పెద్ద విజయమే. విభజన హామీలపైనే ప్రధానంగా చర్చ జరుగుతుంది కాబట్టి ఏపీ విభజన హామీలపై కేంద్రంపై చివరి క్లారిటీ కూడా వస్తుంది. అందుకే ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అవిశ్వాసానికి మద్దతు కూడగట్టేందుకు అమరావతి నుంచే వ్యూహాలు రచిస్తున్నారు. శని, ఆదివారాలు సెలవురోజులైనా ఆరుగురు ఎంపీల బృందాన్ని ఢిల్లీలోనే ఉండాలని ఆదేశించారు. జాతీయ పార్టీల మద్దతు కూడగట్టేందుకు వారికి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. వారి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇప్పటికే 200 మందికి పైగా ఎంపీల మద్దతు కూడగట్టినట్లు జాతీయ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. 50 మంది సభ్యుల మద్దతు ఇప్పటికే లభించింది. టీడీపీ ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై ఇప్పటికే బీజేపీలో కలకలం రేగుతోంది. దేశ రాజకీయాల్లోనూ కీలక పరిణామాలకు కారణమవుతోంది.

కేంద్రంపై అవిశ్వాసం సమంజసమే...

విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చి తీరాల్సిందేనన్న అభిప్రాయం అన్ని వర్గాల ప్రజల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రానికి బీజేపీ నమ్మక ద్రోహం చేసిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కేంద్రంపై టీడీపీ అవిశ్వాస తీర్మానం పెట్టడం ముమ్మాటికీ సమంజసమే అంటున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా, రైల్వేజోన్ వంటి హక్కులను రాబట్టుకునేందుకు రాజకీయాలు పక్కన పెట్టి అన్ని పార్టీలు కలిసి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు. టీడీపీతో బీజేపీ మిత్రపక్ష పార్టీగా ఉంటూనే రాష్ట్రానికి అన్యాయం చేయడాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. 2014 ఎన్నికల ప్రచారంలో మోడీ చేసిన ప్రసంగాలను, ఇచ్చిన హామీలను ఆయన విస్మరించారా అని ప్రశ్ని స్తున్నారు. సోషల్ మీడియాలో తాజా రాజకీయ పరిణామాలపై విపరీతమైన ప్రచారం జరుగుతోంది. మోడీ అండ్ కో వ్యవహరిస్తున్న తీరు పట్ల నెటిజన్లు మండిపడుతున్నారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో కొందరు నాయకులు స్వార్థ బుద్ధితో ముఖ్యమైన విషయాలను పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తున్న వైనాలపై కూడా సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి పలు దేశాల్లో ఉంటున్న ఎన్ఆర్ఐలు సైతం ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తీవ్రంగా స్పందిస్తున్నారు. మోదీ మోసంపై సోషల్ మీడియాలో అనేక పోస్టింగ్‌లు వైరల్ అవుతున్నాయి. ఢిల్లీ మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో హాట్ హాట్‌గా ఉంటే రాష్ట్రంలో మాత్రం భిన్న రాజకీయాలు నడుస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రులు అందరూ ఒక్కటై ఎలా పోరాడారో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే విధంగా ఒక్క తాటిపై నిలబడితే ప్రత్యేక హోదా దానంతట అదే వస్తుందన్న అభిప్రాయం అందరిలో ఉంది.

జగన్‌పై కేసుల్ని కొట్టేస్తారేమో...

వైసీపీ అధ్యక్షుడు జగన్ అనుచరులు ప్రధాని కార్యాలయంలోనే ఉంటున్నారని, దానికి బదులుగానే ఆయనపై కేసుల్లో సడలింపులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇదంతా కుట్ర రాజకీయాల్లో భాగమేనని, రేపోమాపో జగన్‌పై ఉన్న కేసులన్నీ కొట్టేస్తారన్న ప్రచారమూ జరుగుతోందని తెలిపారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి టీడీపీ ఎంపీలు, శాసనసభ వ్యూహ కమిటీ ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వైసీపీని ఎవరూ నమ్మడం లేదని, అందుకే ఆ పార్టీ పెట్టిన అవిశ్వాసానికి స్పందన రాలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తెదేపా అవిశ్వాస తీర్మానం పెట్టిన గంటలోనే పలు పార్టీలు సానుకూలంగా స్పందించాయని, జాతీయ స్థాయిలో తెదేపాకు ఉన్న విశ్వసనీయతకు ఇదే నిదర్శనమని తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో సోమవారం ఓటింగ్‌కు పట్టుబట్టాలని, డివిజన్ అడగాలని సభ్యులకు సూచించారు. ఆరుగురు సభ్యుల ఎంపీల బృందం ఈ రెండు రోజులు ఢిల్లీలోనే ఉండాలని, అన్ని పార్టీల నేతలనూ వ్యక్తిగతంగా కలవాలని, తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాసానికి మద్దతు కూడగట్టాలని సూచించారు. ఇది అత్యంత కీలకమైన సమయం. ఎంపీలంతా మరింత చురుగ్గా, ఉత్సాహంగా పనిచేయాలి. అవిశ్వాసంపై మనం సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకున్నామని, మూడు పార్టీల మహాకుట్రను బయట పెట్టామని ప్రజల్లో చర్చ జరుగుతోంది అని తెలిపారు. కేంద్రాన్ని ప్రశ్నించకుండా జగన్, పవన్ నన్ను విమర్శిస్తున్నారు. ఈ సమయంలో నన్ను బలహీనపరిచి ఎవరికి లాభం



చేకూరుస్తున్నారు? దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపే చూస్తోంది. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రజల గొంతు వినిపించాం. మనకు కావలసింది రాజకీయం కాదు. రాష్ట్రానికి న్యాయమే లక్ష్యమని తెలిపారు. కేసుల మాఫీకే వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధాని కార్యాలయంలో తిరుగుతున్నారని, కేంద్ర పెద్దలకు పాదాభివందనాలు, ప్రదక్షిణలు దానిలో భాగమేనని ఆరోపించారు. లోక్‌సభలో అశోక్‌గజపతిరాజు, రాజ్యసభలో వై.ఎస్.చౌదరి సమర్థంగా మన వాదన వినిపించారని, ఆ స్ఫూర్తిని కొనసాగించాలని, రాష్ట్రానికి న్యాయం జరిగేంత వరకు పోరాడాలని ఆదేశించారు. దిల్లీలో ఇప్పటికే పలు పార్టీల నేతలను కలిశామని, వారంతా మద్దతు ప్రకటించారని, రాష్ట్రానికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని అభిప్రాయపడుతున్నారని టీడీపీ లోక్‌సభా పక్ష నేత తోట నరసింహం తెలిపారు. జాతీయ టీవీ ఛానళ్లలో జరుగుతున్న చర్చనూ ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రస్తావించారు. ప్రధాని మోడీని విమర్శించకుండా చంద్రబాబు, లోకేష్‌లపై ఎందుకు ఆరోపణలు చేశారని ఒక టీవీ యాంకర్ పవన్‌కల్యాణ్‌ను ప్రశ్నించగా సమాధానం దాటవేశారని తెలిపారు. లోకేష్‌పై చేసిన ఆరోపణలకు రుజువులు చూపాలని అడిగినా జవాబివ్వలేదని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆరోపణలు చేసిన మర్నాడే వాటి గురించి పవన్‌కల్యాణ్ వద్ద విలేకరులు ప్రస్తావించగా అందరూ అంటున్నారు కాబట్టే తానూ అన్నానని బదులిచ్చారు. గతంలో సాక్షి పత్రికలో వచ్చిన పసలేని ఆరోపణల్నే పవన్ చేశారు. ప్రజలు వాటిని గమనిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ జాతీయ రాజకీయాల్లోకి వస్తోందని, ఫ్రంట్ ఏర్పాటుచేస్తోందంటూ జాతీయ ఛానళ్లు సమస్యను పక్కదారి పట్టించేలా ప్రచారం చేస్తున్నాయని సీఎం రమేష్ ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడకుండా జాతీయ రాజకీయాలపై మీడియా దృష్టి పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జాతీయ మీడియాలో చర్చ జరిగేలా ఎంపీలు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఏపీతో చెలగాటమాడితే పరాభవమే...

ఆంధ్రప్రదేశ్‌తో చెలగాటమాడితే ఎంతటివారికైనా పరాభవం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రాన్ని అన్యాయంగా, అశాస్త్రీయంగా విభజించిన కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాలేదన్నారు. రాష్ట్ర సుస్థిరతను దెబ్బతీయాలని చూస్తున్న శక్తుల ఆటలు సాగనివ్వబోమని ఆయన పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ కుట్రల్ని, కుతంత్రాల్ని తిప్పికొట్టిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉందని తెలిపారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసిన ప్రధాని ఇందిరాగాంధీ ప్రజాగ్రహానికి తలవంచి మళ్లీ ఆయన్ను ముఖ్యమంత్రిని చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

కేంద్రమంత్రి తోమర్‌కు ఘన స్వాగతం



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌కు ఘన స్వాగతం లభించింది. ఆదివారం నగరానికి వచ్చిన తోమర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్, పబ్లిసిటీ సెల్ కన్వీనర్ పెరిక సరేష్‌ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. నగరంలో ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర మంత్రిని లక్ష్మన్ మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణల పరిస్థితులపై కేంద్రమంత్రి ఆరా తీశారు. రాబోయే ఎన్నికల్లో బిజేపీని అధికా రంలోకి వచ్చే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తోమర్ లక్ష్మన్‌కు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని బిజేపి పబ్లిసిటీ సెల్ కన్వీనర్, జాతీయ బిసి సంక్షేమశాఖ సంఘం ప్రధాన కార్యదర్శి పెరిక సురేష్ ప్రత్యేకంగా సత్కరించారు. హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అత్యధికంగా నిధులు కేటాయిం చామని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి చెప్పారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా సాగాలని సీఎం కేసీఆర్..ఎకరాకు రూ.4వేల చొప్పున పంట పెట్టుబడి ఇవ్వబోతున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.12వేల కోట్లు కేటాయించారని చెప్పారు. తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌ను అంది ంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అంది ంచి దేశానికే ఆదర్శంగా నిలిచామని మంత్రి మహేందర్ రెడ్డి వెల్లడించారు.

దేవేందర్‌గౌడ్‌కు ప్రధాని శుభాకాంక్షలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందం గౌడ్‌కు ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం మార్చి 18న దేవేందర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని మోదీ ట్విట్టర్ వేదిగా స్పందించారు. దేశ ప్రజలకు సేవలందించేందుకు వీలుగా కావాల్సిన ఆరోగ్యకర, ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణలో 16 ఎంపీ స్థానాలు గెలుచుకుంటాం



మాజీమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఢిల్లీ, మేజర్‌న్యూస్: రానున్నా ఎన్నికల్లో 16 ఎంపీ సీట్లు గెలిచుకుని ఆరు దశాబ్దల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ రుణం తీర్చుకుంటామని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 2019లో 100 ఎమ్మెల్యేల తో పాటు 16 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రానున్నా ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించడమే తమ లక్ష్యమ న్నారు. థర్డ్‌ఫ్రంట్ అంటున్న కేసీఆర్, మోదీ ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఎందుకు మద్దతు ఇవ్వలేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు. మెదీ అధికారంలోకి వచ్చాక పెట్రోలు ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. దేశ ప్రజలు జీఎస్టీ,డీమానిటేషన్ తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. రైతులు పంటకు కనీస మద్ధతు ధర కూడా దొరకడం లేదన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సంస్కరణలు తెచ్చినట్లుగా రాహుల్ కూడా దేశంలో పలు మార్పులను తీసుకొస్తారని నమ్మకం తమకుందన్నారు.

ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ



- నవతరాన్ని రాజకీయాల్లోకి తీసుకురావాలనే ప్రయత్నం
- సామాజిక సమతౌల్యం రావాలన్నదే ఉద్దేశం
- మోడీని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నది నేనే
- తూటాకు తూటా పేల్చాలనుకోను
- ఒక్కసారిగా యూటర్న్ తీసుకోలేదు
- చంద్రబాబుపై ఇప్పటికీ వ్యక్తిగతంగా గౌరవమే
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): వచ్చే 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ స్వతంత్రంగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. నవతరాన్ని, యువతరాన్ని రాజకీయాల్లోకి తీసుకురావాలనేది నా ఆలోచన అని, రాజకీయంగా ప్రత్యేకంగా ఎలాంటి ప్రణాళికలు ఇప్పటివరకు లేవన్నారు. 2019 ఎన్నికల్లో పూర్తి స్వతంత్రంగా ఉండాలనుకుంటున్నానని, ప్రధానంగా సామాజిక సమతౌల్యం తీసుకురావాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. విజయవాడలో జనసేన పార్టీ సమన్వయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో మీ వైఖరి ఎలా ఉంటుందని ప్రశ్నించగా అటు జగన్‌తో వెళ్లాలని, ఇటు టీడీపీతోనే ఉండాలని అనేవారు తన మద్దతుదారుల్లోనూ ఉన్నారని అయితే, ఈసారి స్వతంత్రంగానే వెళ్లాలన్నదే తన అభిప్రాయమన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా తాను ఎప్పటి నుంచో మాట్లాడుతూనే ఉన్నానని, ఆ రోజు అరుణ్‌జైట్లీని ఉద్దేశించి ఆంగ్లంలో మాట్లాడటం వల్ల సరిగా చేరలేదేమోనన్నారు. మోడీని తాను ఎక్కడ విస్మరించాను? ఎక్కడ మాట్లాడకుండా ఉన్నాను? ఈ విషయంలో పూర్తిగా ప్రజల పక్షమే తీసుకుంటానన్నారు. మన నాయకులు మోడీ గురించి మాట్లాడటానికి భయపడతారు కదా అని వ్యాఖ్యానించారు. వెంకయ్యానాయుడిని ఎందుకు ఎవరూ విమర్శించడం లేదని ప్రశ్నించారు.

ప్రత్యేక హోదా కార్యాచరణపై...

ప్రత్యేక హోదాకు సంబంధించి భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడుతూ జనసేనకు యువకుల, ఇతరుల మద్దతు ఉంది. వారిని సరైన మార్గంలో నడిపించాల్సి ఉంది. తెలుగుదేశం వంటి పార్టీలు పూర్తిగా వ్యవస్థీకృతమైపోయి ఉన్నాయి. ఇప్పటికే ప్రత్యేక హోదా విభజన హామీలపై సీపీఎం, సీపీఐ, ఇతర ప్రజా సంఘాలు పోరాడుతున్నాయి. వారికి ఒక స్పష్టమైన ఆలోచన ఉంది. అసలు ఈ వ్యవహారం ఇక్కడి వరకు రాకూడదనే అనుకున్నా.

సీఎంకు ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్నా...

తెలుగుదేశం ప్రభుత్వ విధానాలు, రాజధాని భూములు ఇతర్రతా అంశాలపై హఠాత్తుగా యు టర్న్ తీసుకోలేదు. ఎప్పటి నుంచో ముఖ్యమంత్రికి అభిప్రాయాలు చెబుతూనే వస్తున్నా. చంద్రబాబుపై నాకు ఇప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉంది. నేను ఎప్పుడూ సమస్య పరిష్కారం కావాలనుకుంటా. రాజకీయం చేయాలనుకోను. అవసరమైనప్పుడే మాట్లాడతా. తూటాకు తూటాలా మాటకు మాట సమాధానం చెప్పాలనుకోను. నా రాజకీయ పద్ధతులువేరు అని అన్నారు.

మత్స్యకారులకు దన్నుగా రాష్ట్ర ప్రభుత్వం



ఆర్థికమంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మత్స్యకారులకు అన్ని రకాలుగా సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆక్వా ఎక్స్‌పో ఇండియా 2018 ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం ఏర్పడక ముందు మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నోచుకోలేదన్న ఆయన, కోస్తా తీర ప్రాంతాల మత్స్యకారులను ఒక రకంగా, తెలంగాణ మత్స్యకారులను మరో విధంగా చూసేవాళ్లని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వం మత్స్య కారుల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఉచి తంగా సీడ్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. చేపల సీడ్ ఇవ్వడం నుంచి, అవి పెరి గాక కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టి మంచి ధరకు అమ్మేదాక ప్రభుత్వం మత్స్యకారులకు తోడుగా ఉంటుందన్నారు. టెక్నాలజీని వాడుకుని మత్స్య సంపదను పెంచా లన్నారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.

కంగారులో కమలనాథులు?



- ఎవరో చీటీ ఇచ్చేస్తే మోడీ మాట్లాడతారా?
- జాతీయ పార్టీ ప్రధాని అభ్యర్థికి ప్రత్యేక హొదా గురించి తెలియదా?
- బీజేపీ నేతల వ్యాఖ్యలపై తెలుగు ప్రజల విస్మయం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కమల నాథుల్లో కంగారు మొదలైనట్లు కనబ డుతోంది. ఒక వైపు తెలంగాణ బీజేపీ నేత వ్యాఖ్యల తీరుపై తెలుగు ప్రజలు విస్మయానికి గురికా గా..మరో వైపు కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ ట్విట్టర్ వేదికగా స్పందించిన తీరు వీరి తొందరపాటును తెలియజేస్తుంది. ఏపీకి ఎక్కువ నిధులిచ్చామని కేంద్ర మంత్రి..ఏపీ సీఎం చంద్రబాబుకు వివరణ ఇచ్చిన తీరుపై తెలంగాణ మంత్రి కేటీఆర్ అదే ట్విట్టర్ వేదికగా ప్రశ్నించి కేంద్ర మంత్రిని ఇరుకునబెట్టారు. నిన్న మొన్నటి వరకూ తిరుగులేని అధికారాన్ని ఎంజాయ్ చేస్తూ.. వచ్చేసార్వత్రిక ఎన్నికల్లో గెలుపు పక్కా అన్నట్లుగా ఫీలైన వారికి.. గడిచిన వారంలో వారి ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బ తీసే పరిణామాలు క్రమంగా చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఒక వైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించగా.. మరోవైపు కేంద్రప్రభుత్వంపై ఏపీ విపక్ష నేత వైఎస్ జగన్ అవిశ్వాసం ప్రకటించడం.. జనసేనాని పవన్ నిప్పులు చెరగటం.. బీజేపీతో ఉన్న బంధానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు కటీఫ్ చెప్పటం.. కంచుకోట లాంటి సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ దారుణంగా ఓటమిపాలు కావటం లాంటివి కమలనాథులకు కొత్త కంగారును తెచ్చి పెట్టాయి. తమను తెగ ఇబ్బంది పెడుతున్న అంశాలపై బీజేపీ నేతలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ హడావుడిలో తామేం మాట్లాడుతున్నామన్న విషయాన్ని వారు మరచిపోతున్నారు. తాజాగా కిషన్ రెడ్డి వ్యవహారమే తీసుకోండి.. తనకు ఏ మాత్రం సంబంధం లేని ఏపీ ప్రత్యేక హోదా మీద నోరు విప్పి.. ఆంధ్రోళ్ల చేత తిట్టించుకునే పని చేస్తున్నారు. ఆంధ్రోళ్లే కాదు.. తెలంగాణ వాళ్లు కూడా కిషన్ రెడ్డిని విమర్శించక తప్పదు. ఎందుకంటే.. ఆయన మాటలు అలా ఉన్నాయి మరి. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మోడీ తిరుపతి సభలో చెప్పిన దానిపై కిషన్ కొత్త మాట చెప్పుకొచ్చారు. ఆ సభలో ఎవరో ఇచ్చిన చీటిని చూసి చదివేశారని.. అప్పట్లో ఏపీపై అవగాహన లేదని.. ఇప్పుడు పూర్తి అవగాహన ఉన్నట్లు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో ఒక జాతీయ పార్టీ ప్రధాని అభ్యర్థిగా ఉన్న నేతకు ఎవరో వచ్చి చీటి ఇవ్వటం ఏమిటి? ఆయన వెనుకా ముందు చూసుకోకుండా మాట్లాడి.. హామీ ఇవ్వటం ఏమిటి? నమ్మటానికి కూడా వీల్లేనట్లుగా ఉన్న కిషన్ రెడ్డి మాటలు చూస్తేనే ఆయనేం చెప్పాలనుకుంటున్నారో అర్థమవుతుంది. ఇలాంటి మాటలు ఆయన ఇమేజ్ ను డ్యామేజ్ చేయటమే కాదు.. మోడీకి దన్నుగా నిలవాలనుకునే ప్రయత్నంలో ఆయన అడ్డంగా మునిగిపోతారన్న వాస్తవాన్ని గుర్తిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2019లో బీజేపీ-వైసీపీ కలిసే పోటీ



ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, సూర్య ప్రతినిధి : 2019 ఎన్నికల్లో బీజేపీ-వైసీపీ కలిసే పోటీచేస్తాయని ఏపీ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పుకొచ్చారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బీజేపీ, వైఎస్సార్ కాంగ్రెస్‌ల మధ్య వారధిలా మారారన్నారు. బీజేపీ సమావేశంలో ప్రశాంత్ కిషోర్ పాల్గొనడంతో 2019 ఎన్నికల్లో బీజేపీ, వైసీపీ కలిసి పోటీ చేస్తాయని స్పష్టమైందని ఆయన తెలిపారు. ఆర్థిక నేరాలు ఉన్న వైసీపీకి బీజేపీ దగ్గర కావడం నీతిభాహ్యామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మీడియాకు వివరించారు. కాగా శనివారం సాయంత్రం ఏపీ బీజేపీ నేతలతో ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాల్గొన్నారని మీడియాలో పెద్దఎత్తున వార్తలు వచ్చాయి.

దేన్నైనా మేనేజ్ చేయగలనని నమ్మే వ్యక్తి చంద్రబాబు

వైసీపీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్,సూర్యబ్యూరో: వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్టని వైసీపీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేన్నైనా మేనేజ్ చేయగలనని నమ్మే వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. సోనియా గాంధీ అడుగులకు చంద్రబాబు మడుగులొత్తి అక్రమ కేసులతో వైఎస్ జగన్‌ను జైలుకు పంపించారని చెప్పారు. జగన్‌పై కేసులు కొట్టేస్తారేమోనని చంద్రబాబు అంటున్నారు. మాకు కోర్టులు, చట్టంపై నమ్మకముంది. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొలేమనే భయంతో సీబీఐని ఉసిగొల్పి సోనియా, చంద్రబాబు కలిసి అక్రమ కేసులు పెట్టించారు. జగన్‌ను ఎదుర్కొనేందుకు చిదంబరం కాళ్లు పట్టుకుంది నిజం కాదా అప్పటి న్యాయశాఖ మంత్రి భరద్వాజకు పాదపూజ చేయలేదా ఓటుకు కోట్లు కేసులో కేసీఆర్‌కు భయపడి సాష్టాంగ నమస్కారం చేసి విజయవాడకు పారిపోయి రాలేదా జగన్‌పై అక్కసుతో కిరణ్‌కుమార్‌రెడ్డితో కుమ్మక్కు కాలేదా అలాంటి చంద్రబాబుకు మా గురించి మాట్లాడే అర్హత లేదు. సోనియాకు జేజేలు పలికివుంటే 8 ఏళ్ల క్రితమే జగన్ సీఎం అయ్యేవారని, చంద్రబాబులాగా పదవుల కోసం పాకులాడటం జగన్ తెలియదు. కడిగిన ముత్యంలా వైఎస్ జగన్ బయటపడతారని భూమన అన్నారు.

ఒక్క మంచిపని చేయని చంద్రబాబును పచ్చ పత్రికలు ఆకాశానికి ఎత్తుతున్నాయని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై వైసీపీ అవిశ్వాసం ప్రవేశపెడితే అన్ని పార్టీలు టీడీపీ అవిశ్వాసానికి మద్దతుయిచ్చాయని పచ్చ పత్రికలు రాశాయని ఆక్షేపించారు. ప్రత్యేక హోదా అనే పదానికి చంద్రబాబు సమాధి కడితే దాన్ని ప్రజల్లో సజీవంగా ఉంచింది జగన్ అని గుర్తు చేశారు. చంద్రబాబు, పచ్చ పత్రికలు ఊహాల్లో విహరిస్తున్నాయని మండిపడ్డారు. నారాసుర పాలనను అంతమొందిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

విప్ జారీ...ఎంపీలు రావాల్సిందే : టీడీపీ

న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : బీజేపీతో మిత్రబంధం తెచ్చుకున్న టీడీపీ ఏపీకి ప్రత్యేక హోదా కోసం గట్టిగానే పోరాడుతోంది. తొలుత కేంద్రమంత్రుల పదవులకు రాజీనామా చేసింది. తర్వాత బీజేపీతో పొత్తును ఉపసం హరించుకుంది. తాజాగా అవిశ్వాసం తీర్మానం పెట్టైనా హోదా సాధించాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు శుక్రవారం కేంద్రప్రభుత్వంపై అవిశ్వాసం నోటీస్ ఇచ్చింది. ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందేనని డిమాండ్ చేసింది. అయితే ఆ రోజు సభ ఆర్డర్‌లో లేకపోవడంతో లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. దీంతో సోమవారం పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఇప్పటికే ఆ పార్టీ ఎంపీలకు అధిష్టానం దిశానిర్దేశం చేసింది. పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకూ ఎంపీలు తప్పసరిగా సభకు హాజరుకావాలని విప్ జారీ చేసింది.



బిసి వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హోదా కల్పించే బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదించాలని, లేని పక్షంలో జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఢిల్లీకి వెళ్లి 32 రాజకీయ పార్టీల నేతలతో పాటు 74మంది ఎంపీలను కలిసినట్లు చెప్పారు. జాతీయ బిసి కమిషన్ బిల్లుకు మద్దతు తెలపాల్సిందిగా కోరినట్లు చెప్పారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో 52శాతం జనాభా గల బిసిలకు స్వాతంత్య్రం, సమానత్వం రాలేదని, రాజ్యాంగ బద్ధమైన హక్కులు కూడా దక్కలేదన్నారు. బిసిల గోడును పట్టించుకోకపోతే దేశంలో తిరుగుబాటు వస్తుందని ఆయన రాజకీయ పార్టీలను హెచ్చరించారు. తృణాముల్ కాంగ్రెస్, యునైటెడ్ జనతాదళ్, దేవగౌడ జనతాదళ్ పార్టీలు బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టేందుకు అంగీకరించాయని, ఆయా పార్టీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖలు కూడా రాశాయని తెలిపారు. మిగిలన రాజకీయ పార్టీలు బిసిలకు అనుకూలంగా లేని పక్షంలో వచ్చే ఎన్నికలల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు బిసిలు సిద్దంగా ఉన్నారని కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, ఎన్.భూపేశ్‌సాగర్, సత్యం, ఎస్.రామలింగం, సురేశ్‌సాగర్, రవి, చంద్రశేఖర్ అకిత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం

● గ్రేటర్‌లో 92 వేల ఇళ్ల నిర్మాణానికి చర్యలు ● తొలుత ఐడిహెచ్ కాలనీలో 396 ఇళ్లు పూర్తి ● బండ్లగూడలో త్వరలో గృహప్రవేశం చేయనున్న లబ్ధిదారులు ● డబుల్ ఇళ్లు పూర్తయితే మురికివాడలు లేని నగరంగా హైదరాబాద్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ కాదిది.. పేదల కోసం రాష్ట్రప్రభుత్వం కట్టిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా ముందుకుపోతున్న ప్రభుత్వం యుద్ధప్రాతిపదకన పనులు పూర్తి చేస్తోంది ఇప్పటికే కొన్నిచోట్ల డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావస్తుండడంతో, త్వరలోనే గృహ ప్రవేశాలకు సన్నాహాలు చేస్తున్నారు. బండ్లగూడ నాంచారమ్మ బస్తీలో తొమ్మిది అంతస్తుల్లో చేపట్టిన నిర్మాణాలు చివరిదశకు వచ్చాయి. ఒక బ్లాక్‌లో 216, మరో బ్లాక్‌లో 72 కలిపి మొత్తం 288 డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లు అందుబాటులోకి రానున్నాయి. . రూ. 24.91 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణాలు పూర్తికావొస్తున్నాయని, ఆగస్టులో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని హౌసింగ్ డీఈ డీసీ నాయక్ తెలిపారు. ఎరుకల నాంచారమ్మకాలనీలోని 167 మంది నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించనున్నారు. ఇక మిగిలిన 121 ఫ్లాట్లను ప్రభుత్వం అర్హులైన పేదలకు కేటాయించనున్నది. నిబంధనలకు అనుగుణంగా 6 మీటర్ల సెట్‌బ్యాక్‌తో పాటుగా సెల్లార్, సిల్ట్‌తో పాటుగా 9 ఫ్లోర్లు నిర్మిస్తున్నారు. ఇందులో రెండు లిఫ్టలు ఏర్పాటు చేస్తున్నారు.

గత ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర సమితి తన ఎన్నికల మేనిఫెస్టోలో అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో డబుల్ బెడ్ ఇళ్ల జరుగుతోంది. పేదలకు ఆత్మ గౌరవంతో బ్రతికేవిధంగా 125 గజాలలో రెండు పడక గదులు, హాలు, కిచెన్, మరుగు దొడ్డి నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పేదలపై ఎటువంటి రుణ భారం పడకుండా ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇస్తుందని టీఆర్ఎస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. ఎన్నికల ముందు చెప్పినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది.

గ్రామీణ ప్రాంతంలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు, మౌళిక సదుపాయాల కల్పనకు ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు మొత్తం ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలను ఒక యూనిట్ ధరగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతాల్లో ఐదు లక్షల ముప్పయి వేల రూపాయలు, మౌళిక సదుపాయాల కల్పనకు డెబ్బయిఅయిదు వేల రూపాయలు మొత్తం ఆరు లక్షల ఐదు వేల రూపాయలు పేర్కొది. ఇక హైదరాబాద్ మహానగర పరిధిలో నిర్మించే ఇళ్లకు ఇంటి కోసం ఏడు లక్షల రూపాయలు, మౌళిక సదుపాయాల కోసం డెబ్బయి ఐదు వేలు కలిపి ఏడు లక్షల డెబ్బయి వేల రూపాయలను యూనిట్ ఖర్చుగా ఫైనల్ చేసింది ప్రభుత్వం.

అధికారంలోకి వచ్చాక తొలి రెండు సంవత్సరాల్లో గ్రేటర్ హైదరాబాద్ మహా




నగర పరిధిలోని ఐడిహెచ్ కాలనీలో 396 ఇండ్లను నిర్మించారు. ముఖ్యమంత్రి దత్తత గ్రామాలైన ఎర్రవల్లిలో 600, నర్సాపూర్ లో 250 ఇండ్లను మోడల్ గా నిర్మించారు. ఇవి తప్ప 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఇతర ప్రాంతాల్లో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల 37 వేల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు హడ్కో నుండి పన్నెండు వందల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రుణంగా తీసుకుంది. గ్రేటర్ పరిధిలోనే 92 వేల ఇండ్లు ఉన్నాయని ప్రభుత్వం యంత్రాంగం ఇటీవల విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

దళితులు, రైతులంటే గిట్టని పాలకులు



ఎమ్మెల్యే సంపత్‌కుమార్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేశాయని, రైతులు, దళితులు అంటే ఈ పాలకులకు గిట్టదని ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. దేశంలో ఎన్నడు లేనంతగా దళితులపైన దాడులు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయరంగం తీవ్రమైన సంక్షోభంలో ఉండడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియం ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన 84వ ఎఐసిసి ప్లీనరీ సమావేశంలో సంపత్ ప్రసంగించారు. ప్లీనరీలో వ్యవసాయం- దళితులు అనే అంశాలపై ఆయనకు మాట్లాడే అరుదైన అవకాశం దక్కింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు పండుగలా మార్చాయన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, అనేక వ్యవసాయ సంస్కరణలు శ్రీకారం చుట్టిన ఘతన కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కిందని చెప్పారు. దేశంలో ఏకకాలంలో 75 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత యూపీఏ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని కల్పించి రైతులను సంక్షోభం నుంచి బయటపడేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని ఆయన పేర్కొన్నారు.



నేడు దేశంలో రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్న ఆయన, దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో దాదాపు 4,500 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం చాల బాధకరమన్నారు.

డీసీసీ అధ్యక్షులదే జిల్లాలోని పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత

- **డీసీసీలకు టికెట్ ఇచ్చేది లేదంటున్న అధిష్ఠానం**
- **అధిష్ఠాన నిర్ణయంతో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుల అసంతృప్తి**
- **రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు డీసీసీ అధ్యక్షుల ఆరాటం**
- **అధిష్ఠానానికి ఇదే విషయాన్ని విన్నవించాలని టీ-పీసీసీ నిర్ణయం**

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు అధిష్టానం నీళ్లు చల్లింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులకు, రానున్నా ఎన్నికల్లో టికెట్లు ఇవ్వరాదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల గెలుపు బాధ్యతలను జిల్లా అధ్యక్షులను భుజస్కంధాలపై వేసుకున్తి, ప్రచారం నిర్వహించి గెలిపించాల్సిందేనని అధిష్టానం తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్షులకు రానున్నా ఎన్నికల్లో టికెటిచ్చి ఒకే నియోజకవర్గానికి పరిమితం చేయడం సరికాదన్న భావనలో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లు సమాచారం. నిస్వార్థంగా పనిచేసేవారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం ద్వారా, రానున్నా ఎన్నికల్లో విజయం సాధించవచ్చునని ఆపార్టీ నాయకత్వం ఆశిస్తోంది. అయితే రానున్నా ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులకు టికెటివ్వరాదని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం తీసుకున్న నిర్ణయమేమి కొత్తదేమీ కాదని పార్టీ వర్గాలంటున్నాయి. గతంలోను పార్టీ అధిష్టానం డీసీసీ అధ్యక్షులకు టికెట్ ఇవ్వలేదని గుర్తు చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో చాలా మంది జిల్లా అధ్యక్షులకు అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం నిరాకరించిందని



పేర్కొంటున్నారు. జిల్లా అధ్యక్షులకు టికెట్లు ఇవ్వరాదన్న నిర్ణయం వల్ల కొన్ని జిల్లాల్లో ఇబ్బందికర పరిస్థితులు నెలకొనడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో కొంతమందికి మాత్రం టిక్కెట్లు ఇచ్చిందన్నారు. అయితే రానున్నా ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే వారు డీసీసీ అధ్యక్ష పదవులను వదుకోవాల్సిందేనని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విస్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో రానున్నా ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులకు టికెట్లు ఇచ్చే అవకాశాలు లేవని, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనప్రాయంగా ఇటీవల వెల్లడించినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షులకే కాకుండా పిసిసి అధ్యక్షులందరికీ ఇదే నిబంధనలు వర్తింపచేయాలని కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం యోచిస్తుందని హస్తిన వర్గాలంటున్నాయి. అదే జరిగితే త్వరలోనే ఎన్నికలు జరగనున్న చాల రాష్ట్రాల్లో పీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలను నిర్వహించేందుకు చాలమంది నేతలు నిరాకరించే అవకాశాలున్నాయంటున్నారు. ఎన్నికల్లో డీసీసీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించే వారికి టికెట్లు ఇవ్వక పోతే, వారు మరింత అంకితభావంతో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తారని కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం భావిస్తోందని అంటున్నారు. డీసీసీ అధ్యక్షులు ఎవరైనా అధిష్టానం ఆదేశాలను భేఖాతరు చేసే ప్రయత్నాన్ని చేస్తే, వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ భావిసున్నారని చెబుతున్నారు. . రానున్నా ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులకు టికెట్లిచ్చే అవకాశాల్లేవన్న అధిష్టానం ఆదేశాలతో, తెలంగాణలో నూతనంగా ఏర్పడిన 31 జిల్లాల అధ్యక్ష పదవిబాధ్యతలను చేపట్టేందుకు ఎవరు ముందుకురావడం లేదని కాంగ్రెస్‌పార్టీ వర్గాలంటున్నాయి. దాంతో నూతన జిల్లాలకు అధ్యక్షులను నియమించే ప్రక్రియను పక్కనపెట్టి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులనే కొనసాగించాలని టీ-పీసీసీ నాయకత్వం యోచిస్తోందంటున్నారు. కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయంతో కంగుతిన్న ఉమ్మడి జిల్లాల డీసీసీ అధ్యక్షులు, రానున్నా ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం అవసరమైతే అధ్యక్ష పదవిని వదులుకునేందుకు సిద్ధమని ఇప్పటికే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. కొన్ని జిల్లాలకు మాజీ ఎమ్మెల్యేలు అధ్యక్షులుగా కొనసాగుతుండగా, మరికొన్ని జిల్లాలకు పార్టీ సీనియర్లు అధ్యక్షులు కొనసాగుతున్నారు. ఎవరైనా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రానున్నా ఎన్నికల గోదాలోకి దిగాలని ఆరాటపడుతున్నారు.

47 మందికి కళారత్న, 99 మందికి ఉగాది పురస్కారాలు



అమరావతి, సూర్య ప్రతినిధి : వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన ప్రముఖులకు ఏటా ఇచ్చే కళారత్న (హంస), ఉగాది పురస్కారాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 47 కళారత్న, 99 ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. కళారత్న అందుకున్న ప్రముఖుల్లో సాహిత్య విభాగంలో సిరివెన్నెల సీతారామశాస్త్రి, వేటూరి ఆనందమూర్తి, డాక్టర్ మొదలి నాగభూషణశర్మ, అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అట్టాడ అప్పలనాయుడు, డాక్టర్ జీవీ పూర్ణచంద్, రంగస్థల విభాగంలో జయప్రకాష్‌రెడ్డి, సేవారంగంలో వి.ఎల్.ఇందిరాదత్, సంగీతంలో ఎం.ఎం.శ్రీలేఖ, మోదుమూడి సుధాకర్, టెలివిజన్ రంగంలో మంజులానాయుడు, జర్నలిజంలో సి.రాఘవచారి, నృత్య విభాగంలో భాగవతుల వెంకటరమణ శర్మ, వేదాంత రామలింగశాస్త్రి తదితర ప్రముఖులు ఉన్నారు. వీరికి రూ. 50వేలు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం, జ్ఞాపిక బహూకరిస్తారు. ఉగాది పురస్కారాలు అందుకోనున్న ప్రముఖుల్లో సిహెచ్.అజయ్‌కుమార్, పిళ్లా ప్రసాద్, అల్లూరి గౌరీలక్ష్మి, ఎం.ఎస్.చౌదరి, మండా అనంతకృష్ణ, మండా కృష్ణమోహన్ తదితర ప్రముఖులు ఉన్నారు. వీరికి రూ.10వేలు నగదు పారితోషికం, ప్రశంసాపత్రం, జ్ఞాపిక బహూకరిస్తారు. వీరందరికీ ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు.

సినీ విమర్శకుడు కత్తి సంచలన ఆరోపణ

పవన్ పునాదుల్లోనే అవినీతి



తిరుపతి, సూర్య ప్రతినిధి : ప్రముఖ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై సినీ క్రిటిక్ కత్తి మహేశ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. ఎప్పుడూ ట్విట్టర్ వేదికగా పెద్దఎత్తున హడావుడి చేసే కత్తి ఈ సారి ఏకంగా మీడియా ముందుకు వచ్చి జనసేనానిపై దుమారం రేపే వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పవన్ మాట ఒక తీరు, చేతలు మరో తీరు అని దుయ్యాబట్టారు. అమరావతిలో ఎకరా రూ. 15 కోట్లు విలువచేసే భూమిని కేవలం రూ.20 లక్షలకు తీసుకోవడం వెనుక ఉన్న డీల్ ఏంటి? అని పవన్‌కు సూటి ప్రశ్న సంధించారు. నిజాయితి గురించే మాట్లాడే పవన్ కల్యాణ్ పునాదుల్లోనే అవినీతి ఉందనని కత్తి సంచలన ఆరోపణ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆమరణ దీక్ష చేస్తానంటున్నారు కానీ ఆయన దీక్షచేసేంత వరకు నమ్మకం లేదని కత్తి చెప్పుకొచ్చారు. వామపక్షాలకు మరో దిక్కులేక పవన్‌తో జతకట్టారని ఆరోపించారు. హోదా గురించి మాట్లాడిన కత్తి ప్రత్యేక హోదాపై ఏపీ ఎంపీలంతా విఫలమయ్యారని జోస్యం చెప్పారు. వైసీపీ అవిశ్వాసం పెడితే సహకరిస్తానన్న పవన్ అమరావతికే పరిమితమయ్యారని కత్తి విమర్శలు గుప్పించారు.

ఆ విషయంలో టీడీపీని మించింది లేదు

బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : అసెంబ్లీలో ప్రతిపక్షమనేదే లేకుండా చేశారని టీడీపీ ప్రభుత్వంపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష పాత్రను ఇప్పుడు తామే పోషిస్తామని చెప్పారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన విష్ణుకుమార్‌రాజు 29 సార్లు ఢిల్లీ వెళ్లానని, సీఎం 290 సార్లు చెప్పారని ఎద్దేవా చేశారు. మంత్రుల పనికూడా ముఖ్యమంత్రే చేయాలనుకుంటే ఎలా? ప్రశ్నించారు. టీడీపీ, కాంగ్రెస్ కలిసిపోవడం పక్కా అని భవిష్యత్ చెప్పారు. టీడీపీ యూటర్న్ తీసుకోవడానికి పెట్టింది పేరని వ్యాఖ్యానించారు. ఏపీకి కేంద్రం చేసినవి చెప్పాలంటే ఒక రోజు సరిపోదన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని, తాము చేసిన పనులతోనే ప్రజల్లోకి వెళ్తామని చెప్పారు.

మే నెలాఖరులో వైస్సార్సీపీ బస్సుయాత్ర




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో మే నెలాఖారులో వైఎస్ఆర్‌సీపీ బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు వైఎస్ఆర్‌సీపీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 54 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ యాత్ర ఉంటుందన్నా రు. బస్సు యాత్ర షెడ్యూల్, నిర్వహణ కమిటీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. బస్సు యాత్రలో అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయని చెప్పారు. పార్లమెంట్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి టీఆర్ఎస్ ఎంపీలు మద్దతివ్వాలని గట్టు శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా చేస్తున్న ఉద్యమం దేశంలోని విపక్ష పార్టీలన్నింటినీ కదిలించిందన్నారు. అవిశ్వాసానికి మద్దతుగా టీఆర్ఎస్ పార్టీ కూడా కలసిరావాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌ల సభ్యత్వాలను రద్దు చేయడం సరైందికాదన్నారు. సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ సలీం, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇంజం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కమిషన్ ఏజెంట్ల బంద్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ కమిటీలోని కమిషన్ ఏజెంట్లు ఈనెల 20, 21వ తేదీల్లో బంద్ చేపట్టాలని నిర్ణయించడం సబబు కాదని మార్కెట్ కమిటీ చైర్మన్ సర్దార్ పుటం పురుషోత్తంరావు తెలిపారు. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల రాంబాబుతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కమిషన్ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. అయినా కమిషన్ ఏజెంట్లు బంద్ నిర్వహించాలనుకోవడం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలుత 58 జీవో జారీ చేసి కమిషన్ ఏజెంట్ల లైసెన్స్ పునరుద్ధరణకు డిపాజిట్ మొత్తాన్ని మూడు, ఐదు లక్షలుగా నిర్ణయించిందన్నారు. అయితే కమిషన్ ఏజెంట్లు అభ్యంతరం వ్యక్తం చేయడం మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించి కేవలం 25 వేలు, 50 వేలుగా నిర్ణయించడం జరిగిందని సర్దార్ పుటం పురుషోత్తంరావు వివరించారు. అయినా కోర్టునుంచి కేసు విరమించుకోకుండా కమిషన్ ఏజెంట్లు బంద్‌కు వెళ్లేందుకు ఈ అంశాన్ని ఒక డిమాండ్‌గా పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఈనామ్‌విధానాన్ని కమిషన్ ఏజెంట్లు వ్యతిరేకిస్తున్నారని, ఈఅంశం కేంద్రం పరిధిలోదని పేర్కొన్నారు. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీకి చెందిన 97 షాపుల లైసెన్సు రద్దు చేసినప్పటికీ, లారీలను ఎంట్రీ చేయాలని కోరడం కరెక్టు కాదన్నారు. అన్ని అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు కమిషన్ ఏజెంట్లు ముందుకు రావడం లేదని సర్దార్ పుటం పురుషోత్తంరావు తెలిపారు. కమిషన్ ఏజెంట్ల బంద్ వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్త రైతులు ఎక్కడిక్కడే తమ సరుకును విక్రయించుకోవాలని సర్దార్ పుటం పురుషోత్తంరావు సూచించారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది వేడుకలను టీటీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరి శ్రవణ్ కుమార్ పండితులు పంచాంగాన్ని చదివి వినిపించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ మాట్లాడుతూ తొలి తెలుగు పండుగ ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేసేందుకు తమ పార్టీ రాబోయే రోజుల్లో మరింత ముందుంటామని తెలిపారు. ఆటంకాలన్నీ తొలగి జాతీయ స్థాయిలో టీడీపీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఉగడి వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ఇ.పెద్దిరెడ్డి, టిడి. జనార్ధన్, కొత్తకోట దయాకర్ రెడ్డి, ఎం.అమర్‌నాథ్ బాబు, జి.బుచ్చిలింగం, లంకల దీపక్ రెడ్డి, కొమ్మినేని సాయి వికాస్, నరోత్తం, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 19, 2018

క్రొత్త పూత



చివురాకు చేసింది
పచ్చని సంతకం
చిరుగాలి తెచ్చింది
మల్లెల పరిమళం
వేప మామిడి యిచ్చాయి
వసంతునికి సత్కారం
కొమ్మ రెమ్మ అయ్యాయి
కోయిలమ్మకు అతిథిగృహం
కవితలన్ని పరిచాయి
భావగర్భ సందేశం
కనులనిండ మెరిశాయి
వెన్నెలమ్మ దరహాసం
ఋతుశోభతొ విరిసింది
వుడమి తల్లి ఆనందం
షడచులతొ పలికింది
నవజాతకు అభివాదం

–దేగల అనితాసూరి
9247500819.

ఉగాది

వుడమిపై
కదిలే మామిడి మొక్కై
వెలసినందుకు
ఆశల ఆకులుతోడిగి
పన్నెండు మాసాలచుట్టూ
పరుగులు తీసి
కోరికల కొమ్మలకు
అనుభవాలవూలతో నిండి
తోరణమాలైన తోబుట్టువులతో
పచ్చని ప్రేమను పంచుతూ
నిత్య జీవన కోకిలపాటై
శ్రమతో నిండిన విజయవుబాటై
మదిలోని అరిషడ్ వర్గాలను
చిత్తశుద్ధితో దంచి
షడచులగా మార్చుకుని
సాగిపోవడమే నిత్య సంతోషాల
ఉగాది

అభిరామ్ 9704153642

ఆరంజ్ రాగా

కొంచెం సులువు తెలిస్తే..
ప్లాస్టిక్ వూల నుంచీ పరిమళాన్ని
గ్రోలచ్చు
కొంచెం మృదుత్వముంటే..
కంకర్రోడ్డుపైనా సునాయసంగా
జారొచ్చు
కొంచెం తలదించుకుంటే..
లవర్స్ పాయింట్ రెమ్మలను
దూయొచ్చు
కొంచెం కొంటె చూవులిసిరితే..
గుత్తులుగుత్తుల దొంగ నవ్వులను
దోచచ్చు
కొంచెం ఒడువు వీలైతే..
ఒంవులెన్నిటినో ఒడిలో
పొదువుకోవచ్చు
కొంచెం నాగ్ వూర్ ఆకాశాన్ని
కత్తిరిస్తే..
రాత్రి రజాయి కింద నాగస్వరం
పలికించొచ్చు
కొంచెం రసజ్ఞతుంటే..
సివిల్ లైన్ లోని పొదవాటి చెట్ల
చీకటి తీవెలపై–
ఆరెంజ్ రాగాను ఆలపించొచ్చు

–దేశరాజు

విభిన్న ప్రతిభావంతుడు



ఆకాశంలో ఏముందోనని
ప్రశ్నించుకొని
సృష్టించుకున్న ప్రయోగశాలతానై
తనకు తానుగా ఎదిగి ఒదిగి
తన సిద్ధాంతాలతో విప్లవాలు
సృష్టించాడు!

నోరు పెగలకపోయినా....
ఎన్నో మాటలకు వురుడుపోశాడు
ఖగోళశాస్త్రాన్ని అవపోసన పట్టాడు!

వైకల్యం అడ్డు కాదంటూ...
తన మేధస్సుకు రెక్కలు కట్టుకొని
విశ్వ రహస్యాలను ఛేదించి
విశ్వాంతరాళం ఉనికి చాటిన
మేధావి!

నడవలేక వీల్ చేర్ కు
పరిమితమైనా...
తన సిద్ధాంతాలు తనని నడిపాయి!
జాయింట్ వీల్లా విశ్వాన్ని
సందర్శించి
బ్లాక్ హోల్ కనిపెట్టిన వండర్
సైన్సిస్ట్
ఆకాశంలో ఇంకా ఏదో
శోధించాలనే
ఆ గగనవు నిచ్చెనను
తోసుకుంటూ...
ఆ తారలలో చేరిపోయాడు!!

కుంచె చింతాలక్ష్మీనారాయణ
ఎద్దులపల్లి 9908830477


మనసు అవిటిది కాదు

వయస్సుమీద పడుతున్నా
ఎగిసిన ఆలోచనల మహా జ్ఞాని ,
వెల్లువలా మాటలు రాకున్నా
విరబుసిన విజ్ఞాన ముని ,
ప్రపంచంలో ఒక మూల తానున్న
పరిమళించిన మేధా గని ,
పలువురు ఇక బ్రతకరన్న
ఆలోచనలను చనిపోనీయని
అవిశ్రాంత అమరజీవి .
మరణిస్తే ఎక్కడికిపోతామో
ఆలోచించవద్దని ...
మనోగతం లోని ఆలోచనలను
ఇంకాస్త మెరుగుపరచమని ....
స్వర్గం– నరకం బయటెక్కడా
లేనేలేవని ..
బలవంతంగా వాటిని రుద్దవద్దని...
మట నోటరాకున్న
మహా వ్యక్తి అనిపించుకున్న
దేశాధినేతలందరూ
తన దరికే వచ్చిపలకరిస్తున్న
మాసిపోని చిరునవ్వును
ఎన్నడూ వదలలేదు కాదన్నా .....

శేష సాయి కుమార్ ,
8639635907

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

శ్రీరాముడి వృత్తాంతం సీతకు చెప్పదలచుకున్న హనుమ



– వనం జ్వాలానరసింహారావు,
హైదరాబాద్

శ్రీరాముడి వృత్తాంతం ఈమెకు చెప్పడం ఆవశ్యకమే అయినా, ఎలా చెప్పాలి? నేనుచెప్తున్న మాటలు రాక్షసులు వినకూడదు. వింటే ఇప్పుడే పోయి రావణుడికి చెప్తుతారు. వాడు బయలుదేరి వస్తాడు వెంటనే. కార్యభంగమవుతుంది. వీళ్లకు తెలియకుండా సీతాదేవితో మాట్లాడాలి. ఉదయం అయ్యేలోపల మాట్లాడకపోతే, ఆమె ప్రాణాలు విడుస్తుందేమో! అంతేకాదు, రాముడి దగ్గరకు పోగానే: సీతను చూసావా హనుమంతా? ఉంగరమిచ్చావా? చూసి ఏమంది? అని ఆయన అడగక మానడు. అడిగితే ఏమని చెప్పాలి? చూసి రమ్మన్నావు కాబట్టి చూసి వచ్చాను, మాట్లాడలేదని చెప్పాలా? ఉంగరం ఏంచేసావంటే పెట్టుకున్నానని చెప్పడం నాకు తగిందేనా? అట్లా చెప్పొచ్చా? సీతాదేవి ఏం చెప్పిందో తెలుసుకోకుండా, రాముడిని చూడబోతే, ఆయన కోపజ్వాలలో నన్ను భస్మం చేయడా? పోయి, చూసి, మాట్లాడకుండా వచ్చావని, కోప్పడడా? సీతాదేవిని చూసి రమ్మన్నావు కనుక చూసివచ్చానంటే, కోతికింతకంటే ఎక్కువ తెలివితేటలెం దుకుంటాయని నన్నేమనడనుకుందాం. నామాటలు నమ్మి, వానరులందరు ఇక్కడకు వచ్చేసరికి, సీతాదేవి మరణించి వుంటే, వారి రాక వ్యర్థం కాదా! కాబట్టి అవకాశం చూసి, సీతాదేవిని ఓదార్చిపోవడమే మంచిది. ఎట్లాజరగాలది? నేను చిన్న ఆకారంలో వున్నాను. దాన్నిప్పుడు పెంచొద్దు. కోతినైన నేను మనుష్యులలా సంస్కృతం మాట్లాడవచ్చా? బ్రాహ్మణుడిలాగా సంస్కృతం మాట్లాడితే, నన్ను రావణుడిగా అనుమానించి అసలే మాట్లాడదేమో!

మాట్లాడకున్నా వూరుకుంటే, ఓదార్చాల్సిన ఆమెను ఎలా ఓదార్చాలి? మాట్లాడాలంటే, ఎలా, ఏమి మాట్లాడాలి? వేరేమార్గం లేదు. ఈమెకు తెలిసిన ప్రాకృత భాషలోనే మాట్లాడుతా. ఈ భాష రాక్షసులకు తెలియదు. వారికర్థం కాదు. ప్రాకృతం మాట్లాడాలంటే కోతి ఆకారంలో ఎట్లావీలవుతుంది? సీత ఇదిరాక్షసుల పనేననుకుని, మరెక్కువ భయపడుతుందేమో! భయపడి రావణుడే వచ్చాడనుకుని అరుస్తుందేమో! ఆ అరువువిన్న రాక్షస స్త్రీలు, నన్ను చూసి చంపడమో, కట్టిపడేసి రావణుడి వద్దకు తీసుకుపోవడమో జరుగుతుంది. పోనీ, కొమ్మో–రెమ్మో పట్టుకుని పారిపోతే, నా భయంకర రూపాన్ని చూసి, రావణుడింటివద్ద కాపలా వున్న రాక్షసులను పిలుచుకొస్తారు. వాళ్లు కత్తులు–కటార్లు–శూలాలతో వచ్చి, గుంపుగా నామీద పడ్తే, నాకూ కోపం వస్తుంది. ఇలావచ్చిన రాక్షసులను అందరినీ చంపుకుంటూ పోతే, సముద్రం దాటి తిరిగిపోవడమెట్లా? వాళ్లే గెలిచి నన్ను పట్టుకుంటే, సీతకు, శ్రీరాముడి వార్త చెప్పేవారుండరు. నేనుచిక్కిపోతా. సీతను రాక్షసులు చంపుతారు.

ఇలా జరిగితే రామసుగ్రవులు అనుకున్న పని చెడిపోతుంది. సీతను చంపకపోయినా, జాడ తెలియకుండా ఏ రహస్య ప్రదేశంలోనో దాచిపెట్తారు. ఆ బాధలు పడలేక ఆమె చనిపోవచ్చు. యుద్ధంలో రాక్షసులు నన్ను చంపినా, కోపంతో కట్టిపడేసినా, రామకార్యం చేయగలవాడెవరూ లేరు. నూరు యోజనాల సముద్రాన్ని దాటగల వానరుడెవడూ లేడు. ఎంతమంది రాక్షసులనైనా, భుజబలంతో యుద్ధంలో గెలుస్తానుకాని, బడలికవల్ల సముద్రాన్ని మళ్లీ దాటలేను. యుద్ధంలో జయాపజయాలు నిర్ధారించలేం కూడా! కాబట్టి సందేహానికి తావిచ్చే పనులేవీ చేయరాదు. మేలైన పనిని, బుద్ధిమంతుడైనవాడు ఆలోచించకుండా చేస్తే, అది మేలుచేస్తుందా, కీడు చేస్తుందా, అనేది సందేహమే! అలాంటి సాహసం చేస్తే, నీతిమాలిన వాడని లోకులు నిందిస్తారు. రాక్షసులకు భయపడి పలకరించకుండా పోతే, అదే రాక్షసులకు భయపడి సీత మరణించడం ఖాయం.



పలుకరిస్తే కీడు కలుగుతుందేమో? ఎట్లాచేస్తే కార్యం చెడదు, ఎట్లా ప్రవర్తిస్తే సముద్రం దాటడం వ్యర్థం కాదు, ఎలా చెప్పితే సీత నామాటలు చక్కగా వింటుంది, నన్ను చూడగానే సీత భయపడకుండా ఎట్లా వుంటుంది?

ఇలా పరిపరి విధాల ఆలోచించిన హనుమంతుడు, బుద్ధిమంతుడు కనుక, సరైన నిర్ణయానికొస్తాడు. తన్ను చూస్తేనే కదా సీత భయపడేది అనుకుంటాడు. కనిపించకుండా, కొమ్మల్లో దాక్కుని, సీత భయపడకుండా, రామచంద్రమూర్తిని, ధర్మంతోకూడిన, శుభాన్నిచ్చే, తియ్యటి మాటల్తో పొగిడి, ఆమె నమ్మేటట్లు చేస్తే మంచిదని భావిస్తాడు. తనమాటలను ఆమె ఎంతవరకు నమ్ముతుందో చూసిన తర్వాతనే, ముందు–ముందు ఏమిచేయాల్నో నిర్ణయించుకోవచ్చు అనుకుంటాడు. దీనివల్ల నష్టమేమీలేదని నిశ్చయించుకుని, హనుమంతుడు, ఆమెను చూస్తూ, ఆమె మాత్రమే వినేటట్లు, చెట్టుచాటునుండి, తియ్యగా మాట్లాడసాగాడు. దశరథుడి పేరు స్మరించేవారెవ్వరూ లంకలో వుండరు కాబట్టీ, ఆ ప్రస్తావన వచ్చినా కీర్తించే వారెవరూ లేరుకాబట్టీ, దశరథుడితో మొదలెట్టి ఆయన ఉదారకీర్తిని గురించిన మాటలు సీతచెవిలో పడేటట్లు చేసి, ఆమె మనస్సును ఆకర్షిస్తాడు హనుమంతుడు. ఈవిధంగా సీతాదేవి మనస్సును తన వైపు లాక్కొని, ఆతర్వాత ఇంకేమి చెప్తాడో విందామన్న ఆసక్తి ఆమెలో కలిగిస్తాడు హనుమంతుడు. పరేంగిత జ్ఞాగా హనుమంతుడు సాక్షాత్కరిస్తాడు.

ఇలా కొనసాగితుందిఆయన ప్రశంస:

దశరథుడనే మహారాజు, మహాదాతనే కీర్తి తెచ్చుకున్నాడు. ఆయనకు చతురంగ బలసైన్యం, ధర్మస్వభావం వున్నాయి. సుగుణసంపత్తి కలిగిన లోకవూజ్యుడు. రాజర్షులందరిలోనూ శ్రేష్టుడు. చక్రవర్తుల వంశంలో వుట్టాడు. తపస్సులో ఋషులకు, బలంలో ఇంద్రుడికి సమానుడు. దయాశీలి. ఇక్ష్వాకు వంశంలో వుట్టిన వాళ్లందరిలో శ్రేష్టుడు. సత్యపరాక్రముడు. అహింసా ప్రియుడు. గొప్పరాజులకుండే శుభ లక్షణాలున్నవాడు. చక్కని నడవడికలిగి, నాలుగు సముద్రాల నడుమనున్న భూమిని ఏలినవాడు. ఒకరిని సుఖపెట్టి తానూ సుఖపడే వాడు. ప్రభువులందరికీ ప్రభువైనవాడు.


(ఇలా ఎవరో తనమామగారిని పొగడ్తున్న మాటలు విన్న సీతాదేవి ఇంకేమి వినపడ్తుందో అని ఆలకించింది ఆసక్తిగా) గొప్ప మనసున్న ఆ దశరథ మహారాజు పెద్దకొడుకే శ్రీరామచంద్రుడు. చంద్రుడిలాంటి ముఖమున్న కారణాన అందరికీ ప్రియుడైనాడు. తన్ను ఆశ్రయించిన వారిని, వారినాశ్రయించిన వారినీ, రక్షించే సమర్థుడు. స్వధర్మ రక్షణ అంటే ఇష్టపడేవాడు. విల్లుపట్టే వారిలో మేటి. అన్నివిషయాలలో పరివూర్ణ వ్యక్తిత్వమున్నవాడు. సర్వజ్ఞత్వ, సర్వశక్తిమత్వ, సర్వసంహారకత్వ సర్వరక్షకత్వాది గుణాల్లో ఏ లోపమూ లేనివాడు. చెడ్డవారికి, పగవారికి భయం కలిగిస్తాడు. నిర్మలమైన తనవంశాచార ధర్మాన్ని రక్షించేవాడు.

(ఎవరో తన మగడిపేరు చెప్తుతున్నారే అని, ఇంకా ఏంచెప్తారో విందామని, మరింత ఆసక్తిగా మనస్సు పెట్టి వినసాగింది సీత)

పాపరహితుడైన ఆ శ్రీరాముడు సత్యసంధుడు. ముసలివాడైన తండ్రి ఆజ్ఞప్రకారం, తమ్ముడు, భార్య తోడురాగా అడవులకెళ్లాడు. ఆయన కామరూవులైన దుష్ట రాక్షసులను, ఖరదూషణాదులను, ఇంకా అనేకమందిని చంపాడు. జనస్థానంలో వున్నవారిలా చావడం భరించలేని రావణుడు, మాయలేడి నెపంతో, మోసంచేసి, శ్రీరాముడి భార్యను అపహరించాడు. ఆమెను వెతుకుతూ వచ్చిన రామలక్ష్మణులు వానర రాజైన సుగ్రీవుడితో స్నేహం చేసారు. తన స్నేహితుడైన సుగ్రీవుడి కోరికపై, వాలిని చంపి, రాజ్యాన్ని ఆయనకప్పగించాడు రాముడు. సీతాదేవిని వెతికేటందుకు, సుగ్రీవుడు పంపిన, పరాక్రమమవంతులు, కామరూవులైన వానరులనేకమంది అన్నిదిక్కుల్లో గాలిస్తున్నారామెకొరకు. అలాంటివారిలో ఒకడినైన నేను, జటాయువు సోదరుడు సంపాతి సలహామేరకు, ఆయన మాటలు నమ్మి, నూరామడల పొడవున్న సముద్రాన్ని దాటి లంకకొచ్చాను. సీతాదేవిని ఇక్కడ వెతుకుతున్న నాకు, నా పూర్వ వుణ్యఫలంవల్ల, శ్రీరాముడు చెప్పిన ఆకారం, వర్ణన, కాంతి, గుణం, సౌందర్యం వున్న పతివ్రత కనిపించింది.

ఇలా హనుమంతుడు అంటున్న మాటలను విన్న సీతాదేవి, ఆశ్చర్యపడి, కుటిలాలకాలను సవరించుకుంటూ తలపైకెత్తి, ఎవరీ మాటలు చెప్తుతున్నారా అని చెట్టువైవు చూసింది. ఇదేమన్నా రావణుడి మాయేమో అనుకుని, భయం, భయంగా, రాముడిని స్మరించుకుంటూ, చెట్టు కింద, మీద, ప్రక్కన, సందుల్లో చూడసాగింది సీత. (మృాఎతసంజీవనం రామచరితం అని ఆర్యోక్తి. అంటే, చనిపోయేవారిని బ్రతికించేది రామమంత్రమట. ఆత్మహత్యకు సిద్ధపడిన సీతమ్మకు హనుమంతుడు చేసిన రామగుణగానం జీవివితంపైన ఆశలు చిగురింప చేసింది. సీతమ్మకు ఊపిరులూదింది. మరొక చమత్కారం కూడా వుంది. రామ కథని వివరించే సందర్భంలో కైక మాటను ప్రస్తావించకుండా, తండ్రి ఆజ్ఞ పైనే రాముడు అడవికి వచ్చాడని హనుమంతుడు పలకడం అతని వాగ్విదాంవరత్వానికి శుభ ప్రతీక కదా!).

దీర్ఘశ్వాసలతో



కొన్ని దీర్ఘశ్వాసలతో
నన్ను నేను
నిద్రవుచ్చుకుంటున్నాను
నిద్రాంతరాలలో నా ఊసులను
ఊహలకే విడిచి పెడుతూ
ఎదుటివారి మాటలను పలవరిస్తూ
నా వైవు తదేకంగా చూస్తున్న
శూన్యం
ఎందరికో నచ్చిన విరహతాపాలు
దగ్ధమౌతున్నాయి పాపాల భైరవుని
ఖాతాలో
గింగిరాలు కొడుతూ కాసిన్ని రెక్కలు
విప్పారుతూ గమ్యంవైవు పయనం
ఫలించక పోవచ్చు
ప్రతీ అన్వేషణ
ఐనా కనుగుడ్లలో
పొడి ఆరని ఆర్ద్రత
మర్యాదల పలవరింతల్లో
సంవేదన జాడలు
ఋష్యవుంగవుని తపస్సంపన్నతలా
కాలాన్ని బహిర్వరుస్తూ
విశ్వంలా నేను

పెంకి విజయ కుమార్
9553392949

ఎంత విచ్చల విడి కిరాతకం

మతం మానవతను
మట్టుపెరుతుందా ?!
అల్లా క్షమించడు,
ఏసు కరుణించడు

పడమర తూర్పు దాకా
ఖండాంతరాలు దాటుతూ
దగాకోరుల దురాక్రమణల
దండయాత్ర !!
కుక్కలకి పిచ్చిలేపి
కరుస్తుందంటూ కాల్చేస్తే !!!

ఒరేయ్ !
దగ్ధ స్వప్న శిలల కిందనుండి
మానవ బాంబులు
వుట్టుకొస్తూనే ఉంటాయి !!
ఈ అనంతానంత
అజరామర ప్రతీకారం
జగతిని అంధకారం చేస్తూనే
ఉంటుంది !!

అమెరికా అనాగరిక వెర్రికి
ఉగ్రవాదం వూడల మర్రై
విస్తరిస్తూనే ఉంటుంది !!
ఎక్కడికిరా ఇంకా
తరుముతూ ఉన్నావు ?

బంధిపోటు బకాసురా
నీ ఆకలి తీరేదెప్పుడు ?
నీ క్రోధం ఆగేదెప్పుడు ?
ఈ రావణ కాష్టం
ఆరేదెప్పుడు ?



వాడికి అణ్వస్త్రం
అందేదాకనా..?
నీ అంతు చూసే దాకానా ?
నీ ఆఖరి చితిని నీవే
పెర్చుకుంటావా?

అహంకారం హద్దు
దాటినప్పుడు
మమకారం మాడి పోతూనే
ఉంటుంది !

ప్రతీకారం ఫణీంద్రమై
విషవు కాట్లను
వేస్తూనే ఉంటుంది !
ఉగ్రవాద ఉప్పెనలో
మానవత్వవు మత దీపం
ఆరిపోతూ ఉంటుంది !

ఉగ్ర ఉన్మాదులు ...
కిరాతక తోడేళ్ళు...
సామాన్యులను సమిదల్ని
చేస్తూనే ఉన్నారు
మానవత్వమా ఇక
ఉద్యమించు
ఉన్మాదుల హృదయాల్లో
ఉదయించు !
విశ్వశాంతి కై తపించే
నా స్వప్నమా ఫలించు !

డా. సి లక్ష్మణ్ స్వామి
99 08 28 98 30

ఈ వారం మీ రాశి ఫలితాలు

18.03.2018 నుండి 24.03.2018 వరకు

మేష రాశి : ఆరంభంలో దూర ప్రయాణములు. తల్లికి వురస్కారాలు. స్నేహితులకి సంతానమునకు సంబంధించిన ఖర్చులు. బంధువుల ఇంట్లో బస. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొనడం. తండ్రి వైపు బంధువుల ఇంటికి ప్రయాణం. వారం మధ్యలో బంధువులను స్నేహితులను కలుసుకోవడం . మనసు చికాకుగా ఉండటం. వింత కోరికలు. ఖర్చులు. చివరిలో తల్లి స్త్రీల ద్వారా ధన సహకారం . ఇరుగుపొరుగు వారి వల్ల ఉపయోగం

వృషభ రాశి : చిననాటి మిత్రులతో తోబుట్టువులతో విందువినోదాలు వారి కొరకు ప్రయాణాలు. కుటుంబ సభ్యులకు ఖర్చులు ఖరీదైన బహుమానాలు. సంతానం వలన శుభవార్తా శ్రవణం. భాగస్వామి ఆరోగ్యంపై శ్రద్ధ. వ్యక్తిగత పోటీలలో అభివృద్ధి. చిన్న ప్రయాణం బంధువుల మీఇంటికి రావడం. సంతానానికి స్థానచలనానికి అవకాశాలు. వ్యక్తిగతఅంశాలలో ప్రత్యేక శ్రద్ధ. కుటుంబ కార్యక్రమాలలో పాల్గొనడం.

మిధునరాశి :
ప్రారంభంలో వృత్తిపరంగా రావలసిన ధనం అందడం. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా ఉల్లాసంగా వినోదాల్లో విలాసాలలో పాల్పంచుకోవడం. రాజకీయ నాయకులు లాయర్లు సహకారం. వృత్తిపరంగా అధికారంలో ఉన్న వ్యక్తుల కలయిక. మధ్యలో బహుమానాలు నూతన వస్త్రాలు. శుభకార్యాల్లో పాల్గొనడం. బంధువుల ఇంట బస. ఒక వార్త ఆనందాన్ని కలిగిస్తుంది. వారం చివరిలో దూర్రపాంత ప్రయాణాలు కి సన్నాహాలు ఖర్చులు అధికంగా ఉంటాయి. కుటుంబంలోని స్త్రీ ల సహకారంతో ప్రణాళికలు వేసుకోవడం.

కర్కాటక రాశి : వారం ప్రారంభంలో గుర్తింవు వురస్కారాలు గౌరవాలు ప్రభుత్వపరంగా మరియు సంస్థల ద్వారా కూడా అందుతాయి. జ్యోతిష్కులకి, కళాకారులకి, మీడియా రంగంలో ,సినిమా వారికి వురస్కారాలు. ఆశించినధనం పెద్ద మొత్తంలో చేతికందుతుంది. గురువుల ఆశీస్సులతో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ప్రారంభంలో ప్రయాణాలు. సంతోషాన్నిస్తాయి. తల్లి తరవు బంధువులు నుంచి ప్రోత్సాహం. వ్యక్తిగత గుర్తింవు అభివృద్ధి ఆనందాన్ని ఇస్తాయి. నూతన ప్రణాళికలు గృహనిర్మాణం కొరకు ప్రయత్నాలు కలిసివస్తాయి.

సింహ రాశి : వారం ప్రారంభంలో ఆకస్మిక ఖర్చులు ప్రతిభకి గుర్తింవు గౌరవాలు దక్కుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. తోబుట్టువుల కొరకు ఖర్చు చేస్తారు. వృత్తిలో ఆకస్మిక మార్పులు సహచరులు వృత్తిలో చికాకులు కలిగిం చినప్పటికీ ధైర్యంగా వాటిపై విజయం సాధి స్తారు. ఆకస్మిక ప్రయాణాలు అలసట పనులు వాయిదా పడతాయి. ఆరోగ్యపరంగా శ్రద్ధ అవసరం. వారం మధ్యలో తండ్రికి సంబంధించి వృత్తివ్యవహారాలు నిమిత్తం ప్రణాళికలు. అధికార వర్గంలో ఉండే స్త్రీల వల్ల వృత్తిలో అందరికి ఇబ్బంది ఉండే అవకాశం ఉంది. శ్రీ రాజమాతంగి నమః పఠించుట అన్ని విధాల మేలు.



కన్య రాశి : కుటుంబంలోని స్త్రీలకు సంబంధించి వృత్తిపరంగా శుభవార్తా శ్రవణం. విదేశీ వ్యవహారాలకు ప్రయత్నములు. తల్లి లేదా సంతానం వల్ల బహుమానము లు. విందువినోదాలు శుభకార్యాల్లో పాల్గొనడం మిత్రుల సహకారం. ప్రభుత్వానికి పన్నులు చెల్లించటం. ప్రియమైన వ్యక్తులకలయిక. వారం మధ్యలో ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలి పనులు వాయిదా పడతాయి కార్యక్రమాలు వారాంతంలో చేయడం మంచిది. ఆకస్మిక ధన సూచన.

తుల రాశి : వృత్తిలో అదనవు బాధ్యతలు. పోటీల్లో నెగ్గుతారు. రావలసిన గుర్తింవు వస్తుంది. తండ్రిగారి ముఖ్యమైన విషయంలో లాయర్లను సంప్రదిస్తారు. నీలో ప్రతిభను ప్రభుత్వము గుర్తిస్తుంది. మేనమామల సహాయ సహకారాలు అందుతాయి. తోబుట్టువులుపై పెత్తనం చెలాయిస్తారు. మహిళలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించవలెను. వారము మధ్యలో వృత్తిపరమైన ప్రయాణాలు. నూతన పరిచయాలు. చివరిలో ముఖ్యమైన పనులు వాయిదా పడే అవకాశం ఉంది. రుణాలు ఫలిస్తాయి.

వృశ్చిక రాశి : ప్రారంభంలో కుటుంబ సభ్యుల ముఖ్యంగా కళ త్రానికి గుర్తింవు గౌరవం సత్కారాలు. ఆకస్మికదూర ప్రాంతాలకు ప్రయాణాలు. విందులు వినోదాల్లో పాల్గొనడం కొత్త ప్రదేశాల సందర్శించటం. వుణ్యక్షేత్రా లు నదులు ఉన్న ప్రదేశాలు పర్యాటక స్థలాలుగా ఎంచుకోవడం. మనసుకి ఆహ్లాదకరంగా ఉండటం. మధ్యలో ఖర్చులు అధికంగా ఉండటం ఆరోగ్యపరంగా అజీర్తి , ఇబ్బంది. తండ్రితో కొంచెం విభేదాలు తల్లి ఆరోగ్యము కొరకు ప్రత్యేక దృష్టి. అపకారము చేయబోయే వారిపై విజయం సాధిస్తారు. వైద్యులను సంప్రదిస్తారు.

ధను రాశి : ప్రారంభంలో ఆకస్మిక నూతన ప్రణాళికలు గృహ నిర్మాణం కొరకు దీర్ఘకాలిక పెట్టుబడులు. వృత్తిలో సహచరులతో చికాకులు. స్త్రీ సంతానం వలన గుర్తింవు. తల్లి వల్ల ఆదాయ అభివృద్ధి. మధ్యలో గృహోపకరణాలు కొనడం. దైవసంబంధ కార్యక్రమాల్లో పాల్గొనడం. విద్యార్థులు సహస కార్యక్రమాల్లో అభిలాష. స్నేహితుల ఒప్పందాల మధ్య మార్పులు. స్పెక్యులేషన్ మొదలైన వాటిలో ఆసక్తి. విద్యపరమయిన ప్రయాణాలు. కొత్త ఆలోచనలు. ఉపాసనా బలం పెరుగుతుంది.......

మకర రాశి :ప్రారంభంలో సంతానంవృత్తిపరమైన. విద్యార్థులు విద్యాసంబంధ ప్రయాణాలు చేస్తారు. సహచరులు సహకరిస్తారు. తోబుట్టువులు పోటీలలో నెగ్గుతారు. బంధువులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. కమ్యూనికేషన్ బావుంటుంది. మీడియా రంగం వారి గుర్తింవు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇష్టమైన వ్యక్తులను కలుసుకుంటారు. మధ్యలో విద్యార్థులకు స్థానచలన హాస్టల్లో వసతి ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వారాంతంలో మనసులో కోరికలు నెరవేరుతాయి. ఖరీదైన వస్తువు సేకరిస్తారు. భాగస్వామి వల్ల బహుమతులు లభిస్తాయి.

కుంభ రాశి : సంతానం వల్ల ఆదాయంలో సహకారం. రుణాలు తీర్చగల గుతారు. ఆకస్మిక ఖర్చులు శుభకార్యాల నిమిత్తం రావడం వల్ల కొత్త రుణాలు కూడా పెద్ద మొత్తంలో అందుతాయి. కుటుంబ వ్యవహారాలలో కీలక అంశాల్లో తల్లిదండ్రుల యొక్క సహాయ సహకారాలు సరైన సమయానికి అందుతాయి. భాగస్వామితో మాట పట్టింవు లేకుండా జాగ్రత్తగా చూసుకొనవలెను. కంటికి సంబంధించి చిన్నచిన్న అనారోగ్యాలు ఉన్నప్పటికీ అధిగమించగలుగుతారు. నూతన గృాఎహ, వాహన ఆలోచనల నిమిత్తం ఇష్టమైనవారిని సంప్రదిస్తారు..

మీనరాశి : ప్రారంభంలో ఆలోచనలు మంచి ఫలితాలు ఇస్తాయి గుర్తింవు గౌరవం కోసం ఆరాట పడతారు. ప్రయాణాలలో ఆకస్మిక వ్యక్తుల పరిచయం వల్ల కొత్త ప్రయోజనాలు వస్తాయి. ఆరోగ్యరీత్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. వృత్తిపరంగా ప్రభుత్వంలో ప్రయోజనాలు పొందుతారు. ఒక ప్రత్యేక ఆహ్వానం ఆనందాన్నిస్తుంది. అధిక శ్రమ ఒత్తిడి. మధ్యలో విందు వినోదాల్లో శుభ కార్యాల్లో పాల్గొనే అవకాశాలు. వారాంతంలో భాగస్వామితో కలిసి వ్యక్తిగత ప్రయాణాలు ఉంటాయి.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహచరుల వల్ల వృత్తిలో కొన్ని రకాలైన చికాకులు మనసు కష్టం కలిగిస్తాయి. వాటిని అధిగమించడానికి. దుర్గా మంత్రాన్ని జపించిన అన్నివిధాలా మంచిది.



ఇక రైళ్లలో సిసిటివి కెమెరాలు, వైఫై

లక్నో : దేశవ్యాప్తంగా రైళ్లలో సిసిటివి కెమె రాలు, వైఫై కనెక్షన్‌ను అందుబాటు లోకి తీసుకు రానున్నట్లు రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తెలియజేశారు. తమ ప్రభుత్వం అన్ని రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా, సురక్షితంగా ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందించేలా తీర్చిదిద్ద తుందని ఆయన చెప్పారు. అన్ని రైళ్లలో త్వరలో సిసిటివి కెమెరాలు, వైఫై సదుపాయాలను కల్పించా లని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. ఆదివారం లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో పీయూష్ గోయెల్ మాట్లా డుతూ, రైల్వేల్లో 90 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని తెలియ జేశారు. రైల్వేల అభివృద్ధికి గత ప్రభుత్వాలు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఆయన ఆరోపించారు. రాయ్‌బరేలి రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రపంచంలోనే అతిపెద్ద కర్మా గారంగా అభివృద్ధి చేయా లని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కాగా తేజాస్, శతాబ్ది ఎక్స్ ప్రెస్ రైళ్లలో ఎల్‌సిడి స్క్రీన్‌ల ను తొల గించాలని రైల్వేలు నిర్ణయించి న అనంతరం మంత్రి సిసి టివి కెమె రాలు, వైఫై ఏర్పాటు చేస్తామని ప్రకటించడం గమనార్హం. కొందరు ప్రయాణికులు ఎల్‌సిడి స్క్రీన్లను ధ్వంసం చేయడం, అపహ రించ డం వంటి ఘటనలకు పాల్పడుతున్న క్రమంలో రైళ్లలో వాటిని శా శ్వతంగా తొలగించాలని రైల్వేలు నిర్ణయించిన విషయం విదితమే.



త్వరలో భారత్‌కూ 'బికినీ' ఎయిర్‌లైన్స్ విమాన సేవలు

ఈ ఏడాది జూలై- ఆగస్టు మధ్యకాలంలో భారత్‌లో కార్యకలాపాల ప్రారంభం

న్యూఢిల్లీ నుంచి హోచిమిన్ నగరానికి నేరుగా విమానాలు
బికినీలు, స్విమ్‌సూట్‌లతో వియట్ జెట్ ఎయిర్‌హోస్టెస్‌ల సేవలు
బికినీ కాన్సెప్ట్‌కూ భారత్‌లో వ్యతిరేకత తప్పదని పరిశీలకుల అభిప్రాయం

హోచిమిన్ సిటీ : వియత్నాంకు చెందిన చౌక ధరల విమానయాన సంస్థ



'వియట్‌జెట్ ఎయిర్' త్వరలోనే భారత్‌లోనూ కార్యకలాపాలను మొదలుపెట్టనున్నది. ఈ ఏడాది జూలై– ఆగస్టు మధ్య కాలంలో భారత్‌లో వియట్‌జెట్ ఎయిర్ సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉన్నది. ఈ విమానయాన సంస్థకు అధినేత ఒక మహిళ. ఆమె పేరు ఎన్‌గుయెన్ థి ఫుయాంగ్ థావో. ఈ ఎయిర్‌లైన్స్ సంస్థ 'బికినీ' ఎయిర్‌లైన్‌గా సుపరిచితం. పేరుకు తగినట్లుగానే ఈ కంపెనీ విమానాల్లో పని చేసే ఎయిర్‌హోస్టెస్‌లు ఇతర విమానయాన సంస్థల ఎయిర్‌హోస్టెస్‌లకు భిన్నంగా బికినీలు, స్విమ్ సూట్‌లు ధరిస్తారు. ఎయిర్‌హోస్టెస్‌ల అసాధారణ యూనిఫామ్ కారణంగా వియట్‌జెట్ ఎయిర్ కార్యకలాపాలను ప్రారంభించిన అనతి కాలంలోనే విపరీతమైన ఆదరణను చూరగొన్నది. ఈ కంపెనీ అధినేత ఎన్‌గుయెన్ వియత్నాంలో మొట్టమొదటి మహిళా కోటీశ్వరురాలిగా అవతరించారంటే దీనికి లభించిన ఆదరణ ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. న్యూఢిల్లీ నుంచి హోచిమిన్ నగరానికి నేరుగా విమాన సర్వీసులను నడుపుతామని కంపెనీ ప్రకటించింది. ఈ విమానాలు వారంలో నాలుగు సార్లు సేవలు అందిస్తాయి. ఇది ఇలా ఉంటే, ప్రపంచంలోని కొన్ని దేశాలు వియట్‌జెట్ ఎయిర్ 'బికినీ' ఎయిర్‌హోస్టెస్‌ల కాన్సెప్ట్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో సంప్రదాయక దేశమైన భారత్‌లోనూ అలాంటి అనుభవమే కంపెనీకి ఎదురుకావచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రూ. 900 కోట్ల సంపద హుష్‌కాకి స్నాప్‌చాల్ సిఇఒకు నష్టం



న్యూఢిల్లీ : గత కొన్ని రోజులుగా వివాదాల్లో చిక్కుకుంటున్న ప్రముఖ సోషల్ మెసేజింగ్ యాప్ స్నాప్‌చాట్ కంపెనీ ఆదాయం భారీగా పడిపోయిం ది. పాప్ సింగర్ రిహన్నా ఆగ్ర హం కారణ ంగా ఆ కంపెనీకి సుమారు రూ. 9 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. తాజాగా కంపెనీ సహ వ్యవస్థాప కుడు, సిఇఒ ఇవాన్ స్పైగల్ సంపద దాదాపు 150 మిలియన్ డాల ర్లు ఆవిరి అయింది. అంటే మన కరెన్సీలో సుమారు రూ. 900 కోట్లకు పై మాటే. ఈ విషయాన్ని ఫోర్బ్స్ వెల్లడించింది. ప్రసుత్తం ఇవాన్ సంపద 3.8 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గతవారం స్నాప్‌చా ట్ రూపొందించిన ఒక యానిమేటెడ్ వీడియోగేమ్ తనను కించప రిచేలా ఉందని రిహన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. 2009లో రిహన్నాపై ఆమె బాయ్‌ఫ్రెండ్ బ్రౌన్ దాడి చేయడాన్ని ఆధారంగా చేసుకొని ఈ యాడ్‌ను రూపొం దించారు.దీనిపై ఆమె తీవ్రస్థాయిలో మండి పడ్డారు. స్నాప్‌చాట్ యాప్‌ను డిలీట్ చేయవల సిందిగా ఆమె తన అభిమానులకు పిలుపు ఇచ్చారు. దీనితో ఆ కంపెనీ షేర్లు భారీగా నష్టపోవడం వల్ల కంపెనీకి రూ. 9 వేల కోట్ల మేర నష్టం వా టిల్లింది.సదరు యాడ్‌పై కంపెనీ రిహన్నాకు క్షమాపణలు చెప్పింది.

బ్యాంకుల్లో మూలుగుతున్న ఆ 11 వేల కోట్లు ఎవరివి?

● 64 బ్యాంకుల్లో మూడు కోట్లకు పైగా ఖాతాల్లో రూ. 11302 కోట్ల క్లెయిమ్ చేయని డిపాజిట్లు ●అత్యధికంగా ఎస్‌బిఐ పరిధిలో రూ. 1262 కోట్లు ●ప్రైవేట్‌బ్యాంకుల్లో రూ. 1416 కోట్లు క్లెయిమ్ చేయని డిపాజిట్లు ●ఐసిఐసిఐలో అత్యధికంగా రూ. 476 కోట్లు

న్యూఢిల్లీ : 64 బ్యాంకుల్లో మూడు కోట్లకు పైగా ఖాతాదారులకు సంబంధించిన దాదాపు రూ. 11,302 కోట్లు మూలుగు తున్నాయని, వాటి కోసం ఎవరూ



క్లెయిమ్ చేయడం లేదని రిజర్వ్ బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అందులో రూ. 1262 కోట్ల సొమ్ము ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) పరిధిలోని ఖాతాల్లో, మరి రూ. 1250 కోట్ల సొమ్ము పిఎన్‌బి ఖాతాల్లో ఉన్నాయి. ఇతర జాతీయ బ్యాంకుల ఖాతాల్లో రూ. 7040 కోట్లు ఉన్నాయి. ఎవరూ క్లెయిమ్ చేయకుండా బ్యాంకుల్లో మూలుగుతున్న ఈ డిపాజిట్ల గురించి ఆర్‌బిఐ మాజీ చైర్ ప్రొఫెసర్ (ఐఐఎం–బి) చరణ్ సింగ్ మాట్లాడుతూ, ఈ డిపాజిట్లలో ఎక్కువగా మరణించిన ఖాతాదారు లవి లేదా పలు బ్యాంకు ఖాతాలు ఉన్న వ్యక్తులవి కావచ్చని అన్నారు. ఇందులో బినామీ ఖాతాలు ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. లేదా వీటిలోని కొన్ని ఖాతాల్లో ఉన్నది నల్ల డబ్బు కావచ్చనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 26ఎ ప్రకారం, ఎవరైనా ఒక డిపాజిటర్ లేదా క్లెయిమ్‌దారుడు తన ఖాతా తెరిచి పది సంవ త్సరాలు పూర్తయితే అందులోని డిపాజిట్ మొత్తాన్ని క్లెయిమ్ చేసు కునే అధికారాన్ని కలిగి ఉంటారు. చాలా కాలంగా ఎటువంటి లావా దేవీలూ జరపకుండా నిష్క్రియాత్మకంగా ఉన్న ఈ బ్యాంకు ఖాతా ల్లోని డబ్బును 'డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్'లో ఉంచారు. క్లెయిమ్ చేయని సొమ్ము విషయంలో ప్రైవేట్ బ్యాంకుల విషయానికి వస్తే, యాక్సిస్, డిసిబి, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఇండస్ ఇండ్, కోటక్ మహీంద్రా, యస్ బ్యాంక్‌లలో దాదాపు రూ. 824 కోట్లు మూలుగుతున్నాయి. మరి పన్నెండు ప్రైవేట్ బ్యాంకుల్లో రూ. 592 కోట్లు కలిపి మొత్తం ప్రైవేట్ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ. 1416 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంక్ అత్యధికంగా రూ. 476 కోట్లను, కోటక్ మహీంద్రా బ్యాంక్ రూ. 151 కోట్లకు కలిగి ఉన్నాయి. ఇక మనదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ బ్యాంకుల్లో రూ. 332 కోట్ల క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయి. ఒక్క హెచ్‌ఎస్‌బిసిలోనే రూ. 105 కోట్లు ఉండడం గమనార్హం.

పాల ప్యాకెట్ 50 పైసలు, నీళ్ల సీసా రూ. 1

మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ముంబయి : పొద్దున్నే లేవగానే టీ, కాఫీలు తాగాలంటే పాలు కావలసిందే. ఎండలో బయటకు వెళితే మంచినీళ్ల సీసా కొనుక్కుని తాగడం పరిపాటి. ఇవి లేకుండా ఒక్క రోజేమిటి అసలు కనీసం ఒక్క పూట కూడా గడవదనే అనాలి. అంతగా నిత్యావసరాలైన పా లు, నీళ్లు మన వరకు చేరేది ప్లాస్టిక్ ప్యాకింగ్‌ల్లోనే. ప్లాస్టిక్ ఎంత ప్ర మాదకరమో దాని వాడకం గురించి శాస్త్రవేత్తలు ఎంతగా మొత్తు కుంటున్నారో చూస్తూనే ఉన్నాం. రానున్న ఉత్పాతాన్ని గుర్తించిన ప్ర భుత్వాలు ఇప్పటికే తగిన చర్యలు తీసుకుంటున్నాయి. దానిలో భా గంగా మహారాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక పథకాన్ని తీసుకువచ్చింది.



పాల ప్యాకెట్లు, మంచి నీళ్ల సీసాలు మీద మినహా మిగతా అన్ని ప్లాస్టిక్ వస్తువుల వాడకంపై నిషేధం విధించింది. వాటితో పాటు ఈ రెండింటిని కూడా రీసైక్లింగ్ చేయడానికి కొత్త పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నది. మొదట వినియోగదారులు కొనుగోలు చేసే సమయంలోనే పాల ప్యాకెట్ మీద 50 పైసలు, నీళ్ల సీసా మీద ఒక రూపాయి అధికంగా వసూలు చేస్తారు రీటైలర్లు. వాడిన ప్యాకెట్, సీసాను తిరిగి దుకాణంలో ఇచ్చేస్తే వాస్తవ ధర కంటే ఎక్కువ తీసుకున్న మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి ఇచ్చేస్తారు. ఇదే పద్ధతిని రాష్ట్రం తయారీదారుల దగ్గర అమలు చేస్తుంది. మొదటే రాష్ట్ర ప్రభుత్వం తయారీదారుల దగ్గర ఆ మొత్తాలను పన్ను రూపంలో వసూలు చేస్తుంది. వినియోగదారుల నుంచి తిరిగి ఆ ప్లాస్టిక్ వస్తువులను సేకరించిన వెంటనే ఆ పన్నును తయారీదారులకు రీఫండ్ చేస్తుంది. ఒకవేళ ఆ విషయంలో విఫలం అయితే ఆ పన్ను మొత్తాలను రీసైక్లింగ్‌కు చేయడానికి వినియోగిస్తుంది. తయారీదారుల మీద పన్ను ఒత్తిడి ఉండడం వల్ల వారు దుకాణదారుల నుంచి ప్లాస్టిక్ వస్తువులను వెనుకకు తీసుకోవడానికి శ్రద్ధ వహిస్తారు. ఇదంతా ఒక వలయంలా అందరి మీద ఆధారపడి పని చేస్తుంది. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంత వరకు ఫలితాన్ని ఇస్తుందో చూడవలసి ఉంటుంది.

నోట్ల లెక్కింపుపై ఆర్‌బిఐకి 'చిదంబరం' చిట్కా



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ శనివా రం కురిపిం చినవి మర్శలు పరంపర కాంగ్రెస్ రెండవ రోజు ప్లీనరీలోనూ కొనసాగింది. మోడీ ప్రభుత్వం 'పెద్ద నోట్ల చలామణీ రద్దు'పై కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి చిదంబరం తీవ్ర స్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టారు. పెద్ద నోట్ల చలామణీ రద్దు ఒక బూటకమని ఆయన అన్నారు. 'నల్ల ధనానికి చరమ గీతం పాడతామని వారు (బిజెపి నేతలు) చెప్పారు. ప్రధాని మోడీ ర్యాలీలకు డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? నిజానికి అదంతా నల్ల డబ్బే' అని ఆయన ఘాటు విమర్శలు చేశారు. నల్ల ధనం ఏ మేరకు వెనుకకువచ్చిందనేది ఇంత వరకూ ఆర్‌బిఐ చెప్పలేదని, ఇంకా లెక్కిస్తూనే ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 'మీరు ఎందుకు తిరుపతి హుండీ కలెక్టర్ల దగ్గరకు వెళ్లకూడదు? మీ కంటే వాళ్లు వేగంగా డబ్బులు లెక్కిస్తారు' అని ఆర్‌బిఐకి చిదంబరం చురకలు వేశారు. తాను ప్లీనరీ ముందుకు వచ్చి మాట్లాడతానని, ఆర్థిక తీర్మానం సమర్పిస్తానని కొందరు అనుకొని ఉండక పోవచ్చని, అయితే, తనకు అటువంటి బలం ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరి నుంచి వచ్చిందేనని, తనలోని దృఢ సంకల్పానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న 45 ఏళ్ల అనుబంధమే కారణమని చిదంబరం అన్నారు. పేదరికంతో మగ్గుతున్న 14 కోట్ల మంది ప్రజానీకాన్ని పేదరికపు రేఖకు ఎగువకు తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. ఇందుకు భిన్నంగా బిజెపి ప్రభుత్వం ప్రజలను పేదరికంలోకి నెట్టిందని ఆయన విమర్శించారు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు తీసుకునేందుకు క్యూలలో నిలబడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు. లోపభూయిష్టమైన వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) విధానం మరింతంగా ప్రజలను పేదరికంలోకి నెట్టిందని ఆయన అన్నారు. గత నాలుగు సంవత్సరాలలో పేదరికపు రేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిందని చిదంబరం విమర్శించారు.

పాత కరెన్సీ నోట్లను ఇటుకలుగా చేసి వేలం వేయబోతున్న ఆర్‌బిఐ




కరెన్సీ వెరిఫికేషన్ అండ్ ప్రాసెసింగ్ (సిపిపిఎస్) యంత్రాల్లో పాత నోట్ల ప్రాసెసింగ్

ప్రాసెస్ చేసిన నోట్లను రీసైకిల్ చేయబోమని ఆర్‌బిఐ స్పష్టీకరణ
2017 జూన్ 30 నాటికి బ్యాంకులకు తిరిగి చేరిన రద్దయిన పెద్ద నోట్లు రూ. 15.28 లక్షల కోట్లుగా ప్రకటన

ముంబయి : ప్రాణం ఉన్నప్పుడే మనిషికి విలువ. చెలామణిలో ఉన్నప్పుడే కరెన్సీకి విలువ. అలాంటి చెలామణిలో ఉన్న పెద్ద నోట్లను (రూ. 1000, రూ. 500) మోడీ ప్రభుత్వం 2016 నవంబర్ 8న రద్దు చేసింది. అలా రద్దు చేసిన పాత కరెన్సీ తిరిగి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ)కి చేరుకున్నది. దేశవ్యాప్తంగా పలు ఆర్‌బిఐ శాఖల్లో ఏర్పాటు చేసిన అధునాతన కరెన్సీ వెరిఫికేషన్ అండ్ ప్రాసెసింగ్ (సిపిపిఎస్) యంత్రాల్లో పాత నోట్లను ప్రస్తుతం ప్రాసెస్ చేస్తున్నారు. ప్రాసెసింగ్ తరువాత ఈ నోట్లను ముక్కలు ముక్కలుగా చేసి ఇటుకల రూపంలోకి మార్చుతారు. చివరగా వాటిని వేలంపాట ద్వారా విక్రయిస్తారు. 'రద్దు చేసిన రూ. 500, రూ. 1000 నోట్లు సహా పాత కరెన్సీ నోట్లను సిపిపిఎస్ యంత్రాల్లో లెక్కించి ప్రాసెస్ చేస్తున్నాం. ప్రాసెస్ చేసిన నోట్లను తరువాత ఆర్‌బిఐ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ష్రెడ్డింగ్ అండ్ బ్రిక్వెటింగ్ వ్యవస్థ ద్వారా ముక్కలుగా చేసి ఇటుకల రూపంలోకి మారుస్తాం' అని ఆర్‌బిఐ వెల్లడించింది. పిటిఐ వార్తా సంస్థ ప్రతినిధి సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్‌బిఐ ఈ మేరకు వివరణ ఇచ్చింది. ఈ విధంగా ప్రాసెస్ చేసిన నోట్లను రీసైకిల్ చేయబోమని బ్యాంకు స్పష్టం చేసింది. కాగా, గత దాది జూన్ 30 నాటికి రూ. 15.28 లక్షల కోట్ల రద్దయిన పెద్ద నోట్లు తిరిగి బ్యాంకులకు చేరుకున్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది.

ప్యాకేజ్డ్ తాగునీరు సురక్షితం కాదని నిపుణుల వార్నింగ్



●ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌లో సూక్ష్మాతిసూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులు ● కర్బన అవశేషాలు ఉన్నాయని ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై కొన్ని దేశాల్లో సంపూర్ణ నిషేధం ●భారత్, చైనా, ఇండోనేసియా, అమెరికా తదితర దేశాలలోని బ్రాండెడ్ కంపెనీల వాటర్ బాటిళ్లపై అధ్యయనం

హైదరాబాద్ : తాగునీరు కలుషితం అవుతుండడంతో ఈ మధ్య కాలంలో ప్యాకేజ్డ్ తాగునీటినే మనం ఎక్కువగా ఆశ్రయిస్తున్నాం. అయితే, బాటిల్ నీరు కూడా మంచిది కాదని, అందులో సూక్ష్మాతిసూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులు ఉన్నాయని నిపుణులు తాజాగా హెచ్చరిస్తున్నారు. స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ న్యూయార్క్ ఈ అధ్యయనాన్ని చేపట్టింది. తొమ్మిది దేశాలకు చెందిన సుమారు 249 ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను ఈ అధ్యయనానికి ఉపయోగించారు. ఈ అధ్యయనం ప్రకారం, 90 శాతం వాటర్ బాటిళ్లలో ప్లాస్టిక్ రేణువులు ఉన్నాయి. భారత్, చైనా, ఇండోనేసియా, కెన్యా, లెబనాన్, మెక్సికో, థాయిలాండ్, అమెరికాల్లోని అత్యుత్తమ బ్రాండ్లకు చెందిన ప్యాకేజ్డ్ వాటర్ బాటిళ్లను పరిశోధకులు పరీక్షించి, నీటి నాణ్యతను విశ్లేషించారు. లీటర్ నీటిలో పది సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఉండడాన్ని వారు గుర్తించారు. ఇలాంటి ప్లాస్టిక్ రేణువులు ఉన్న నీటిని తాగితే శరీర వాపు, విరేచనాలు, థైరాయిడ్ సమస్యలు వంటివి తలెత్తుతాయని అపోలో హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌గా పని చేసే డాక్టర్ నవీన్ పోలవరపు చెప్పారు. ఇలాంటి నీరు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు చాలా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ఈ నీటిని గర్భిణులు తాగితే వారికి తక్కువ బరువు ఉన్న శిశువులు పుడతారని ఆయన చెప్పుకొచ్చారు. మరొక వైపు బాటిళ్లలోని నీటిలో కర్బన అవశేషాలు ఉండడం వల్ల కొన్ని దేశాలు వీటిని పూర్తిగా నిషేధించడం గమనార్హం. మరొక వైపు జీర్ణ వ్యవస్థపై కూడా ఈ నీరు ప్రభావం చూపుతుందని మరొక గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వినయ్ గుప్తా చెప్పారు. ప్యాక్ చేసిన తాగునీటిలో ప్లాస్టిక్ రేణువులు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా దీనిపై పూర్తి స్థాయిలో సమీక్ష చేసే విధంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) రంగంలోకి దిగే పరిస్థితి ఏర్పడింది. కాగా, 2016లో ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, పానీయాలు విక్రయమయ్యాయి.

అవిశ్వాస తీర్మానానికి150 మంది మద్దతు

విశాఖపట్నం,సూర్యబ్యూరో: గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బీజేపీతో కలిశామని, కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందక పోవడంతో తెలుగువారి ఆత్మ గౌరవం కోసం ఏపీ సీఎం చంద్రబాబు పోరాట మార్గం ఎంచుకున్నారని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని,చంద్రబాబు నిర్ణయం దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందని వ్యాఖ్యానించారు. దేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయకత్వం అవసరమని అనేక పార్టీలు కోరుతున్నాయని అన్నారు.
టీడీపీ అవిశ్వాస తీర్మానానికి 150 మంది పైగా సభ్యులు మద్దతిచ్చారని తెలిపారు. కాగా తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తోన్న జనసేన పవన్ కల్యాణ గురించి సినిమాలకు,రాజకీయాలకు ఉన్న తేడాను పవన్ కల్యాణ్ గుర్తించాలని అన్నారు.


ఇటీవల జనసేన సభలో రెండు గంటలు ప్రసంగించిన పవన్ కల్యాణ్ మోది గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని,ఆయన ఎందుకు యూటర్న్ తీసుకున్నారని గంటా ప్రశ్నించారు.



కేంద్రంపై అవిశ్వాసం ఏమవుతుందో?

- తాజా పరిణామాలపై ఐబీ, ఇంటలిజెన్స్ ఆరా
- వైసీపీతో కలిస్తే బీజేపీకి ఉపయోగం ఉంటుందా?
- చంద్రబాబు నిర్ణయం టీడీపీకి మేలు చేస్తుందా?
- జనంలోనూ, పార్టీల కేడర్‌లోనూ జోరుగా చర్చ

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన టీడీపీ.. కేంద్ర ప్రభుత్వంపై తెలుగుదేశం, వైసీపీ వేర్వేరుగా అవిశ్వాస తీర్మానాలు. సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్‌పై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తీవ్ర స్థాయి విమర్శలు. పవన్ వైఖరిపై చంద్రబాబు ఆగ్రహం. మంత్రులు మాటల యుద్ధం. ఈ పరిణామాలతో రాజకీయాలు హాట్‌హాట్‌గా మారాయి. రాజకీయ చైతన్యం ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో ఇలాంటి పరిణామాలు సంభవించినప్పుడు మేధావుల నుంచి, సామాన్యుడి వరకు దేశ రాజకీయాలపై తమదైన శైలిలో విశ్లేషిస్తుంటారు. జిల్లా ప్రజలకు రాజకీయ అవగాహన ఎక్కువ. లోకల్ ఎమ్మెల్యే పనితీరు నచ్చకపోతే ఉన్నవీలేనివీ చెప్పి బద్‌నామ్ చేయాలని చూస్తారు. ఏటీఎంలలో సొమ్ములు రాకపోతే మోడీ తీసుకున్న నిర్ణయాలనీ వదిలిపెట్టరు. అంతెందుకు ఎక్కడో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసే పనుల్ని సైతం గ్రామాలలో ఉండే సామాన్యుడు విశ్లేషించి, విమర్శించడం పరిపాటి. తాజా రాజకీయ పరిణామాలపై జిల్లావాసులు ఏ విధంగా స్పందిస్తున్నారు? ఎన్డీయేతో టీడీపీ బంధం తెంచుకోవడంపై ఇక్కడ జనం ఏమనుకుంటున్నారు? లోకేష్, చంద్రబాబులపై జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన ఘాటైన విమర్శల ప్రభావం ఏ మేరకు ఉంటుంది? తదితర అంశాలపై జనం



ఏమనుకుంటున్నారు? అనేదానిపై ఐబీ, ఇంటిలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. వారం రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలకు సంబంధించి జనంలో విస్తృతంగా జరుగుతున్న చర్చలలో ప్రధానంగా వచ్చే అంశాలు ఏమిటి? అనేదానిపై నిఘా విభాగాల అధికారులు దృష్టిసారించారు. కేంద్రంపై టీడీపీ, వైసీపీ వేర్వేరుగా పెట్టిన అవిశ్వాసంపై జనం, ఉద్యోగ, కార్మిక, వ్యాపార వర్గాలలో ఎటువంటి అభిప్రాయం నెలకొంది. ఈ పరిణామం వచ్చే ఎన్నికలనాటికి ఏ మేరకు మార్పు తీసుకువస్తుంది? బీజేపీకి టీడీపీ కటీఫ్ చెప్పడం వల్ల మెజార్టీ మైనార్టీ వర్గాలు టీడీపీకి దన్నుగా నిలబడాలనుకుంటున్నారా? అనే దానిపైనా ఆరా తీస్తున్నారు.

పవన్ వ్యాఖ్యల ప్రభావం ఎంత?...

లోకేష్ అవినీతి మీకు తెలియదా? అంటూ చంద్రబాబును జనసేన పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ ప్రభావం జిల్లాలో ఏయే వర్గాలలో ఏమేరకు ఉండవచ్చు? ఏయే సామాజిక వర్గాలలో అనుకూల, సానుకూల స్పందన వచ్చింది? టీడీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత పవన్ కల్యాణ్ సడన్‌గా యూ టర్న్ తీసుకున్నారనుకుంటున్నారా? పవన్ వ్యాఖ్యల వెనుక రాజకీయ కోణం ఉందని భావిస్తున్నవారు ఎంత శాతం ఉంటారు? వంటి అంశాలపై ఐటీ, ఇంటిలిజెన్స్ అధికారులు ఇప్పటికే చాలా సమాచారం సేకరించారు. టీడీపీ నాయకులపై నిప్పులు చెరిగిన పవన్ వచ్చే ఎన్నికలలో వైసీపీతో జత కడతారని భావిస్తున్నారా? పవన్, జగన్‌తో జతకడితే ఎన్నికలలో ఎలాంటి ప్రభావం ఉండవచ్చు? అనే అంశంపైనా జనాభిప్రాయం తెలుసుకుంటున్నారు.

టీడీపీ, వైసీపీలలో విశ్లేషణలు...

పవన్ కల్యాణ్ చేసిన విమర్శలు, చంద్రబాబు తీసుకున్న ఎన్డీయేతో కటీఫ్ నిర్ణయం వంటివి జిల్లాలో ఏ పార్టీకి ఎంత మేరకు ప్రయోజనం చేకూరుతుంది? అన్న విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. జిల్లాలో రాజకీయ విశ్లేషకులతోపాటు టీడీపీ, వైసీపీ నేతలలోనూ ఈ చర్చ జోరుగా సాగుతోంది. కాకినాడ పార్లమెంటు పరిధిలో ఒక అసెంబ్లీ పరిధిలో ఈ అంశాలపై ఒక పార్టీ నాయకుడు ప్రైవేటు సర్వే కూడా చేయించారు. అయితే ఆ సర్వే ఆ నాయకుడే చేయించాడా? లేదా ఎవరైనా చేయించారా? అనేదానిపైనా ఇంటిలిజెన్స్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ వారం రోజులలో చోటుచేసుకున్న పరిణామాలు, రాజకీయంగా ఏ పార్టీకి అనుకూలం, ఏ పార్టీకి నష్టం అనేదానిపై ఇంటిలిజెన్స్, ఐబీ వంటి సంస్థలతోపాటు ప్రైవేటు సర్వేలూ జరగడం గమనార్హం. అంటే ఎన్నికల సమయంలో ఉండే రసవత్తర ఘట్టాలు జరుగుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

అవిశ్వాసానికి మద్దతు పెరుగుతోంది

టీడీపీ ఎంపీ శివప్రసాద్



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: విళంబి నామం కొత్తగా ఉన్నట్టే రాజకీయాలూ కూడా విచిత్రంగా ఉన్నాయని టీడీపీ ఎంపీ శివప్రసాద్ వ్యాఖ్యానించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఆయన తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచవ్యాప్తంగా పేరుతెచ్చుకున్న గొప్పనేత అని కొనియాడారు. టీడీపీ అవిశ్వాసానికి రోజురోజుకూ మద్దతు పెరుగుతోందని అన్నారు. చంద్రబాబును ప్రధాని మోదీ అణగదొక్కాలని చూస్తున్నారని శివప్రసాద్ విమర్శించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవగాహన లేక రోజుకోమాట మాట్లాడుతున్నారని ఎంపీ ఎద్దేవా చేశారు.

అవిశ్వాసానికి దేశవ్యాప్తంగా మద్దతు

డిప్యూటీ సీఎం చినరాజప్ప



కాకినాడ,సూర్యబ్యూరో: టీడీపీ పార్లమెంట్‌లో అవిశ్వాసం పెడుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఏపీ సమస్య వెలుగులోకి వచ్చింది. దీంతో టీడీపీ అవిశ్వాస తీర్మానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం చినరాజప్ప చెప్పారు. ఆదివారం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అవిశ్వాసం పెడతామని చెప్పి వైసీపీ నెలరోజులుగా ప్రకటించినా ఆ పార్టీని ప్రజలు, ఏ ప్రభుత్వాలు విశ్వసించలేదని అన్నారు. సీఎం చంద్రబాబు పొలిట్ బ్యూరోలో నిర్ణయం తీసుకున్న తర్వాత దేశంలో అన్ని పార్టీలు కలిసి వచ్చాయని ఆయన అన్నారు. మోదీ నియంతా పాలిస్తున్నారని, రాష్ట్రాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, మూర్ఖంగా ముందుకు వెళుతున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబుది ఒకటే ధ్యేయమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని, సమస్యలు పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ఆయన పనిచేస్తున్నారని చినరాజప్ప చెప్పారు.

చంద్రబాబే మోడీకి పోటీ



చిత్తూరు,సూర్యబ్యూరో: ప్రధాని నరేంద్ర మోదిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి అమరనాథరెడ్డి విమర్శలు గుప్పించారు. చిత్తూరు జిల్లా లో మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ దేశంలో తనకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడే పోటీ అని భావించిన మోది, చంద్రబాబు, ఏపీపై కక్ష సాధింపుతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేవ్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తోందని చెప్పారు. గుజరాత్‌ను ఏపీ మించిపోతుందేమోనని మోది భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. మరోవైపు తమిలనాడులో తమ పార్టీకి పట్టులేకున్నా కల్పించుకుని రాజకీయాలు చేసుందుకు బీజేపీ ప్రయత్నిస్తెందని ఆయన ఆరోపించారు.

అక్టోబరు నుంచి జగన్‌కు రాజయోగం

వైసీపీ పార్టీ పంచాంగ శ్రవణంలో పండితులు

హైదరాబాద్,సూర్యబ్యూరో: వైసీపీ జగన్‌కు అక్టోబరు నుంచి రాజయోగం పట్టనుందని పంచాంగ శ్రవణంలో పండితులు వెల్లడించారు. అక్టోబరు 25 వరకు ఆయన జాతకంలో ఉన్న గోచార సమస్యలు పూర్తి కానున్నయని తెలిపారు. అవి పూర్తి కాగానే జగన్ కీర్తి మరింత పెరుగుతుందని,2019 ఎన్నికలకు ముందే బుధ మహాదశ ప్రారంభమవుతుందని, ఇదేమీ ముఖస్తుతి కోసం చెప్పబోవడం లేదని తెలిపారు.

ప్రజలకు పవన్ క్షమాపణ చెబుతారు

జనసేన నేత కిరణ్‌రాయల్

తిరుపతి,సూర్యబ్యూరో: ఎన్నికల్లో టీడీపీ, బీజేపీకి మద్దతిచ్చి మోసపోయిన పవన్ కల్యాణ్ నిజంగా ప్రజలకు క్షమాపణ చెబుతారని జనసేన జిల్లా కన్వీనర్ కిరణ్‌రాయల్ తెలిపారు. ఆదివారం సూర్యప్రతినిధితో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్ర ప్రయోజనాలకు మోదీ, చంద్రబాబు అనేక హామీలను ఇచ్చారన్నారు. వీటన్నింటినీ నెర వేర్చుతారనే నమ్మకతో వారికి పవన్ మద్ద తిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక హోదాపై కేంద్రం మోసం చేయడంతోను, రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతున్న అవినీతిని గ్రహించి పవన్ కల్యాణ్ ప్రశ్నించారన్నారు. దీనికి ఆయన క్షమాపణ చెప్పాలని టీడీపీ నేతలు కోరడం విడ్డూరంగా ఉందన్నారు. పవన్ మద్దతువల్లే తాము అధికారంలోకి వచ్చామని చెప్పిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు రాజీనామా చేసి తర్వాత క్షమాపణ అడగాలని సూచించారు.

మొదటి పేజీ తరువాయి

రానుంది రాజన్న పాలన



పోరాడుతూ, ప్రభుత్వ అసమర్ధతను ఎండగడుతూ ప్రతిపక్ష నేత, వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 115వ రోజు షెడ్యూల్ ఖరారైంది. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం విరామం ప్రకటించిన పాదయాత్ర సోమవారం ఉదయం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమానులో తిరిగి ప్రారంభమవుతుంది. ఈ మేరకు వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం ప్రకటన విడుదల చేశారు. పెద్దివారిపాలెం క్రాస్ మీదుగా కొనసాగిన యాత్ర కొమ్మూరుకు చేరుకుంటుంది. కొమ్మూరులో మానవహారంలో వైఎస్ జగన్ పాల్గొన్న అనంతరం వైఎస్ జగన్ అక్కడే భోజన విరామం తీసుకుంటారు. అనంతరం కొమ్మూరు, నాగులపాడు మీదుగా కొనసాగిన పాదయాత్ర పెదనందిపాడు శివారుకు చేరుకుంటుంది. పెదనందిపాడులో వైఎస్ జగన్ బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. జననేత వైఎస్ జగన్ ఇప్పటి వరకు 1,528 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసుకున్నారు.

మానవహారంలో పాల్గొననున్న వైఎస్ జగన్

కేంద్రంపై అవిశ్వాసానికి మద్దతుగా సోమవారం ఏపీలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాసంకల్ప మానవహారం నిర్వహించనున్నారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొమ్మూరు వద్ద వైఎస్ జగన్ మానవహారంలో పాల్గొననున్నారు. ఈ మానవహారం కార్యక్రమానికి మేధావులు, ప్రజా సంఘాల నేతలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పిలుపునిచ్చారు.



ఇక కురుక్షేత్రమే

యువత. దేశ ప్రజలకు న్యాయం చేస్తుంది. కాంగ్రెస్ కార్యకర్తల్లో దేశ భవితవ్యాన్ని మార్చే శక్తి ఉంది' అని రాహుల్ అన్నారు. అయినా అసలు దేశంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతోందని ఆయన ప్రశ్నించారు. అన్ని వస్తువులనూ చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్నారని, అన్నింటిపైనా 'మేడిన్ చైనా' అనే కనపడుతోందని రాహుల్ విమర్శించారు. మనది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, దానిని నాశనం చేస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. 33 వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని బిజెపి కాపాడుతోందని ఆయన ఆరోపించారు. బిజెపి అన్నింటినీ రాజకీయ కోణంలోనే ఆలోచిస్తోందని ఆయన అన్నారు. 'మోడీ మాయ తప్ప ఏమీ కనిపించడం లేదు. సత్యాన్ని దాచడం కోసం ప్రధాని దృష్టి మరలుస్తున్నారు. స్వచ్ఛ భారత్, యోగా దివస్, సర్జికల్ స్ట్రైక్ దీనిలో భాగమే. రైతులు చనిపోతుంటే ఇండియా గేటు ముందు యోగా చేస్తున్నారు. తమిళనాడు వెళ్లి భాష నేర్చుకోమంటారు. ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లి మీరు తినేది నచ్చలేదని అంటున్నారు. మహిళలను బట్టలు సరిగా వేసుకోవడం లేదని అంటున్నారు. మన ప్రధాని మోడీ వలె నీరవ్ మోడీ పేరు ఉన్నది. ఒక మోడీ రూ. 20 వేల కోట్లు మింగేశాడు' అని ఆయన విమర్శించారు. గుజరాత్ ఎన్నికల సమయంలో తాను గుడికి వెళితే కూడా రాజకీయం చేశారని రాహుల్ విమర్శించారు. 'నేను గుడి, మసీదు, గురుద్వార, చర్చికి వెళతా. మేము దేశం కోసం ప్రాణాలు ఇచ్చాం. మాకు ద్వేషించడం తెలియదు' అని రాహుల్ చెప్పారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, గులామ్ నబీ ఆజాద్, చిదంబరంతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు ప్లీనరీలో పాల్గొన్నారు.

సింగపూర్ పాలన కావాలి



అన్యాయాన్ని సరైన విధి విధినాలతో ఎదుర్కొనేందుకు ఒక వేదిక కావాలనే ఉద్దేశంతో జనసేన ఆవిర్భవించింది. గాంధీనగర్, చండీగఢ్ విడతల వారీగా అభివృద్ధి చెందింది. చండీగఢ్‌ను మొదటి దశలో భాగంగా 7,500వేల ఎకరాలతో, ఆ తర్వాత 8,500 ఎకరాలతో అభివృద్ధి చేశారు. ఒక్కసారిగా రాత్రికి రాత్రి ఒక విశాల నగరం కట్టాలనే ఆకాంక్ష అందరికీ ఉండొచ్చు. అలా మన ముఖ్యమంత్రిగారికి కూడా ఉండొచ్చు. ఆ ఆకాంక్షలో భాగంగానే లంక రైతులు భూములను ఇచ్చేశారు. మిమ్మల్ని ఎవరైనా బలవంత పెట్టారా అని రైతులను అడిగాను. లేదు మా ఇష్టపూర్వకంగానే ఇస్తున్నామన్నారు. అవసరం మేరకే తీసుకోవాలని నేనంటా. సింగపూర్ తరహా పాలన కావాలనుకుంటున్నప్పుడు అక్కడ పాలకుల గురించి, వారి పాలన గురించి ముందు తెలుసుకోండి. లీక్‌వాన్‌యూ ఎలా చేశారో ఇంటర్నెట్‌లో చూడండి. అక్కడ భిన్న జాతుల వారు ఉన్నారు. వారంతా సింగపూర్ వాసులమని చెప్పుకునేందుకు ఆయన గొప్ప త్యాగం చేశారు. అందరికీ ఒకే న్యాయం జరగాలని కృషి చేశారు. అందుకే సింగపూర్ అందరికీ అది ఒక ప్రమాణమైంది. అభివృద్ధి అందరికీ జరగాలి. అసమానతలే గొడవలకు కారణం. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలి. నా వల్ల సమస్య పరిష్కారం కాకపోవచ్చు. కానీ, ఎక్కువ మంది దృష్టికి వెళుతుంది. మనం ఒకసారి అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష ఎమ్మెల్యే ప్రాంతాలను ఒకలా, అధికార పక్ష ఎమ్మెల్యే ప్రాంతాలను మరోలా చూడకూడదు. జనసేన పార్టీ ఎవరినీ రాజకీయ లబ్దితో చూడదు. ఆంధ్రప్రదేశ్‌లో కులాల గొడవలు ఎక్కువగా ఉంటాయి. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దాలనుకున్నప్పుడు అసమానతలు తొలగించాలి. కులాల కల్చర్ పోనంతవరకూ అమరావతి విశ్వనగరం కాదు. మనసులు విశాలంగా ఉండాలి. ప్రభుత్వం ఏమైతే చెప్పిందో వారికి సమాన న్యాయం చేయండి. ఓట్లేస్తేనే అభివృద్ధి చేస్తామని అనవద్దు. ఈ ఉగాదినాడు శుభాలు పలకాలని నేను కోరుకుంటున్నా. దళిత భూములకు, అసైన్డ్ భూములకు అన్యాయం జరిగింది. దీనికి సత్వర న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరుతున్నా. రాజకీయాలంటే నాకు వ్యక్తులతో గొడవలు ఉండవు. ఏక వచన సంభోదనలు, తిట్లు నేను తిట్టను. నేను గొడవపడేది కేవలం పాలసీ విధానంపైనా, ప్రజలకు జరుగుతున్న అన్యాయంపైనే. ప్రభుత్వం ఒక పాలసీ తీసుకున్నప్పుడు వ్యక్తిగతంగా తీసుకెళ్లవద్దని పవన్‌కళ్యాణ్ అన్నారు.



ఇక తెలంగాణలో వెలుగులే

చెప్పారు. పోలీసు శాఖ సమర్ధవంతంగా పని చేస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రం అవతరించడం.. తదనంతరం మంచి ఫలితాలు సాధించడం. అవి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకోవడం గర్వించదగ్గ విషయమని సీఎం అన్నారు.

ప్రజల్లోకి వెళ్లండీ

ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కాబట్టి శాస్త్రి చెప్పినట్లు ఏ నాయకుడికి కూడా ఢోకా లేదు. కొన్ని రాశుల వారికి టికెట్ వస్తుందని చెప్పారని, అయితే టికెట్లు సంపాయించుకోవాలి అంటే ప్రజల్లో ఉండాలి అని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఉండొద్దు. ప్రజల్లో ఉంటే గెలుపు వారిదే అని సీఎం పేర్కొన్నారు.

పంచాంగం 'సైన్స్'

పంచాంగం ఓ సైన్స్ అని సీఎం తెలిపారు. ఖగోళశాస్త్రంలో 50ఏళ్ల గ్రహాలు ఏ విధంగా పనిచేస్తాయే ముందుగానే తెలిపారని గుర్తుచేశారు. అప్పట్లో టెలిస్కోఫిక్‌లు లేవు. అద్భుతశాస్త్ర పరిణామమనే 'పంచాంగం' అని తెలిపారు.

ముందుగానే పీఎంకు చెప్పా...

తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలంగా ఉంటుందని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతూనే దేశాభివృద్ధి నిర్మాణంలో తెలంగాణ ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పినట్లు సీఎం పేర్కొన్నారు. దేశానికి రాష్ట్రం రూ.50వేల కోట్లు ఇస్తున్నదని, 29వేల కోట్లు తిరిగి రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో7-8రాష్ట్రాలలో మిగులు రాష్ట్రంగా తెలంగాణ ఒకటన్నారు. ఉద్యమ సమయంలో చెప్పినవన్నీ కళ్లముందు కదలాడుతుంటే ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం జరుగుతుందని రాత్రింబవళ్లు ఆలోచించాం. అవి ఇప్పుడు సాక్షాత్కారిస్తుంటే ఆనందం పొంగిపొర్లుతున్నదన్నారు. వృద్దులు, ఒంటరి మహిళలకు సహాయం అందిస్తున్నాం. రాష్ట్రంలో చేపడుతున్న పలు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, దేశ వ్యాప్తంగా రాష్ట్ర పథకాలు ప్రచారం సాగుతుందని సీఎం ఆనందాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణ దేవ భూమి కలిగిన రాష్ట్రం. రాష్ట్రంలో అద్భుతంగా పూజలు జరుగుతున్నాయని సీఎం తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా మౌజం, పూజారులకు వేతనాలు ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్రం ఒక్కటే ఇస్తున్నదని ఇంతకుముందు ఓ పండితుడు తెలిపారన్నారు. అన్ని వర్గాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా చిరునవ్వుతో బతకాలని కోరుకుంటున్నాని సీఎం తెలిపారు.

పంచాంగం ఒక్కటే గానీ...

తెలుగు రాష్ట్రాల్లో పంచాంగాలన్నీ ఒకే విధంగా ఉంటాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పంచాంగాలన్నీ ఎప్పుడూ తప్పు చెప్పవని.. కాకపోతే పరిస్థితులకు తగ్గట్లు ఎవరి స్టైల్‌లో వారు చమత్కారంగా, గంభీరంగా, హెచ్చరికగా పండితులు చెబుతుంటారని అన్నారు. భారత సంస్కృతి మనకు అందించిన గొప్ప శాస్త్ర పరిజ్ఞానం పంచాంగం అని పేర్కొన్నారు. పంచాంగంతో 50 ఏళ్ల తరువాత సంభవించే గ్రహణాన్ని కూడా చెప్పవచ్చు అన్నారు.ఈ వేడుకల్లో మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, పార్లమెంట్‌సభ్యుడు జితేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, సాంస్కృతికశాఖ కార్యదర్శి బి.వెంకటేశం, మేయర్ బొంతు రామ్మోహన్ ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పట్టు వస్త్రాలు అందజేశారు. ఆలయ పండితులు భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.అలాగే యాదాద్రి లక్ష్మినరసింహాస్వామి ఆలయం రూపొందించిన విళంబినామ సంవత్సర పంచాగాన్ని సీఎం ఆవిష్కరించారు. పంచాంగ శ్రవణం చేసిన సంపత్‌కుమార్‌శర్మకు ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు వేదపండితులు, పూజారులను సీఎం సత్కరించారు.

మొదటి పేజీ తరువాయి

మాకేమి ఇచ్చారు



వర్గాలంటున్నాయి. ఏపీలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో, రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన నిధులపై స్పష్టతనిచ్చేందుకు పీయూష్ గోయల్ ఈట్వీట్ చేశారని కమలనాథులు చెప్పుకొచ్చారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిలో ఇన్నాళ్లూ భాగస్వామిగా కొనసాగిన టీడీపీ, కేంద్రమంత్రివర్గం నుంచి తప్పుకున్న తరువాత కూటమి నుంచి కూడా బయటకువచ్చి, కేంద్రంపై అవిశ్వాసాన్ని ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఏపీకి ఎంతో చేశామని చెబుతోన్న కేంద్ర మంత్రులు తెలంగాణను ఎందుకు విస్మరించారన్న దానికి సమాధానం లేకుండాపోయింది. ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్ ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఏపీలాగానే తెలంగాణకు కూడా ఎన్నో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణకు ఎన్నో హామీలిచ్చినప్పటికీ నెరవేర్చకుండా కేంద్రం తాత్సార వైఖరిని అవలంభించడమే కాకుండా, తప్పుడు లెక్కలను చెప్పి గతంలో అడ్డంగా బుక్కయిన విషయాన్ని టీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలో తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు, పలు జాతీయ సంస్థల ఏర్పాటు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగిందని, కానీ ఈ నాలుగేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చేందుకు ప్రయత్నించలేదని మండిపడుతున్నారు. పొరుగు రాష్ట్రానికి ఎక్కువగా నిధులిస్తే తమకు అభ్యంతరం లేదంటూనే, తమ సంగతి ఏంటో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర నిధులపై ఏపీ ప్రజలకు స్పష్టతనిచ్చేందుకు కేంద్రమంత్రి చేసిన ప్రయత్నం ఇలా బెడిసికొట్టడంతో కమలనాథులు ఈఅంశంపై స్పందించేందుకు సుతారం ఇష్టపడడం లేదు.

హోదా ఉద్యమానికి మూడేళ్లు...

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రానికి ప్రత్యేక దా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్గ చేస్తూ నిర్వహిస్తున్న పోరాటానికి సరిగ్గా మూడేళ్ళు నిండాయి. మొట్ట మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి 2015 మార్చి 11న శ్రీకారం చుట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో కార్యక్రమం విజయవంతమైంది. సరిగ్గా మూడేళ్ళ తరువాత ఇదే రోజు విజయవాడలో రౌండ్గ టేబుల్ సమావేశం జరగడం యాధృచ్ఛికం. తదుపరి రాష్ట్ర వ్యాపితంగా బస్సు యాత్రలు, పాదయాత్రలు బంద్‌లు నిర్వహించడం పరిపాటిగా మారింది. భారతీయ జనతా పార్టీ మినహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు, విద్యార్థి, యువజన సంఘాలు రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై రోడ్డెక్కాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తున్నది. సాక్షాత్తు పార్లమెంటులో ప్రకటించిన హామీలను అమలు చేయకపోవడమే కాకుండా కనీసం చట్టపరంగా రావాల్సిన నిధులను కూడా సమకూర్చడం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి మార్చి19 విజయవాడ ఐ.వి. ప్యాలెస్‌లో రౌండ్గ టేబుల్ సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి యన్. తులసిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాజ్జి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్యక్షుడు కొణతాల రామకృష్ణ, ఆప్ అధ్యక్షులు పోతిని వెంకటరామారావు, సినీ హీరో శివాజి తదితర ఇతర పార్టీల, ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారు. సమావేశానికి ప్రత్యేక దా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారు.

కమిషన్‌ల రాజకీయం

- ప్రజా ప్రతినిధులకు కమిషన్‌లు అందడం లేదని ఆవేదన
- మంత్రి గారు కమిషన్‌లు తీసుకొమ్మన్నాడని చెప్పిన చైర్‌పర్సన్
- వైరల్‌గా మారిన చైర్‌పర్సన్ వీడియో క్లిప్
- రాత్రికి రాత్రే రాజీనామా చేసిన పావని
- నా మాటలు గ్రాఫిక్స్ చేశారని పావని ఆవేదన
- సిరిసిల్లలో మారనున్న రాజకీయ పరిణామం



(కరీంనగర్‌-సూర్యప్రతినిధి) : ఆ నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఆ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటిగా ఉన్న సిరిసిల్లలో గత రెండు రోజులుగా కమిషన్‌ల రాజకీయంతో రోజు రోజు నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్లితే...రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపాలిటిలో శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు మున్సిపాలిటిలో చేస్తున్న పనులకు ఆ కాంట్రాక్టర్లు కౌన్సిలర్లకు గాని, తమకు గాని ఏలాంటి కమీషన్‌లు ఇవ్వడం లేదని బహిరంగంగానే ఆరోపించింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటిలలో కమీషన్‌లు ఇస్తున్న సిరిసిల్లలో మాత్రం కమిషన్‌లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. కౌన్సిలర్లు ఎన్నికల్లో గెలువడానికి వేలాది రూపాయాలను ఖర్చు పెట్టుకున్నారని ఆ ఖర్చుల్లతో కూడా సరిపోయే సంపాదన లేదని వాపోయింది. కాంట్రాక్టర్లు 1 నుండి 3శాతం వరకు క మిషన్‌లు ఇస్తారని మంత్రే చెప్పాడని మీడియా ముందు తెలిపింది. ఈ వీడియో కాస్త శనివారం రాష్ట్రంలో వైరల్‌గా మారింది. దీంతో స్పందించిన ఆ మంత్రి వెంటనే చైర్‌పర్సన్‌ను రాజీనామా చేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఆ మంత్రి ఆదేశాల మేరకు చైర్పన్ శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో మున్సిపల్ మేనేజర్‌తో రాజీనామా పత్రం సమర్పించింది. ఆ పత్రంలో తాను వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని, ఇంత వరకు సహకరించిన మంత్రికి, పాలకవర్గానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపింది. ఇది ఇలా ఉండగా ఆదివారం తాను మాట్లాడిని మీడియా సమావేశంలోని మాటలను గ్రాఫిక్స్ చేశారని చెప్పుకొచ్చింది. అసలు సిరిసిల్ల మున్సిపాలిటిలో ఏమి జరుగుతుందన్న సందేహం ప్రజల్లో నెలకొంది. మున్సిపాలిటికి వచ్చిన నిధులతో వివిధ పనులను చేసేందుకు పలువురు కాంట్రాక్టర్‌లు టెండర్లు వేస్తుంటారు. కాని సిరిసిల్ల మున్సిపాలిటిలో మంత్రికి సంబంధించిన దగ్గరి బందువే మున్సిపాలిటిలోని అన్ని పనులను చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. మంత్రి దగ్గరి బందువు కావడంతో కౌన్సిలర్లకు కమిషన్‌లు ఇవ్వకుండా లక్షలాది రూపాయాలను కూడగడుతున్నారని గత కొన్ని రోజులుగా చర్చ కొనసాగుతుంది. అందులో భాగంగానే ఆ మంత్రి బందువు ఆగడాలను అదుపులోకి తేవడానికే పాలక వర్గం ఈ విధానానికి పాల్పడినట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రే కమీషన్‌లు తీసుకోవాలని ఓ చైర్‌పర్సన్ చెప్పడం సాధ్యం కాకపోయిన ఆ విధంగా ఎందుకు చెప్పిందో ఈ వ్యవహారాన్ని బట్టి అర్థం అవుతుంది. చైర్ పర్సన్ పావని రాజీనామాను ఆమోదిస్తార, ఆమెనె కొనసాగేలా చేస్తారా అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ వ్యవహారంపై అటు అధికార పార్టీ నాయకులు ఇంత వరకు ఎలాంటి ప్రకటనలు చేయక పోవడం పట్ల పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైన అధికార పార్టీకి చెందిన ఓ చైర్‌పర్సన్ రాష్ట్రాన్ని నడిపించే నాయకుడే కమీషన్‌లు తీసుకోమని అన్నాడని వెనుక ఏ రాజకీయ కోణం దాగి ఉందో నాలుగు రోజుల్లో తేట తెల్లం కానుంది.

లంచం తీసుకొమ్మని మంత్రి గారే చెప్పారు

- సంచలన వాఖ్యాలు చేసిన సిరిసిల్ల చైర్‌పర్సన్
- వైరల్‌గా మారిన చైర్‌పర్సన్ వాఖ్యలు

(కరీంనగర్‌-సూర్యప్రతినిధి) : అయితే తనను కాంట్రాక్టర్ల నుంచి లంచం తీసుకొమ్మని ఆదేశించిన ఆ మంత్రి ఎవరన్నది చైర్‌పర్సన్ పావని వెల్లడించక పోయినా ఈ వాఖ్యలు తెలంగాణ మున్సిపల్,

పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్న కేటిఆర్‌ను ఉద్దేశించి చేసినవేనని కాంగ్రెస్, బీజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే అటు మున్సిపల్

చైర్‌పర్సన్ చేసిన వాఖ్యలపైగాని, ఇటు విపక్షాల సంధిస్తున్న విమర్శనాస్త్రాలపైగాని ప్రభుత్వం గాని, టీఆర్ఎస్ పార్టీగాని ఇప్పటి వరకు స్పందించలేదు.

వైరల్‌గా మారిన చైర్‌పర్సన్ వాఖ్యలు..

కాంట్రాక్టర్ల నుంచి తీసుకునే కమిషన్ 1 నుంచి 3శాతం ఉంటుంది. దాన్ని మిగతా కౌన్సిలర్లకు పంపిణి చేయాలి. ఎందుకంటే వారికి అవసరాలు చాలా ఉంటాయి. ఒకవేళ ఈ కమిషన్ తీసుకోక పోతే డబ్బు ఎక్కడినుంచి వస్తుంఇ. ఒక్క సిరిసిల్లలోనే కాదు, రాష్ట్రం మొత్తం ఇలాగే ఉంది. కమీషన్ ముట్టచెప్పక పోతే పనులు జరగవు. అని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని మీడియాతో అన్న మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

విపక్షాల చేతికి కొత్త అస్త్రం..

బహిరంగంగా ఆమె ఇలా వాఖ్యానించి విపక్షాల చేతికి కొత్త అస్త్రం ఇచ్చినట్టు అయింది. అయితే ఈ వాఖ్యలపై ప్రభుత్వం గాని, టిఆర్ఎస్ గాని స్పందించలేదు. సాక్షాత్తు అధికార పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సనే ఇలా అవినీతి గురించి బహిరంగా వాఖ్యలు చేశారంటే, సీఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకొవచ్చని విపక్ష నేతలు వాఖ్యానిస్తున్నారు.

అందుకే లంచావతారం..

అవినీతిపై సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పావని చేసిన వాఖ్యలను విపక్షాల నేతలు తెలివిగా అందిపుచ్చుకున్నారు. కేసిఆర్ తన తనయుడు కేటిఆర్‌ను సీఎం పోస్టులో కూర్చోబెట్టెందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి భారీగా డబ్బు కావాలి కాబట్టే అందులో భాగంగా కాంట్రాక్టర్ల నుంచి లంచాలు తీసుకోమని ప్రోత్సహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

వాఖ్యల అనంతరం రాజీనామా...

మరోవైపు మంత్రిపై వాఖ్యలు చేసిన వెంటనే వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు చైర్‌పర్సన్ పావని ప్రకటించారు.త నకు



కొంతకాలం సహకరించిన మంత్రి కేటిఆర్‌కు, సహచర మున్సిపల్ కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.అయితే ఆమె రాజీనామా వెనుక అధికార పార్టీ నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు విపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.


కృష్ణానదిలో ఏపీ టూరిజం రూ.1.2 కోట్లతో బస్‌బోటు ప్రారంభం


విజయవాడ, సూర్య బ్యూరో : పర్యాటకులు కోరుకున్న సౌకర్యాలను అందచేసేందుకు పర్యాటకపరంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ వి. జయరామిరెడ్డి చెప్పారు. రాజధాని అమరావతికి వచ్చే పర్యాటకులను కనువిందు కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.టి.డి.సి.) ఆధ్వర్యంలో 1.19 కోట్లతో ఇంపోర్టెడ్గ బస్సు బోటుతో పాటుగా, 24.49 లక్షలతో ట్రివుల్ పాంటన్ బోట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఉగాది పర్వదినాన్ని వురస్కరించుకుని ఆదివారం పర్యాటక సంస్థ చైర్మన్ వి. జయరామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షి శుక్లాలు భవానీవురం వున్నమి ఘాట్ వద్ద కృష్ణా నది వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, జెండా ఊపి బోట్లను ప్రారంభించారు. అనంతరం బస్సు బోటులో చైర్మన్ జయరామిరెడ్డి సతీమణితో కలిసి భవానీ ఐలాండ్గలో అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఎ.సి. రెస్టారెంట్‌ను, వృద్ధులు, వి.ఐ.పి.ల కోసం బ్యాటరీ కార్లను కూడా ప్రారంభించి, అందులో ప్రయాణించారు. అనంతరం జయరామిరెడ్డి మాట్లాడుతూ విజయవాడ రాజధాని అయిన సందర్భంగా పర్యాటకుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఎ.పి.టి.డి.సి.ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నూతన సంవత్సరం రోజున ఏ పనిచేసినా మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఉగాది రోజున నూతనంగా రెండు బోట్లను ప్రారంభించామన్నారు. అందులో ముఖ్యమైనది ఎ.సి. బస్సు బోటు అన్నారు. పర్యాటకులను ఆనందం, ఆహ్లాదపరిచేందుకు ఈ బోటును దుబాయ్ నుంచి తెప్పించినట్లు వివరించారు.




90 హార్స్ పవర్ మోటార్, నాలుగు స్ట్రోక్ డబుల్ ఇంజన్‌ను ఏర్పాటు చేశారు. పక్షి ఆకారంలో వున్న ఎ.సి బస్సు బోటుకు చుట్టూ అద్దాలతో తీర్చిదిద్దనట్లు చెప్పారు. పెట్రోల్‌తో నడిచే బస్ బోటులో 36 మంది కూర్చుని నదిలో ప్రయాణించవచ్చన్నారు. ఎ.పి.టి.డి.సి. మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షి శుక్లా మాట్లాడుతూ ఉగాది తెలుగువారికి పెద్ద పండుగ, ముఖ్య పండుగ అన్నారు. ఈ సందర్భంగా ఇంపోర్టెడ్గ వాటర్ బస్ బోటును పర్యాటకుల కోసం అందుబాటులోకి తెచ్చామన్నారు. 11.59 మీ పొడవు, 2.68 మీటర్ల వెడల్పు, గంటలకు 10 కి.మీ. వేగంతో బస్ బోటు నదిలో ప్రయాణిస్తుందన్నారు. సెంట్రల్ ఎయిర్ కండిషన్ సదుపాయం వుందన్నారు. ఎక్కడ నుంచి ఎక్కడ వరకూ ప్రయాణిస్తుంది, ధర నిర్ణయిస్తామన్నారు. ఎ.పి.టి.డి.సి. ఆధ్వర్యంలో బరంపార్కు, వున్నమి, భవానీ ఐలాండ్గను ఎంతో అభివృద్ధి పరచామని చెప్పారు. అంతేగాక భవానీ ఐలాండ్గకు వచ్చేవారికి మంచి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే నేపథ్యంలో రూ. 35 లక్షలతో ఎ.సి రెస్టాంట్‌ను ఆధునీకరించినట్లు వివరించారు. పర్యాటకులు ఆనందంగా, ఆహ్లాదంగా గడిపేందుకు ఎ.సి. బస్ బోటును అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఉగాది సందర్భంగా కళారత్న బిరుదు పొందిన వెంకటరామశర్మ శిష్యబృందంచే కూచిపూడి, భరతనాట్యంతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.డి.సి. జనరల్ మేనేజర్ సుదర్శనరావు, బరంపార్కు, భవానీ ఐలాండ్గ మేనేజర్లు శ్రీనివాసరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విళంబి రైతు నామ సంవత్సరం







సూర్యాపేట, మేజర్‌న్యూస్: విళంబినామ సంవత్సరం రైతునామ సంవత్సరమని రాష్ట్ర విద్యుత్, ఎస్సీఅభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బోడ్రాయి బజార్ గల రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచాంగ శ్రవణంలోపాల్గొని తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీవిళంబినామ సంవత్సరంలోగ్రహస్థితి సమస్యలు రావచ్చునని, వాటిని నివారించుకొవచ్చునని అర్చకులు తెలిపారని, అయినను ఈసంవత్సరం అభివృద్ధి పదంలో పయణించుందని అన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని ఈఆర్థిక బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక నిధులు కెటాయించారని చెప్పారు. ఈసంవత్సరం రైతులు పంటలు పండించాడానికి అప్పులకొరకు ఎదురుచూడకుండా ప్రభుత్వమే ఎకరాలకు రూ. 8వేలు చోప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో ఏరాష్ట్రంలో రైతులకు ఇంతపెద్ద ఎత్తున బడ్జెట్‌లో నిధులు కెటాయించలేదన్నారు.

త్వరలో పట్టణంలో బోడ్రాయి ప్రతిష్ట, రోడ్ల వెడల్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 66వ పంచాంగ శ్రవణకార్యక్రమాన్ని శంకరమూర్తి శర్మ వినిపించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనువాస్‌గౌడ్, నాయకులు కట్కూరి గన్నారెడ్డి, మారిపెద్ది శ్రీనువాస్‌గౌడ్, గండూరి రమేష్, గండూరిప్రకాష్, మొరిశెట్టి శ్రీనువాస్, ఉప్పల ఆనంద్, జ్యోతికరుణాకర్, రాచర్ల వెంకటేశ్వర రావు, నకిరెకంటి రాజశేఖర్, సోమా అశోక్, దరూరి సింగరచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో...

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వేణుగోపాలచార్యులు, డిఎస్పీ శర్మ, మొరిశెట్టి శ్రీనివాస్, గన్నారెడ్డి, నిమ్మల శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, గజ్జల రవీందర్, ఎస్వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య జిల్లా కార్యాలయంలో..

శ్రీవిళంబినామ సంవత్సరం పంచాంగం పుస్తకం ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా సూర్యా కార్యాలయంలో శ్రీవిళంబినామ సంవత్సరం పంచాంగం పుస్తకంను సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా మేనేజర్ కె. సుధీర్, బ్యూరో దోసపాటి సత్యనారాయణ, జిల్లా స్టాఫర్ పాల్వాయి జానయ్యలు ఆదివారం కూరగాయ మార్కెట్‌లో గల జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం శ్రీవిళంబినామ సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విలేకర్లు బచ్చు పురుషోత్తం, కనుకు ర వి, కట్ల సైదులు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కుడకుడలో...

చివ్వెంల మండలపరిధిలోని కుడకుడ గ్రామంలో ఉగాది పర్వదిన్ని పురస్కరించుకొని షడ్రుచులతో ఉగాది పచ్చడి ని తయారు చేసుకొని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, కట్ల సైదులుగౌడ్, కిరణ్, తరణ్, వరణ్ తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం డైరీ సీఎం అవిష్కరణ



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పర్వదినాన, తమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉగాది వురస్కారాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం డైరీ 201819 సంవత్సరవు అవిష్కరణ జరిగింది. విద్య, ఉపాధ్యాయ, వైద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక, సామాజిక సేవాపరంగా ప్రాథమిక పాఠశాల అవార్డు గ్రహీతల నుండి విశ్వవిద్యాలయ అవార్డు గ్రహీతల వరకు సేవా భావంతో ఈ సంఘం ఏర్పడి అనేక సేవా కార్యక్రమాలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించుట అభినందనీయమని, ఉత్తమ గురువులు విద్యార్థులో ఉత్తమ గుణాలను పెంపొందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డుల సంఘం బి.టి.ఎ.ఎ.ఎ.పి ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రుక్మాంగదరెడ్డి, జి.శ్రీనివాసరావులు, రాష్ట్ర గౌరవసలహాదారు కొల్లి నాగేశ్వరరావు, మన్నెం ఆంజనేయులు, స్టేట్ ఆకాడమిక్ ఆడ్వైజర్ ఐ.రంగారావు, కాటూరు నాగేశ్వరరావు, పి. భాస్కరరావు, ఎస్ సుబ్బారెడ్డి, ఎస్ ఆశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉగాదినాడు సంకల్పం తీసుకోవాలి

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



విజయవాడ, సూర్య బ్యూరో : భారతీయ జనతా పార్టీకి విజయం చేకూర్చేలా కార్యకర్తలంతా ఈ ఉగాది పర్వదినం నాడు సంకల్పం తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలువునిచ్చారు. రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఉగాది వేడుకలు నిర్వహించిన అనంతరం సోము వీర్రాజు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అభివృద్ధి నినాదంతో ముందుకుసాగుతూ దేశాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మెరుగైన జీవనప్రమాణాలు అందిస్తోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు అరాచకశక్తులు కలసి వ్యూహాన్ని పన్నుతున్నాయని, వాటిపై విజయం సాధిస్తామని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం నేటి వరకు ఏ ప్రభుత్వం చేయని రీతిలో కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. కాని రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను సహించలేని పార్టీలు, వ్యక్తులు అభాండాలు వేసి అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రాష్ట్రంలో పార్టీని మరింతగా బలోపేతం చేయాల్సిందిగా కార్యకర్తలకు పిలువునిచ్చారు. అనంతరం పంచాంగకర్త తోలేటి వీరభద్రశర్మ పంచాంగాన్ని చదివి వినిపించారు. ప్రధాని నరేంద్రమోదీ సంకల్పబలంతో కేంద్రప్రభుత్వం ఈ ఏడాది మరింత బలపడుతుందన్నారు. చివరగా ప్రసాద వితరణ జరిగింది. పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి జి.ఆర్.రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జమ్ముల శ్యాంకిషోర్, నాయకులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, కార్యాలయం కార్యదర్శి పి.శ్రీనివాసరావు, పార్టీ, అనుబంధ విభాగాల నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ధ్వంసంపై సి.పి.ఐ. ఖండన


విజయవాడ, సూర్య బ్యూరో : ప్రజానీకానికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ సి.పి.ఐ, ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యాన బుడమేరు వంతెన వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా అనుచరులు ధ్వంసం చేయడాన్ని సి.పి.ఐ 53వ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె.సుభాని, ఎఐవైఎఫ్ నగర నాయకులు చీకటి సైదారావు నేడొక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే బొండా ఉమా అవినీతి, కబ్జా దందాలను మా పార్టీ నగర కార్యదర్శి దోనేవూడి శంకర్ ఎండగడుతున్నారన్న అక్కసుతో రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక ఇటువంటి చౌకబారు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. నిన్న సింగ్‌నగర్‌లో విపక్ష పార్టీల జెండా దిమ్మల తొలగింపు, నేడు ఫ్లెక్సీల ధ్వంసం వారి అరాచకాలకు నిదర్శనమన్నారు. కమ్యూనిస్టు పార్టీని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే అది వారి అవివేకమేనని, ఎమ్మెల్యే అనుచరులు ఎన్ని దురాగతాలకు పాల్పడినా వారి అవినీతి పై కమ్యూనిస్టు పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే అనుచరుల ఆగడాల పై అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అనాథలకు ఆపన్న హస్తం



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు వారి పండుగ ఉగాది పర్వదినాన్ని వురస్కరించుకొని ఏ దిక్కులేని అనాథలకు ఆపన్న హస్తం అందించి వారి ఆకలి కొంతైనా తీర్చేందుకు బొబ్బిలి తాండ్రపాపారాయుడు, రేచర్ల బ్రహ్మ నాయుడు ట్రస్ట్ తన మానవత్వాన్ని చాటుకుంది. రైల్వేస్టేషన్ ఎదురుగా ఏ ఆధారంలేక ఎండనక, వాననక వుట్‌పాత్‌లపై నివాసం ఉండే వారికోసం ఆదివారం మధ్యాహ్నం దాదావు వందమందికి ఉచిత భోజనం అందించటం జరిగింది. అదేవిధంగా ప్రతి నెలా రెండో శనివారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ మడిచర్ల వెంకటేశ్వరరావు, సభ్యులు పంట దుర్గా వరప్రసాద్, సప్పా శ్రీనివాసరావు, రంభ ఆంజనేయులు, బంకురు రంగారావులు తెలియజేశారు.

'ప్రజారక్షణే ధ్యేయంగా రోడ్ల విస్తరణ జరగాలి'



సూర్యాపేటటౌన్,మేజర్ న్యూస్: సూర్యాపేటలో చేపట్టబోయే రోడ్ల వెడల్పు ప్రజారక్షణేధ్యేయంగా జరగాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాకేంద్రంలో పెరుగుచున్న ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్ల విస్తరణ జరగడం శుభపరిణామం అని రోడ్ల వెడల్పు పూర్తిగా రాజ్యాంగ బద్దంగా, పారదర్శకంగా జరగాలని అన్నారు. నష్టపోయే ఇంటి యాజమానులకు నోటీసులు ఇచ్చి, అందుకు తగిన నష్టపరిహారం ఇచ్చి ఇబ్బందులు తలెత్తకుండా, అదేవిధంగా ఏయజమానికి కూడ కోర్టుకు వె ళ్లి ఆపకుండా తగిన జాగ్రత్తలు మున్సిపాలిటి అధికారులు తీసుకోవాలన్నారు. అఖిలపక్షనాయకుల సమావేశం ఏర్పాటుచేసి విధివిధానాలు ప్రభుత్వ ఉత్తర్వులు చూపించి పకడ్బందీగా రోడ్ల విస్తరణ చేపట్టాలన్నారు. ఈసమావేశంలో కోల సైదులు, ధరావతు వెంకన్న, సైదానాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో 10,351 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ

ప్రభుత్వానికి పాఠశాల విద్యా శాఖ నివేదిక

అమరావతి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయుల ఖాళీల వివరాల జాబితాను పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి సమర్పించింది. మార్చి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీల వివరాలను అధికారులు సేకరించి ఈ నివేదికను రూపొందించారు. ప్రస్తుతం సుమారు 10,351 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. హేతుబద్ధీకరణతో ఖాళీలు ఏర్పడిన 5,512 ఎస్జీటీ పోస్టులను పాఠశాల సహాయకులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులుగా మార్చేందుకు సంబంధించి మరో ప్రతిపాదన కూడా సమర్పించారు. జిల్లాకు ఇద్దరు విద్యాధికారులను నియమించే అంశంపైనా చర్చలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం సర్వశిక్షా అభియాన్ తరఫున ఉన్న పీఓ పోస్టులను ప్రాథమిక పాఠశాలల డీవోలుగా, ప్రస్తుతం ఉన్న డీఈవో పోస్టును ఉన్నత పాఠశాలల డీఈవోగా మార్పు చేయాలని భావిస్తున్నారు. మరో ప్రతిపాదన ప్రకారం ఒక జిల్లా విద్యాధికారి పరిపాలన, మరో అధికారి అకడమిక్ వ్యవహారాలు చూసేలా ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే దానిపై ఆలోచిస్తున్నారు. జిల్లాకు ఇద్దరు డీఈవోలను ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాకు ఒక ప్రాంతీయ సంయుక్త అధికారులను(ఆర్‌జేడీ) ఏర్పాటు చేస్తే పాఠశాల పర్యవేక్షణ బాగుంటుందని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష పూర్తయినందున ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయ పోస్టులకు అనుమతి వస్తే నియామక పరీక్ష నిర్వహణ ప్రక్రియను ఏపీపీఎస్సీ చేపట్టనుంది.



కేంద్రంతో టీడీపీ...ఢీ అంటే ఢీ


- మోడీ సర్కారుపై తెలుగుదేశం అవిశ్వాసం
- ఇటు సమైక్య ప్రతిపక్షం...అటు నరేంద్ర వ్యూహం
- దేశ రాజధానిలో వేడెక్కిన రాజకీయం
- చేతులు కలిపిన ప్రధాన ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్రంతో తెలుగుదేశం పార్టీ ఢీ కొనేందుకు సిద్ధమైంది. అవిశ్వాసంపై అదే స్థాయిలో భారతీయ జనతాపార్టీ కూడా ఎదుర్కొనేందుకు సన్నద్ధమైంది. అన్నీ నేనే. అంతా నేనే అని సాగుతున్న మోడీ సర్కారుకు మొదటి కుదుపు. జాతీయ రాజకీయాల్లోనే కీలక మలుపు. మోడీకి వ్యతిరేకంగా టీడీపీ రంగంలోకి దిగింది. మొత్తం విపక్షంలోనే కదలిక వచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవిశ్వాసం రుచి చూడక తప్పని పరిస్థితి వచ్చింది. ఒకవైపు అవిశ్వాసం అంటూనే వైసీపీ మరోవైపు పీఎంవోతో రాయబేరాలు సాగిస్తోందంటూ టీడీపీ హఠాత్తుగా కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ఎన్డీయేకు కటీఫ్ చెప్పి తానే సొంతంగా అవిశ్వాసం ప్రకటించింది. ఇది జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. మోదీ అంటే మండిపడుతున్న అనేక పార్టీలు తెలుగుదేశానికి మద్దతు ప్రకటించాయి. అవిశ్వాసానికి సై అంటే సై అన్నాయి. ప్రభుత్వం ఇరుకున పడే పరిస్థితి ఎదురైంది. నాటకీయ పరిణామాల మధ్య, సభ ఆర్డర్‌లో లేదంటూ స్పీకర్ తీర్మానాన్ని పక్కనబెట్టారు. శుక్రవారం సభ ప్రారంభంకాగానే ప్రమాణ స్వీకారాలు, నివాళులు పూర్తి చేశారు. ఆ వెంటనే టీడీపీ, వైసీపీ, టీఆర్ఎస్, అన్నా డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడీ ఎంపీలు ఆందోళన మొదలుపెట్టారు. అది మొదలైన అర నిమిషంలోనే స్పీకర్ సభను వాయిదా వేశారు. తిరిగి 12 గంటలకు ప్రారంభమైన తర్వాత స్పీకర్ అవిశ్వాస తీర్మానాన్ని చదివి వినిపించారు. టీడీపీ నేత తోట నరసింహం, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఇచ్చిన నోటీసుల గురించి సభకు తెలిపారు. కేంద్ర మంత్రి మండలిపై తమకు విశ్వాసం లేదని నోటీసులు అందాయి. ఈ విషయం సభకు తెలియజేయడం నా బాధ్యత. హౌస్ ఆర్డర్‌లో ఉంటే దీనికి మద్దతుగా వారి స్థానాల్లో నిలబడే 50 మంది సభ్యులను లెక్కిస్తాను. తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోవాలా వద్దా అనేది నిర్ణయిస్తానని రూలింగ్ ఇచ్చారు. అప్పటికి అన్ని పార్టీల సభ్యులు తమ తమ స్థానాల్లోనే ఉన్నారు. వెంటనే టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీ, వామపక్షాల ఎంపీలూ నిల్చుని అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు. యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కూడా నిల్చున్నారు. అవిశ్వాసానికి అండగా నిలిచే వారి సంఖ్య వంద దాటింది. ఈ విషయం స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. అంటే తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఆసమయంలో, అన్నాడీఎంకే, టీఆర్ఎస్ ఎంపీలు మాత్రమే వెల్‌లో ఆందోళన చేస్తున్నారు. దాంతో, సభ సవ్యంగా (ఆర్డర్) ఉంటేనే తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకుని మద్దతుగా ఉన్నవారిని లెక్కిస్తానని స్పీకర్ చెప్పారు. వెల్‌లో ఉన్న సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అయినా వారు పట్టించుకోలేదు. దాంతో, అవిశ్వాస తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పీకర్ ప్రకటించారు. అయితే అవసరమైన వారి కంటే ఎక్కువమంది మద్దతు ఉందని, పరిగణనలోకి తీసుకోవాలని టీడీపీ, తృణమూల్, కాంగ్రెస్ సభ్యులు స్పీకర్‌కు చెప్పేందుకు ప్రయత్నించారు. వాటిని ఆమె పట్టించుకోకుండా సభను సోమవారానికి వాయిదా వేశారు. ఆ వెంటనే టీడీపీ మరోమారు అవిశ్వాసం నోటీసు ఇచ్చింది. దీన్ని సోమవారం సభ ముందుకు తేవాల్సి ఉంది.

వెల్లువలా జాతీయపార్టీల మద్దతు...

ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ముందుకొచ్చిన చంద్రబాబుకు సంఘీభావం వెల్లువెత్తింది. ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు శుక్రవారం చంద్రబాబు ప్రకటించిన వెంటనే పలువురు జాతీయ నేతలు ఆయనకు ఫోన్లు చేశారు. చంద్రబాబు గతంలో జాతీయ స్థాయిలో ఫ్రంట్లకు కన్వీనర్‌గా కూడా వ్యవహరించి ఉండడంతో ఢిల్లీలో మరింత క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తున్నామంటూ కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు, సమాజ్‌వాదీ, డీఎంకే, జేడీఎస్, శివసేన, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు మద్దతు పలికాయి. సమాజ్‌వాదీ అధినేత ములాయం సింగ్ యాదవ్ ఫోన్ చేసి అవిశ్వాస తీర్మానానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ శుక్రవారం టీడీపీ ప్రముఖుడికి ఒకరికి ఫోన్ చేశారు. చంద్రబాబు క్రియాశీల పాత్ర తీసుకుంటే బీజేపీకి వ్యతిరేకంగా బలమైన ఫ్రంట్ నిర్మాణానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఎన్డీయే నుంచి వైదొలగాలన్న టీడీపీ నిర్ణయాన్ని స్వాగతించారు. ఇక, ఏపీకి ప్రత్యేక హోదాపై ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం క్షమించరాని విషయమని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. టీడీపీ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తున్నట్లు ట్విటర్‌లో తెలిపారు. అలాగే, సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా టీడీపీ పెట్టే అవిశ్వాస తీర్మానానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తామని ప్రకటించారు. టీడీపీ రాంరాం నేపథ్యంలో జాతీయ రాజకీయాల్లో పెనుమార్పులు తథ్యమని జేడీఎస్ అధినేత దేవెగౌడ చెప్పారు. ఇక, టీడీపీ అవిశ్వాసం తమిళనాట పతాక శీర్షికలకు ఎక్కింది. మోదీని ఢీకొట్టిన ఆదర్శ నేతగా బాబును డీఎంకే నేత స్టాలిన్ అభివర్ణించారు. టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని అన్నాడీఎంకేను కూడా డిమాండ్ చేశారు. కాగా, టీడీపీ పెట్టే అవిశ్వాసానికి ఏయే పార్టీలు మద్దతు ఇస్తాయో చూడాలని కేంద్ర మంత్రి నక్వీ వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు పార్లమెంటులో ఇలాంటి రిహార్సల్స్ ఆనవాయితీ అయిపోయాయని ఎద్దేవా చేశారు. కాగా, టీడీపీ ప్రవేశపెట్టే అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్నట్లు అన్నాడీఎంకే అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. అంతలోనే ఆ పార్టీలో ముసలం బయల్దేరింది. సాయంత్రానికి ఏకంగా అధికార ప్రతినిధినే తొలగించారు. దాంతో, మోదీ జోక్యంతోనే తనను తొలగించారని, పళనిస్వామి, పన్నీరు సెల్వం బండారం బయట పెడతానని బహిష్కృత నేత స్పష్టం చేశారు.




మరో 4 మేజర్ ఆర్టీరియల్ రోడ్లకు టెండర్లు



అమరావతి, సూర్య ప్రతినిధి : రాజధాని నగరంలో నిర్మించనున్న మరో నాలుగుమేజర్ ఆర్టీరియల్ రోడ్లకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) ప్రాతిపదికన మొత్తం రూ.1393.04 కోట్ల అంచనా వ్యయంతో ప్యాకేజీ నెంబర్లు 17, 18ల్లో భాగంగా ఈ రహదారులను నిర్మించనున్నారు. కేవలం రోడ్లనే కాకుండా వాటి వెంబడి సకల మౌలిక వసతులను కూడా కల్పించనున్నారు. 17వ ప్యాకేజీలో ఎన్-6, ఈ-13 రోడ్లుండగా వాటి నిర్మాణానికి రూ. 684.65 కోట్లు అవసరమని అంచనా వేశారు. 18వ ప్యాకేజీలో ఎన్-13, ఈ-5 రహదారులుండగా, వాటి నిర్మాణానికి రూ.708.39 కోట్లతో అంచనాలు రూపొందించారు. టెండర్ల స్వీకరణకు ఏడీసీ వచ్చే నెల 9వ తేదీ వరకూ గడువునిచ్చింది. ఈ టెండర్లను దక్కించుకున్న నిర్మాణ కంపెనీలు పరిశోధన జరిపి, సవివర డిజైన్లను రూపొందించుకోవడంతోపాటు ఆయా రహదారులను, వాటి పక్కన స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టార్ట్ వాటర్ డ్రెయిన్లు, నీటిసరఫరా నెట్‌వర్క్, సీవరేజ్ నెట్‌వర్క్, యుటిలిటీ డక్ట్‌లు, రీయూజ్ వాటర్‌లైన్, నడక, సైక్లింగ్ ట్రాక్‌లు, అవెన్యూ ప్లాంటేషన్, వీధి దీపాలు ఇత్యాదివి)ను నిర్మించాల్సి ఉంటుంది. ఆయా ప్యాకేజీల్లోని ఎలివేటెడ్ కారిడార్లను ఈ టెండర్ల నుంచి మినహాయించారు. వాటి నిర్మాణానికి విడిగా టెండర్లను పిలుస్తారు.

జగన్, పవన్, బీజేపీ నేతలు దద్దమ్మలు

టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న



విజయవాడ, సూర్య ప్రతినిధి : జగన్, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలపై ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. జగన్‌తో చేతులు కలిపి బీజేపీ నాటకాలాడుతోందని నిప్పులు చెరిగారు. జగన్, పవన్, బీజేపీ నేతలు చంద్రబాబును ఎదుర్కోలేని దద్దమ్మలు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము అవిశ్వాసం ఇచ్చిన గంటలోనే 10 పార్టీలు మద్దతు తెలిపాయని, దీన్నిబట్టే చంద్రబాబు సత్తా ఏంటో అర్థమవుతోందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. సీబీఐని ఊరకుక్కలతో పోల్చినందుకు భూమన క్షమాపణ చెప్పాలని బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు. అవినీతికి బొత్స సత్యనారాయణ కేరాఫ్ అడ్రస్ అని ఆరోపించారు.

తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



హైదరాబాద్,సూర్యబ్యూరో: హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు ఐక్యంగా ఉండి చక్కటి భవిష్యత్ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఉగాది పంచాంగానికి చాలా ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఉగాది అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది ఉగాది షడ్రుడని ఆయన వ్యాఖ్యానించారు. తీపీ,పులుపు,వగరు,చేదు,ఉప్పు,కారం ఈషడ్రుచుల కలయికే ఉగాదని బాలకృష్ణ అభివర్ణించారు.

ఘనంగా శ్రీవిళంబి నామ సంవత్సర ఉగాది వేడుకలు

- కొత్త తెలుగు సంవత్సరంలో జిల్లా ప్రజలకు మంచి జరుగుతుంది: మంత్రి జగదీష్‌రెడ్డి
- ప్రభుత్వ పథకాలు 100శాతం ప్రజలకు చేరువ
- తీయ్యనైన తెలుగు-తెలంగాణ వెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి




సూర్యాపేటప్రతినిధి,మేజర్‌న్యూస్: కొత్త తెలుగు సంవత్సరంలో జిల్లా ప్రజలకు మంచి జరగాలని రాష్ట్ర విద్యుత్ మరియు ఎస్సికులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి ఆకాక్షించారు. ఆదివారం మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలుగు నూతన సంవత్సరం విళంబినామ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి జగదీష్‌రెడ్డి కుటుంబ సభ్యులను అర్చకులు, వేద పండితులు, ఘనాపండితులు ఆశీర్వచనం చేశారు. షడ్రుచులతో ఉగాది పచ్చడి ని స్వయంగా మంత్రి జగదీష్‌రెడ్డి తయారు చేసి అందించారు. అనంతరం బాషా సంస్కృతికశాఖ చే ముంద్రించిన తీయ్యనైన తెలుగు-తెలంగాణ వెలుగు పుస్తకవిష్కర ణ చేశారు. అధికారులు, అనాధికారులు, నాయకులు, ఇతరులు మంత్రి జగదీష్‌రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవితంలో మంచి చెడులను బారిస్తూ ముందుకు సాగాలని అన్నారు. తెలుగు వారికి ఉగాది గొప్ప పండగ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. విళంబినామ సంవత్సరంలో ప్రజలకు అంతా మంచే జరగాలని అభిలాశించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టబోతున్న పథకాలు ఈసంవత్సరం 100శాతం ప్రజలకు చేరువ అయ్యి విజయవంతం అవుతాయని ఆకాంక్షించారు. ప్రభుత్వం ముద్రించిన తీయనైన తెలుగు-తెలంగాణ వెలుగు ప్రతిని ప్రజలు కచ్చితంగా చదవాలని, సమాజిక విలువలు, సంబంధాలు, ప్రకృతిక, చారిత్రక అంశాలతో ముడిపడిన పండుగ, పబ్బులతో కూడిన అంశాలతో రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి, జిల్లా పౌర సమాచారశాఖ సహాయ సంచాలకులు జి. ప్రసాద్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్, మార్కెట్ క మిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌డివో ఎస్. మోహన్‌రావు, తహశీల్దార్ మహమద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 160కి మించి రావు

టీడీపీ ఎంపీ సీఎం రమేష్



హైదరాబాద్,సూర్యబ్యూరో: వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 150 నుంచి 160 కి మించి స్థానాలురావని టీడీపీ ఎంపీ సీఎం రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా అదేనని ఆయన చెప్పారు. మిగిలిన అన్ని పార్టీల్లో కెల్లా సీఎం చంద్రబాబు ఒక్కరే సమర్ధడన్నారు. చంద్రబాబును ఇబ్బందులు పెట్టాలంటే రాష్ట్రానికి ఏమీ చేయకూడదనేదే బీజేపీ ఉద్దేశమని తెలిపారు. ఏపీలోని ప్రతి పక్ష పార్టీలతో ఎలాగైనా సరే చంద్రబాబుని టెన్షన పెట్టించాలని బీజేపీ చూస్తోందన్నారు. ఎంతటికైనా తెగించేందుకు రెడీ అయిపోయిందని చెప్పారు. ఇటాంటి ఎత్తులన్నీ సీఎం చంద్రబాబు చిన్నప్పటి నుంచి చాలా చూశారని రమేష్ తెలిపారు.


అవిశ్వాసం రానిస్తారా ? దాటేస్తారా ?

- అవిశ్వాసంపై సభలో ఏం జరగనుంది
- పార్టీ నేతల్లో హై టెన్షన్
- 50 మందికి పైగా మద్దతిస్తే చేపట్టాల్సిందే



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజకీయ నేతలందరిలో హైటెన్షన్ నెలకొంది. సోమవారం లోక్‌సభలో ఏం జరగనుంది? అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తుందా? పరిస్థితి ఓటింగ్ దాకా వెళుతుందా? అదే జరిగితే ఎవరు ఎటువైపు? ఈ ప్రశ్నలన్నీ వారిలో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై తొలుత వైసీపీ అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చినప్పటికీ టీడీపీ రంగంలోకి దిగిన తర్వాతే వేడి మొదలైంది. దీనిపై చర్చ చేపట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు అవసరం కాగా ఆ సంఖ్య ఎప్పుడో దాటింది. దీనిపై ఓటింగ్ కూడా జరిగేలా పట్టుపట్టాలని ఎంపీలను చంద్రబాబు ఆదేశించారు. అయితే అసలు అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ స్పీకర్ చర్చకు అనుమతిస్తారా? ఈ విషయంలో బీజేపీ వ్యూహమేంటన్న దానిపై చర్చ జరుగుతోంది. సభలో సవ్యమైన పరిస్థితులు లేవంటూ శుక్రవారం ఈ నోటీసులను పరిగణనలోకి తీసుకోలేదు. మరి సోమవారం ఏం జరుగుతుందనేదే ఇప్పుడు ప్రశ్న. రూల్ 198 ప్రకారం సభాపతి తనకు అందిన అవిశ్వాస నోటీసును సభలో విధిగా చదవాలి. తీర్మానానికి మద్దతిస్తున్న వారిని తమ స్థానాల్లోనే లేచి నిలబడాలని చెప్పాలి. కనీసం 50మంది సభ్యులు లేచి మద్దతిస్తే ఆ అవిశ్వాస తీర్మానాన్ని అంగీకరించాల్సిందే. దానిపై 10 రోజుల్లోపు చర్చకు సమయం కేటాయించి, ఓటింగ్ జరపాలి. అయితే ఇక్కడే చిన్న మతలబు కూడా ఉంది. సభ సజావుగా జరుగుతున్నప్పుడే అవిశ్వాసాన్ని తీసుకుంటామని సభాపతి చెప్పవచ్చు. అవిశ్వాసానికి మద్దతుగా ఉన్నవారిని లేచి నిలబడమని అన్నప్పుడు మద్దతిచ్చే వారితో పాటు గొడవ చేసేవారు కూడా లేచి నిలబడి గందరగోళం సృష్టిస్తే ఎవరు దేనికోసం లేచారో తెలియదు. ఈ పరిస్థితిని కారణంగా చూపించి, నోటీసునే పరిగణనలోకి తీసుకోకుండా వదిలేయవచ్చు. శుక్రవారం సభలో అదే జరిగింది. కేంద్రం ఏదో ఒక అంశాన్ని లేవ నెత్తించి గందరగోళం సృష్టించే వ్యూహాన్ని కూడా అమలుచేయవచ్చని టీడీపీ ఎంపీలు అభిప్రాయపడుతున్నారు.

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ స్కెచ్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడం కోసం జాతీయ స్థాయిలో రాజకీయ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని ప్రకటించిన ... తన భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. దేశ వ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, సంస్థలు, ప్రముఖులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారంనాడు కోల్‌కత్తాకు సీఎం వెళ్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో భేటీ కానున్నారు. ఈ భేటీలో దేశంలో కాంగ్రెస్, బీజేపేతర పార్టీలను ఎదుర్కొనేందుకు మూడో ఫ్రంట్ ఏర్పాటు అంశంపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి ఏర్పాటుకు కదనరంగంలో దూకుతున్నారు. థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుకు నాయకత్వం వహిస్తానని ఇప్పటికే ప్రకటించిన కేసీఆర్ ఆదిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ వర్గాలు, సంఘాలు, ప్రముఖులతో భేటీలు నిర్వహించడానికి తన రాజకీయ వ్యూహాన్ని రూపొందించారు. త్వరలోనే హైదరాబాద్, ఢిల్లీతో పాటు ముంబై, చెన్నై, బెంగుళూరు లాంటి నగరాల్లో సమావేశాలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. వివిధ వర్గాల ప్రతినిధులతో వరుస సమావేశాల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆయా వర్గాలను సంప్రదించడానికి, సమన్వయం చేయడానికి ప్రత్యేకంగా సమన్వయకర్తలను కూడా ముఖ్యమంత్రి నియమించినట్టు గులాబీ లీడర్లు చెప్పుకుంటున్నారు. మొత్తానికి కేసీఆర్ తన ఢిల్లీ కలలను సాకారం చేసుకునేందుకు వేగంగా అడుగులు వేస్తున్నట్టు స్పష్టం అవుతోంది. దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి జాతీయ రాజకీయాల్లోకి ఘనంగా అడుగు పెట్టడానికి కేసీఆర్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.

దుర్గగుడిపై చైత్ర వసంత నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ, సూర్య బ్యూరో : విళంబి నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆదివారం నుంచి దుర్గగుడిపై చైత్ర వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉగాది సందర్భంగా 18వ తేదీ వేకువజాము నుంచి కనకదుర్గమ్మకు స్నపన నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి దర్శనానికి అనుమతిస్తారు. 26వ తేదీ వరకు సుగంధ పరిమళ పుష్పాలతో అమ్మను అర్చిస్తారు. ఈ పూజలో పాల్గొనే భక్తులు రూ.2,500 రుసుం చెల్లించాలి. 24వ తేదీ క్షేత్ర పాలకుడు అంజనేయస్వామికి ఆకుపూజ జరుగుతుంది. 25వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణం నిర్వహిస్తారు. 26వ తేదీ పూర్ణాహుతితో వసంత నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి. ఉగాది సందర్భంగా ఆదివారం అంతరాలయంలో జరిగే ఆర్జిత సేవలను రద్దు చేశారు. ఉదయం 10.30 నుంచి తంగిరాల వెంకటకష్ణ పూర్ణప్రసాద్ సిద్ధాంతి పంచాంగ పఠనం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు వెండి రథంపై ఉత్సవమూర్తుల నగరోత్సవం జరుగుతుంది. 19వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మూలమంత్ర హవనాలు, రుద్ర హోమం, శాంతి హోమం నిర్వహిస్తారు. రోజూ ఉదయం 8.30 నుంచి ఉదయం 11.30 గంటల వరకు అమ్మవారికి పుష్పార్చన జరుగుతుంది. మల్లెలు, మరువం, దవనం, సంపెంగలు, కనకాంబరాలు, కలువలు, తామరలు, జిల్లేడు పూలు, జిల్లేడు పత్రాలు, కాగడాలు, మల్లెలు, గులాబీలు వంటి పూలతో అమ్మవారిని అర్చిస్తారు.







ఈ-వేలానికి దుర్గమ్మ వెండి కానుకలు...

దుర్గమ్మకు భక్తులు సమర్పించిన వెండి వస్తువులను కరిగించి బ్యాంకులో బాండ్ల రూపేణా ఉంచిన వెండి కడ్డీలను ఈ-వేలం ద్వారా విక్రయించేందుకు నిర్ణయించారు. వెండి కడ్డీలు కరూర్ వైశ్యాబ్యాంక్, ఐడీబీఐ లాకర్లలో డిపాజిట్ అయి ఉన్నాయి. కిందటేడాది మే 31 వతేదీన అన్ని దేవాలయాలలోని వెండిని విక్రయించి వచ్చిన డబ్బుతో బంగారు బిస్కెట్లను కొనుగోలు చేసి వాటిని తిరిగి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేశారు. దాని ద్వారా వచ్చే వడ్డీతో ఆలయాల అభివద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని రాష్ట్ర దేవదాయశాఖ (రెవెన్యూ) ఆదేశించింది. ఈమేరకు జీవో విడుదల చేసింది. జూలై నెలలో దేవదాయ కమిషనర్ కూడా అన్ని ఆలయాలకు చెందిన వెండి కడ్డీలను విక్రయించాలని శాఖాపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

రాజధాని ప్రాంతంలో పవన్ పర్యటన



వెలగపూడి, సూర్య ప్రతినిధి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం ఏపీ రాజధాని ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని తుళ్లూరు మండల పరిధిలోఉన్న ఉద్దండరాయుని పాలెం, లింగాయపాలెం లంక భూములను పరిశీలించారు. అనంతరం ఉద్దండరాయుని పాలెంలోని ఎస్సీకాలనీలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు పండితులు పంచాంగం చదివి వినిపించారు. ప్రస్తుత పాలకులు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటారనీ, అవి జనసేనకు అనుకూలంగా మారతాయని పండితులు జోస్యం చెప్పారు. మంత్రుల మధ్య వైరం ఏర్పడటం వల్ల పాలన కుంటుపడుతుందన్నారు.



కనుల విందుగా 'గుడిపడ్వా'

మహారాష్ట్రలో కొత్త వత్సర వేడుకలు

మన తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఉగాది సంబరాలు జరుపుకున్నట్లే అదే రోజున మహారాష్ట్రలో 'గుడిపడ్వా' పేరుతో కొత్త సంవత్సరాది వేడుకలను ఆనందోత్సాహలతో జరుపుకుంటున్నారు. 'గుడిపడ్వా' సందర్భంగా మహిళలు ఆడిపాడి సందడి చేస్తున్నారు. ఇది వసంత కాలం ఆరంభం తమ జీవితాలలో వెలుగులు నింపేందుకు వస్తుందని నమ్ముతూ మహారాష్ట్ర మరియు కొంకణ్ ప్రాంతాల్లో పంటల పండుగగా కూడా గుడి పడ్వాను అత్యంతపవిత్రమైన దినంగా పరిగణిస్తారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోవటమే కాదు వారి ఇళ్లను అలంకరించడం ద్వారా రోజును జరుపుకుంటారు ఈ సందర్భంగా వేసే రంగురంగుల రంగోలీలు కనువిందు చేస్తాయి. ఇక వెండి లేదా రాగి పాత్రలను కొత్త వస్త్రాలతో కట్టిన జెండాపై ఉంచుతారు. ఇది తమ ఇంటిలోకి ప్రవేశించాలని చూసే దుష్టశక్తులను పార్రదోలి, తమ వారందరి శ్రేయస్సు కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. ఇది మంచి అదృష్టాన్ని కలుగు జేస్తుందని నమ్ముతారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళ నిర్వహించే శోభాయాత్రలలలో వందలాదిగా మహిళలు సంప్రదాయ దస్తులతో ద్విచక్రవాహనాలు నడుపుతూ, గుర్రపు స్వారీలు చేస్తూ ముందుకు సాగుతారు. మహిళలు చేసే నృత్యాలు కనువిందు చేస్తాయి.

మన తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగానూ, తమిళులు పుత్తాండు పేరుతో, మలయాళీలు విషు పేరుతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాలీలు పొయ్‌లా బైశాఖ్ గానూ ఉగాది వేడుకలు జరుపుకుంటారు.

మహారాష్ట్ర మరియు కొంకణ్ ప్రాంతాల్లో తమ లూధి సూర్య కాలమానాన్ని అనుసరించి వసంత కాలంలో సరికొత్త వత్సరం ఆరంభమవుతున్నట్లు ప్రత్యేక వేడుకలు జరుపుకుంటారు. ఈ సమయంలో కొన్ని పంటలు ఇంటికి చేరడటం కూడా గుడి పడ్వాను పండుగ కూడా జరుపుకునే సంప్రదాయం మరాఠీలలో ఉంది. పద్వా అనే పదం సంస్కృత పదమైన పడ్డావా నుండి వచ్చింది, అంటే చంద్రుని ప్రకాశవంతమైన దశ మొదటి రోజు. గుడి అంటే జెండా. ఒక ప్రకాశవంతమైన వస్త్రం, వేప ఆకులు మరియు దండలు అలంకరించబడిన ఒక కర్ర మహారాష్ట్ర గృహంలో బయట పడటంతో, గుడి పాడ్వా పేరు వచ్చింది. విక్రం క్యాలెండర్ ప్రారంభమైనట్లు గుర్తుచేస్తూ, బ్రహ్మ పురా ణం ప్రకారం, బ్రహ్మ ప్రపంచం సృష్టించిన రోజుగా కూడా పరిగణిస్తారు.



చరిత్రాత్మకంగా

లంకపై వానర సేనలతో కలసి లంకేధిసూడైన రావణుడితో యుద్ధం చేసిన రాముడు విజయం సాధించి, సీతతో కలిసి ఈ ప్రాంతం మీదుగా అయోధ్యకు వెళ్లుతున్న దశలో ఈ ప్రాంతానికి చెందిన పౌరులు శ్రీరాముడుని అనుసరిస్తూ, ఆయన విజయాన్ని ఆనందం క్షణంగా, వేడుకలను జరుపుకునేదిగా సూచించేలా సంబరాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విజయానికి చిహ్నంగా ఎల్లప్పుడూ ఎత్తబడినది జండాను ఎగరేస్తూ, ముందుకు సాగుతారు. 14 ఏళ్ళ తన వనవాసం ముగించుకుని రామపట్టాభిషేకం కోసం అయో ధ్యకు తిరిగి రాముడు వెళ్తూ విజయ చిహ్నంగా ఎగర వేసిన గుడి (జెండా) జ్ఞాపకం చేసుకుంటారు. ఈ క్రమంలో ప్రకృతిలో కొత్త వసంతం శ్రీరాముడుకి స్వాగతం చెప్పిన విషయానికి గుర్తుగా ఈ పండుగ నిర్వహించు కుంటున్నట్లు ఈ ప్రాంత వాసులు చెపుతారు.

విజయదరహాసం

చైత్ర మాసంలో జరిగే ఈ గుడి పాడ్వాను మరాఠీలు తమ ప్రాంతంలో న్యూ ఇయర్‌గా, కొత్త సంవత్సరాదిగా పరిగణిస్తారు. అలాగే అంత్యంత పవిత్రమైన దినంగా పరిగణిస్తారు. ఈరోజులలో మహారాష్ఠికులు వారి ఇళ్ళను అలంకరించడంతో పాటు ఊరు వాడలలో రోడ్లపైనా వీధులలోనూ అనేక రంగురంగుల రేంగోలీ, ముగ్గులతో తీర్చిదిద్దుతారు. వీటి మధ్య సాధారణంగా పసువు లేదా ఎర్ర రంగు యొక్క ప్రత్యేకంగా గుడి పేరుతో తయారు చేసే జెండాను ఉంచుతారు. తమ ప్రాంతాలలో లభించే పువ్వులు, మామిడి మరియు వేప ఆకులను ఓ కర్రకు కట్టి దానిపై వెండి లేదా రాగి పాత్రను తిరగవేసి అగ్ర స్థానంలో ఉంచుతారు. శ్రీరామ చరణాలు పాడుతూ అలంకరించిన ఈ గుడిని రంగోలిలతో తీర్చి దిద్దిన ఇంటి ముందు భాగంలో ఉంచుతు ఇంటి మొత్తం ప్రార్ధనలు జరుపుతారు. గుడి దుష్టలను పార్రదోలడానికి, ఇంటిలో శ్రేయస్సును మరియు మంచి అదృష్టాన్ని ఆహ్వానించాలని నమ్ముతారు. అలాగే ఈ రోజున, బ్రహ్మ బ్రహ్మ ఈ విశ్వాన్ని సృష్టిని ఆరంభించాడని నమ్ముతా రు సత్య యుగం ఈ రోజుతో ప్రారంభం అయినట్లు పరిగణించబడుతుంది. కాబట్టి ఈ రోజు చాలా పవిత్రమై నదిగా భావిస్తారు. అలాగే మహారాష్ట్ర యొక్క పురాణ పోరాట యోధు డు, ఛత్రపతి శివాజీ మహరాజ్, తన విజయం తర్వాత గుడి పాడ్వా జరుపుకున్నాడు. గుడిని పెంపొందించే సంప్రదాయం శివాజీ చేత ప్రారంభించ బడింది మరియు అప్పటినుండి, మరాఠీ కుటుంబాలు ఈ కొత్త సంవత్సరాదిని స్వాగతించటానికి అనుసరిస్తు వస్తున్నట్లు అక్కడి ప్రజలు, పురాణ వేత్తలు చెపుతారు. గుడి పాడ్వా మీద ఉంచిన వేపఆకులు ఈ రోజున తినడం వల్ల రక్తాన్ని శుద్ధి జరగటంతో పాటు శరీరం మరింత బలపడుతుందని ఆయుర్వేదంలో కూడా వేలాది ఏళ్ల క్రితమే చెప్పినట్లు ఈ ప్రాంత వాసులు విశ్వసిస్తారు.



'శోభ యాత్ర'

గుడి పద్వా సందర్భంగా మహారాష్ట్రలోని ముంబైతో పాటు పలు ప్రాంతాలలో ఆదివారం 'శోభ యాత్ర' జరిగింది. ఇది భారతీయ హిందూ ధర్మశాస్త్రాలు సూర్యకాల గమనాన్ని అనుసరించి ఏర్పాటు చేసిన క్యాలెండర్ ప్రకారం ఈ కొత్త సంవత్సరం ప్రారంభంలో శోభాయాత్రలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. ముంబైలో ఐదు ప్రాంతాలలో యాత్రలు జరుపు తుండగా థానే, దాదార్, కుర్లాలో పలు హిందూ సంస్దలు ఊరేగిం పులను (యాత్ర) నిర్వ హిస్తాయి ఈసందర్భంగా సాంప్రదాయ దుస్తులను ధరించిన వ్యక్తులు నృత్య మరియు సంగీతం విభావరు లను నిర్వహిస్తారు. ఈ సంగీ త ప్రదర్శనతొ నాటు సంప్రదాయ లెజిం నృత్యం, డాల్ తాషాస్ కూడా ఊరేగింపులో ప్రజలు పెద్ద ఎత్తున భాగమవుతారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ వేడుకలలో మహిళా భాగస్వామ్యం పెరుగుతూ వస్తుండటం విశేసం.



మహిళలే ప్రధాన ఆకర్షణ

బంగారు కొనుగోలు, కొత్త వాహనం లేదా సరికొత్త నిర్ణ యాలను ఈ రోజున ప్రారంభించడం సంపన్నంగా పరిగ ణిస్తారు అలాగే ఈ రోజున జరిగే ర్యాలీలలో మహిళలదే ప్రధాన పాత్ర ఇందులో మహిళలు సంప్రదాయదస్తులు ధరించి ఆడి పాడటమే కాదు సంప్రదాయ దుస్తుల్లోనే మోటా ర్ బైక్ ర్యాలీలో కూడా భారీ ద్విచక్ర వాహనాలు సైతం నడపడం ఆకర్షి స్తుంది. నవతరం మహిళలతో పాటు పాత తరం బైక్‌లపై రివ్వున సాగిపోవటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. స్థానికంగా ఉన్న సంప్రదాయాలను అనుసరించి ప్రత్యేకంగా మహిళలు తయారయ్యారు. సాంప్రదాయక ఆహారం శ్రీఖండ్ మరియు పూరణ్ పోలి వంటి సువాసనగల ఆహార పదార్థాలతో నిండుతుంది. కొంకణికులు తీపి బంగాళాదుంప, కొబ్బరి పాలు, బెల్లం మరియు బియ్యంతో తయారు చేసిన తీపి వంటకం అయిన కంగచిచి ఖీర్ తయారు చేస్తారు.



– సత్యగోపాల్, హైదరాబాద్



పంచె కట్టి.. పంచ్ డైలాగులు కొట్టి



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, సూపర్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న భారీ చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ చిత్రంలో మహేష్ ట్రెడిషనల్ లుక్‌తో ఉన్న పోస్టర్‌ను విడుదల చేశారు. సర్‌ప్రైజింగ్‌గా మహేష్ మొదటిసారి పంచె కట్టుతో కనిపించడం సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన టీజర్ ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వ్యూస్ సాధించింది.

మార్చి 25 నుంచి స్పెయిన్ షెడ్యూల్

ఈ సందర్భంగా స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. మాట్లాడుతూ "మన తెలుగు సంవత్సరాది పండగ కళ ఉట్టిపడే పంచె కట్టుతో ఉన్న పోస్టర్‌ను ఈరోజు విడుదల చేశాం. ప్రేక్షకులకు, అభిమానులకు మహేష్ కొత్త లుక్ కనువిందు చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించి ఓ పాట రాజు సుందరం నేతృత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. భారీ టెంపుల్ సెట్‌లో 100 డాన్సర్లు, 1000 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులతో చాలా గ్రాండ్ లెవల్‌లో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ఈనెల 25 నుంచి స్పెయిన్‌లో షెడ్యూల్ ఉంటుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా 'భరత్ అనే నేను' చిత్రాన్ని విడుదల చేస్తాం" అన్నారు.

కైరా అద్వాని, ప్రకాష్‌రాజ్, శరత్‌కుమార్‌లతోపాటు ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, పాటలు: రామజోగయ్యశాస్త్రి, సినిమాటోగ్రఫీ: రవి కె.చంద్రన్, ఎస్.తిరునవుక్కరసు, ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్!!



అదిరిందమ్మా శ్రీలేఖా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది పండుగనాడు ఇచ్చే ప్రతిష్టాత్మక 'కళారత్న' పురస్కారం ఈ సంవత్సరం ప్రముఖ సంగీత దర్శకురాలు ఎం.ఎం.శ్రీలేఖ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. 12వ యేటనే సినిమాలకు సంగీత దర్శకత్వం అందించడం మొదలుపెట్టిన శ్రీలేఖ, ఇంతవరకు 5 భాషలలో, 75 సినిమాలకు సంగీత దర్శకత్వం వహించిన ఏకైక మహిళా సంగీతదర్శకురాలిగా రికార్డు సృష్టించారు. దాసరి 'నాన్నగారు' సినిమాతో మొదలైన శ్రీలేఖ సంగీత ప్రస్థానం, మూవీ మొఘల్ రామానాయుడు 'తాజ్ మహల్, ధర్మచక్రం (వెంకటేష్), 'అదిరిందయ్యా చంద్రం, వంటి సూపర్‌హిట్ చిత్రాలతో పాటు శివయ్య, ప్రేమించు' లాంటి సందేశాత్మక చిత్రాలకు సంగీతం అందిస్తూ, మెలోడీ పాటలకు కేరాఫ్ అడ్రెస్‌గా పేరు తెచ్చుకున్నారు. సంగీత దర్శకురాలిగా తనకు మొదటి పాట రచన చేసిన సిరివెన్నెల సీతారామశాస్త్రితో కలిసి 'కళారత్న' పురస్కారం అందుకోవడం అదృష్ణంగా భావిస్తున్నానని శ్రీలేఖ అన్నారు!!

సుబ్రహ్మణ్యపురంలో ఏం జరగనుంది?



ఇటీవల 'మళ్ళీ రావా' వంటి ఓ వైవిధ్యమైన చిత్రంతో విజయాన్ని అందుకున్న సుమంత్-ఈషా రెబ్బా నటిస్తున్న చిత్రం 'సుబ్రహ్మణ్యపురం' ఉగాది పర్వదినాన లాంఛనంగా ప్రారంభమైంది. టారస్ సినీ కార్ప్ పతాకంపై ధీరజ్ బొగ్గరం-బీరం సుధాకర్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

పూజా కార్యక్రమాల అనంతరం హీరోహీరోయిన్లు సుమంత్, ఈషాపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి కథానాయకుడు నాగచైతన్య క్లాప్‌నివ్వగా, దర్శకుడు ప్రశాంత్‌వర్మ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. టైటిల్ లోగోను ఏపీ ఎంపీ జె.సి. దివాకర్‌రెడ్డి, కథానాయకుడు రాజశేఖర్, జీవిత సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీరం సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర, సుధాకర్‌రెడ్డి, లక్ష్మీసింధూజ, సుమ త్రిపురాన తదితరులు పాల్గొన్నారు!!







16-3-15

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ త్వరలో ఒక చిత్రాన్ని ప్రారంభించనుంది. ప్రముఖ నిర్మాత 'జెమినీ' కిరణ్ నిర్మించనున్న ఈ చిత్రానికి 'ఉయ్యాలా జంపాల, మజ్ను' చిత్రాల అనంతరం విరించి వర్మ దర్శకత్వం వహించనున్న మూడో చిత్రమిది. ఈ సంవత్సరం ద్వితీయ భాగంలో ఈ చిత్రం సెట్స్‌కు వెళ్లనుంది. ఆనంది ఆర్ట్సుకిది 15వ చిత్రం కాగా.. కళ్యాణ్‌రామ్‌కి16 వ చిత్రం కావడం విశేషం!!

ఛలో నర్తనశాల అంటున్న నాగశౌర్య



ఛలో'తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఐరా క్రియేషన్స్ నాగశౌర్య హీరోగా నటించే రెండో చిత్రం 'నర్తనశాల' ప్రారంభమైంది. ఉగాది పర్వదినాన సినీ అతిరథుల సమక్షంలో ఈ చిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు సంస్థ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వంశీ పైడిపల్లి, నందినిరెడ్డి, శ్రీనివాస్ అవసరాల, అజయ్ ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. వంశీ పైడి ఎల్లి హీరో నాగశౌర్యపై క్లాప్ కొట్టారు.

శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్న ఈ చిత్రంతో కృష్ణవంశీ దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేసిన శ్రీనివాస్ చక్రవర్తి దర్శకుడిగా పరిచయమౌతున్నాడు. నాగశౌర్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్, జయప్రకాష్ రెడ్డి, అజయ్, పోసాని, సత్యం రాజేష్, వెన్నెల కిషోర్, గుండు సుదర్శన్, జెమిని సురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరోయిన్లను ఎంపిక చేయాల్సి ఉంది. 'ఛలో' చిత్రం సాధించిన విజయంలో సముచిత ప్రాత పోషించిన మహతి స్వర సాగర్ 'నర్తనశాల'కు కూడా సంగీతమందిస్తుండగా.. ఆ చిత్రానికి ఎడిటింగ్ చేసిన కోటగిరి వెంకటేశ్వర్రావు ఈ చిత్రానికి కూడా ఆ బాధ్యత నిర్వహిస్తున్నారు. విజయ్ సి.కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు!!



యమ సందడిగా శబ్దం ప్రారంభం

నారా రోహిత్ హీరోగా పి.బి.మంజునాథ్ దర్శకత్వంలో శ్రీవైష్ణవి క్రియేషన్స్ పతాకంపై నారాయణరావు అట్లూరి నిర్మాణ సారధ్యం వహిస్తున్న చిత్రం 'శబ్దం' ప్రారంభోత్సవం అమరావతిలో జరిగింది. 'హిజ్ సైలెన్స్ ఈజ్ హిజ్ వెపన్' అనే ఆసక్తికరమైన ట్యాగ్ లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్ర ప్రారంభోత్సవ వేడుక పలువురు రాజకీయ మరియు సినీ ప్రముఖుల సమక్షంలో జరిగింది. కథానాయకుడు నారా రోహిత్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ మినిస్టర్ ప్రత్తిపాటి పుల్లారావు క్లాప్ కొట్టగా.. పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ కెమెరా స్విచ్చాన్ చేశారు మినిస్టర్ ప్రత్తిపాటి పుల్లారావు-ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ కలిసి దర్శకుడు పి.బి.మంజునాథ్‌కు స్క్రిప్ట్ ను అందించి, యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు!!

షడ్రుచుల సమ్మేళనం



ఉగాది అంటే ఇంట్లో పిండి వంటలు, బంధుమిత్రుల హడావిడి, థియేటర్లలో కొత్త సినిమాలే కాదు, యూట్యూబ్లో ఎన్నో సినిమాల పాటలు, టీజర్లు రిలీజ్ అవుతాయి. ఈ ఉగాది సందర్భంగా నితిన్- మేఘా ఆకాష్ తో కలసి నటించిన 'ఛల్ మోహన్ రంగ' ఆల్బమ్ విడుదల చేశారు.

ఈ చిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీమతి నిఖితా రెడ్డి సమర్పణలో, పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్, త్రివిక్రమ్ మరియు శ్రేష్ట్ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇంతకు ముందు విడుదలైన మూడు పాటలులాగానే ఆల్బమ్లో కొత్తగా విడుదలైన మిగతా మూడు పాటలు వివిధమైన శైలిలో ఉన్నాయి. ఈ చిత్రానికి తమన్ సంగీతం సమకూర్చుతున్న విషయం తెలిసిందే!!

కలువ కాలమానిని ఆవిష్కరణ



తెలుగు అంకెలు, తెలుగు మాసాలు తెలుగు భాషపై అవగాహన పెంపొందించే విధంగా కలువ కాలమానిని (క్యాలెండర్)ను రూపొందించారు. ఈ కార్యక్రమం న్యూస్ హెరాల్డ్ సంస్థ సౌజన్యంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త రఘురామరాజు, నిర్మాత రాజ్ కందుకూరి, దర్శకుడు వీరశంకర్, సినీ విమర్శకుడు కత్తి మహేష్, సినీ నటి పూనమ్‌కౌర్ తదితరులు హాజరయ్యారు. న్యూస్ హెరాల్డ్ చైర్మన్ మురహరి మహరాజ్, ఎడిటర్ రాంబాబునాయుడు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. రఘురామరాజు, రాజ్ కందుకూరి, వీరశంకర్, కత్తి మహేష్ చేతుల మీదుగా న్యూస్ హెరాల్డ్ సీఈవో అనిల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుతనం ఉట్టిపడేలా సాగింది. తెలుగు భాష విశిష్టతను, ప్రాధాన్యతను పలువురు ప్రముఖులు వివరించారు. పలు రంగాల్లో ప్రతిభ చూపిన పలువురికి కలువ అవార్డులతో సన్మానించారు!!

14 రీల్స్ ప్లస్ ప్రొడక్షన్ నెం.1






అప్పట్లో ఒకడుండేవాడు' చిత్రంతో విమర్శకుల ప్రశంసల్ని అందుకున్న సాగర్‌చంద్ర దర్శకత్వంలో వరుణ్‌తేజ్ హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేతలు రామ్ ఆచంట-గోపీ ఆచంట సంయుక్తంగా 14 రీల్స్ ప్లస్ అనే నూతన సంస్థ ద్వారా ప్రొడక్షన్ నెం. 1 గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు!!

జాంగిరిజిగిదంబ జంబలకిడిపంబ



శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధి ఇద్నాని హీరోహీరోయిన్లుగా శివం సెల్యూలాయిడ్, మెయిన్ లైన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై జె.బి.మురళీ కృష్ణ దర్శకత్వంలో రవి, జో జో జోస్, శ్రీనివాస్‌రెడ్డి.ఎన్ నిర్మిస్తున్న చిత్రం 'జంబ లకిడి పంబ'. ఉగాదినాడు ఈ సినిమా లోగోను అల్లరి నరేశ్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో హీరో శ్రీనివాస్‌రెడ్డి, నిర్మాత రవి, దర్శకుడు జె.బి.మురళీకృష్ణ, సహ నిర్మాత బి.సురేశ్ రెడ్డి, జో జో జోస్, శ్రీనివాస్ రెడ్డి.ఎన్ సహా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఇ.వి.వి.సత్యానారాయణ దర్శకత్వంలో రూపొందిన 'జంబలకిడిపంబ' అప్పట్లో ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే!!



హృదయనివాసి

శ్రీరాముడింట శ్రీకృష్ణుడంట' చిత్రంతో హీరోగా పరిచయమై బాలకృష్ణ జైసింహా'లో మంచి పాత్రలో కనిపించిన శేఖర్ వర్మ-మలయాళీ ముద్దుగుమ్మలు వివియా, విధ్య హీరోహీరోయిన్లుగా దత్తాత్రేయ ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు గాయాత్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నివాసి.

ఈ చిత్రం మెదటి లుక్ ఉగాదిరోజు విడుదల చేశారు. ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు-టి.వి.వి.ఎస్.ఎన్.వర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సతీష్ రేగెళ్ళ దర్శకుడు!!

యదార్ధ ఘటనకు ప్రతిబింబం కృష్ణం

పి.ఎన్.బి.క్రియేషన్స్ పతాకంపై యదార్ధ సంఘటనల ఆధాకరంగా తెలుగు, మలయాళం, తమిళ్ భాషల్లో రూపొందుతున్న చిత్రం 'కృష్ణం'. అక్షయ్ కృష్ణన్, అశ్వరియా ఉల్లాస్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దినేష్ బాబు దర్శకత్వంలో పి.ఎన్.బలరామ్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ విడుదలకు సిద్ధమవుతోంది. లహరి మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలకు యూట్యూబ్‌లో మంచి స్పందన వస్తోందని చిత్రబృందం చెబుతోంది!!





మీరు పాండవులేంటి?

రాహుల్‌పై భగ్గుమన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: బిజెపిపై సంచలన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం నాడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం నాడు కాంగ్రెస్ ప్లీనరీ ముగింపు సభలో బిజెపి నేతలపై రాహుల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎవరైతే రాముడి ఉనికిని ప్రశ్నించారో.. ఇప్పుడు ఆ పార్టీ యే పాండవులతో గుర్తింపు పొందాలని చూస్తోందన్నారు. హిందువులను, విశ్వాసాలను ఎగతాళి చేసిన పార్టీ ఇప్పుడు హిందూ దేవతల గురించి మాట్లా డడాన్ని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. సాంకేతికను కూడ ఇష్టపడని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. పారద ర్శకతను కాంగ్రెస్ పార్టీ ఏనాడు కూడ నమ్మదని చెప్పారు. పత్రికా స్వేచ్ఛ గురిం చి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ తన తండ్రి, నానమ్మ కాలంలో మీడి యాపై విధించిన ఆంక్షలను గుర్తుంచుకోవాలని సూచించారు. బిజెపి జాతీయ అధ్యక్షు డు అధ్యక్షుడు అమిత్ షా పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పై స్పందించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్ పై ఉన్న వ్యక్తి రాహుల్ గాం ధీ అన్నారు. షోహ్రబుద్దీన్ కేసుల్ అమిత్ షాకు సిబిఐ క్లిన్‌చిట్ లభించిం దన్నారు. అమిత్ షాపై ఎలాంటి కేసులు లేవని ఆమె చెప్పారు.

నిరుద్యోగం భారత్‌ను కబళిస్తుంది జాగ్రత్త

- కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన నోబెల్ విజేత
- తయారీ రంగం త్వరితంగా అభివృద్ధి చేయాలని సూచన
- కృత్రిమ మేథస్సు విషయంలో అప్రమత్తత అవసరం
- జపాన్ సూపర్ పవర్‌గా ఎక్కువ రోజులుండదు
- ఆసియాలో భారత్‌దే అగ్రస్థానమన్న పాల్ క్రూగ్మెన్

న్యూఢిల్లీ : భారత్‌లోతయారీ రంగం వృద్ధి చెందకపోతే భారీగా నిరుద్యోగం పెరిగిపోయే ప్రమాదం ఉందని నోబెల్ అవార్డు గ్రహీత, అమెరికా ఆర్థిక వేత్త పాల్ క్రూగ్మెన్ హెచ్చరించారు. కఎత్రిమ మేథస్సు అనే అంశంలో చాలా అప్రమత్తంగా ఉండా లని, భవిష్యత్తులో రోగ నిర్ధరణను వైద్యుడు చేసినప్పటికీ, అది దీని పరిధిలోకి వెళ్లే అవకాశం కూడా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి అంశాల వల్ల భారత్లోని సేవల రంగం తీవ్ర ప్రభావానికి గురవుతుందని క్రూగ్మెన్ వ్యాఖ్యానిం చారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూపర్ ‌పవర్‌గా జపాన్ ఎక్కువ కాలం ఉండలేదని, ఎందుకంటే అక్కడ పనిచేసే జనాభా తగ్గిపోవడమే దీనికి కారణమ న్నారు. చైనాలోనూ ఇలాంటి పరిస్థితే ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆసియాలో ఈ స్థానాన్ని భారత్ ఆక్రమిస్తుంది, కానీ కేవలం సేవల రంగం మీద ఆధారపడకుండా ఉత్పాదక రంగాన్ని అభివృద్ధి చేయాలని క్రూగ్మెన్ సూచించారు. పెరుగుతోన్న జనాభాకు అనుగుణంగా భారతదేశం లో ఉత్పాదక రంగం వృద్ధి చెందితే, వారికి ఉపాధి కల్పన మెరుగుపడు తుందని పేర్కొన్నారు. అలాగే భారత్లో పెరుగుతోన్న జనాభా ప్రపంచీకరణ ను తీవ్రంగా ప్రభావితం చేయగలదని అన్నారు. ప్రస్తుత యువతరం ఆర్థిక వ్యవస్థను పరిగెత్తించగలరు కానీ వారందరికి ఉద్యోగాలు చూపగలిగినపుడే ఇది సాధ్యమవుతుందని నోబెల్ విజేత వ్యాఖ్యానించారు.



భారత వృద్ధి చాలా ప్రత్యేకమైంది.. ప్రపంచీకరణలో సేవల రంగం వవృద్ధి చెందుతున్నట్టు భారత్‌లో తప్ప ప్రపంచంలోని ఎక్కడా కనిపించడ లేదని అన్న క్రూగ్మెన్, ప్రపంచీకరణలో ఇది చాలా కీలకమైందని అన్నారు. దీని వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ప్రత్యేకంగా భారత్ పురోగతి సాధించడానికి ముఖ్య కారణమని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా అభివృద్ధి చెందుతోన్న దేశాల్లో పెరుగుతున్న మధ్యతరగతి ఆదాయం గురించి కూడా ఆయన ప్రస్తావిం చారు. అందరూ చైనా గురించే ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు... కానీ ఇండి యా కూడా అందులో భాగమేన న్నారు. భారత్ ఇప్పటికీ పేద దేశమే అయినా, అదే స్థాయిలో ఉండిపోదని... భారత జీడీపీ శరవేగంగా వృద్ధి చెంది, వ్యాపార అనుకూల కేంద్రంగా మారిందని ప్రశంసించారు. కొనుగోలు శక్తి ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపాంతరం చెందిదని క్రూగ్మెన్ తెలిపారు. భారత్ అత్యంత వేగవంతమైనవృద్ధిరేటును నమోదు చేసిందని, దీనికి కారణం పనిచేసే వారి సంఖ్య పెరగడమేనని అన్నారు. జపాన్ నుంచి ఇటలీ, చైనా లాంటి దేశాలు మానవవనరుల లేమితో సతమతమవుతుంటే, భారత్ ఆ సమస్య లేదని అన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యాలు కల్పించే విషయమై ప్రధాని మాట్లాడుతున్నారని, ఇలాంటి ప్రయత్నాలు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదం చేస్తాయని

ఎర్రకోటపై రాహుల్ జెండా ఎగరేస్తారు

కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఆశాభావం



న్యూఢిల్లీ: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నిరునపేదల కష్టాన్ని దోచు కుంటోందని కాంగ్రెస్‌నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ విమర్శించారు. ఆదివారం జరిగిన ఏఐసీసీ ప్లీనరీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నా తల్లిదండ్రు లు కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారు. పార్టీ తరవున నిలబడటం నా ధర్మం. వచ్చే ఏడాది ఎర్రకోటపై రాహుల్ గాంధీ జెండా ఎగరేయాలి. కార్యకర్త లే పార్టీకి బలం. రాహుల్ నేతృత్వంలో వచ్చే ఏడాది ఎర్రకోటపై జెండా ఎగరే స్తాం. ప్రధానిగా పదేళ్ల పాటు మన్మోహన్‌సింగ్ అద్భుతమైన పాలన అందిం చారు. ఆయన పాలనలో ఆర్థిక వ్యవస్థ గుర్రంలా పరుగులు తీసింది అని అన్నారు.

వివాహాలకు సివిల్ ఒప్పంద చట్టం అవసరం

సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్



హైదరాబాద్: వివాహాలకు సైతం సివిల్ ఒప్పందం తరహా చట్టం అవసరమని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ అభిప్రాయపడ్డారు. సైఫాబాద్‌లో షహీ స్త్రీ వనరులు, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక చర్చా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెళ్లి ఒప్పందం నుంచి బయటకు రావాలను కుంటే భార్యా పిల్లలకు రక్షణ కల్పించేలాచట్టం ఉండాలన్నారు. పెళ్లి అనేది పరస్పర అంగీకారంతో కుదిరేఒక ఒప్పందం లాంటిదేనని ఇందిరా జైసింగ్ అన్నారు. కేవలం ఒకరికి నచ్చకపోతే ముమ్మారు తలాక్ ద్వారా బయటకు రావడమేమిటని ఆమె ప్రశ్నించారు.

ఆమె అంగీకారంతోనే సెక్స్

రేప్ కేసులో నిత్యానంద లాయర్ వాదన

బెంగళూరు: స్వయం ప్రకటిత దేవుడు స్వామి నిత్యానంద రేప్ కేసులో మరో ట్విస్ట్. పరస్పర అంగీకారంతోనే నిత్యానంద ఆమెతో సెక్‌లో పాల్గొన్నాడని అతడి తరవు న్యాయవాది నగేశ్.. కర్ణాటక హైకోర్టుకు తెలిపా డు. బాధిత మహిళ తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవా స్తవమనీ, తనను ఇబ్బందు లకు గురి చేయడా నికే రేప్ కేసు పెట్టారని ఇప్పటివం ‌కూ వాదిస్తున్న నిత్యానంద మొత్తానికి యూ-టర్న్ తీసుకున్నాడు. అది అత్యా చారంకాదు, పరస్పర అంగీ కారంతో జరిగిన శృంగారం అని చెప్పుకొచ్చా డు. మొత్తం మీద బాధిత మహిళతో సెక్స్‌లో మాత్రం పాల్గొన్నట్లు తాజా వ్యాఖ్యల ద్వారా తానేఅంగీకరించినట్లైంది. నిత్యా నంద తనను లైంగికంగా వేధించాడని, పలుమా ర్లు అత్యాచారం చేశాడని అతడి ఆశ్ర మంలో శిష్యురాలిగా ఉన్న ఓ మహిళ పోలీసు లకు పిర్యా దు చేసింది. దీనిపై 2010లో కేసు నమోదైంది.



బెంగళూరు సమీపంలోని బిడిది ఆశ్రమంలో నిత్యానంద తనపై అత్యా చారం చేశా డని ఆమె ఆరోపించింది. నిత్యం లైం గిక వేధింపులకు గురి చెయ్యడం వల్లే తాను ఆశ్రయం నుం డి బయటకు వచ్చేశానని తెలిపింది. నిత్యానంద మాత్రం తనకు సదరు మహిళతో ఎలాంటి సంబంధం లేదని, తనను అప్రతిష్ట పాలు చేయ డానికే ఈ ఆరో‌ఎణలు చేస్తున్నారనిదాడికి దిగారు. కేసు విచార ణలో భాగంగా గతంలో అతడు పురుషత్వ పరీక్షలు చేయించు కోవడానికి నిరాక రించడం, సుప్రీంకోర్టులో పిటి షన్ వేయగా చుక్కెదురైన విషయం తెలిసిందే. సినీ నటి రంజితతోనూ నిత్యానంద రాసలీలల ఉదంతం అప్పట్లో కలకలం సృష్టించింది.

విపక్షాలకు అంతసీన్ లేదు

అవిశ్వాసంపై విజయం సాధిస్తామని అమిత్‌షా ధీమా

న్యూఢిల్లీ : కేంద్రంపై ప్రవేశపెట్టిన అవిశ్వా సంపై అమిత్ షా స్పందించారు. తీర్మానాన్ని సునాయాసంగా ఓడిస్తామన్నారు. ఎన్డీఏకు 300మందికిపైగా సభ్యుల మెజార్టీ ఉందని ధీమా వ్యక్తం చేశారు. అవిశ్వాసం ఇంత ఆల స్యంగా ఎందుకు పెట్టారు... తాము తీర్మానాన్ని ఎదుర్కోవడానిక సిద్ధంగా ఉన్నామన్నారు. నిబంధనల ప్రకారం సభలో చర్చ జరగాల్సి ఉంటుందని... ఒకవేళ ఓటింగ్ జరిగినా అది నెగ్గదని కాంగ్రెస్, ఇతర పార్టీలకు బాగా తెలుసని అభిప్రాయపడ్డారు. అందుకే సభ సజావుగా జరగకుండా అట్టుకుంటున్నారని విమర్శించారు. ఒకప్పుడు ఇందిర వర్సెస్ మిగిలిన పార్టీలుగా



ఉండేదని... ఇప్పుడు మోదీ ఒకటైతే... ప్రతిపక్షాలన్నీ కలిపితే మరొక ఎత్తన్నారు. 2019 ఎన్నికల్లో ఇలాంటి పోరే ఉంటుందన్నారు. కాంగ్రెస్ విందు సమావేశం జరిపితే... తాము మాత్రం నేరుగా ప్రజలతోనే మమేకమవుతామని... ఆ పార్టీ ఏర్పాటు చేసిన విందుపై పరోక్షంగా స్పందించారు. విజయవంతమైన ప్రధానిగా మోదీ నిరూపించుకున్నారని... ప్రజలు మరోసారి ఆయనపై నమ్మకాన్ని చూపిస్తారా... లేక మరో కూటమికి ఓటేస్తారో వాళ్లే నిర్ణయించు కోవాలన్నారు. 2019లో గెలువుపై కాంగ్రెస్ కలలు కంటోందని... అవి కల్లలేనని ఎద్దేవా చేశారు. బీజేపీ 2014లో కంటే ఎక్కువ సీట్లలో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అన్ని రైళ్లలో సీసీటీవీలు, వైఫై ఏర్పాటు

రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్



లఖ్‌నవూ: త్వరలోనే అన్ని రైళ్లలో సీసీ టీవీలు, వైఫై సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఆది వారం ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఈ విష యాన్ని వెల్లడించారు. అన్ని రైల్వే స్టేషన్ల లో భద్రత, పరిశుభ్రమైన వాతావరణం, అన్ని సదుపాయాలు ఉండేలా చేసేం దుకు మా ప్రభుత్వం పనిచేస్తోంది. త్వరలోనే అన్ని రైళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం.. ప్రయాణికులకు వైఫై సదుపాయాన్ని కల్పించాలని నిర్ణ యించాం అని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్యాక్టరీగా రాయ్ బరేలి రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ఉన్న సమస్యలన్నీ పరిష్కరిం చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం యూపీలో రైల్వే వ్యవస్థను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదు. రైల్వేశాఖలో దాదావు 90వేల మందిని రికట్ చేసుకునే ప్రక్రియను ప్రారంభించాం అని ఆయన వెల్లడించారు.

దేశం దిగజారుతోంది

ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిప్పులు

న్యూఢిల్లీ: ఢిల్లీలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిప్పు లు చెరిగారు. జమ్ము కాశ్మీర్ విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానంతో పరిస్థి తి రోజురోజుకు మారుతోంద న్నారు. దేశ ఆర్థిక పరిస్థితి మోడీ సర్కార్ వైఫల్యానికి అద్దం పడు తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జమ్మూ కాశ్మీర్ విష యంలో మోడీ సర్కార్ తీరు సరిగా లేదన్నారు. రోజురోజుకు పరిస్థి తి దిగజారుతోందని, తరిచి చూస్తే సరిహద్దుల్లో అభద్రతా భావం నెలకొంటోందని, అంతర్గతం గా చూసినా బోర్డర్ పరంగా చూసినా ఇదే పరిస్థితి అన్నారు. మోడీ ప్రభుత్వం సంస్కరణలు జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దుతో ప్రజలు ఇబ్బంది పెట్టారని, ఉద్యోగాలు కోల్పోయార



న్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను సరిదిద్ది, మళ్లీ పట్టాలెక్కిం చాలంటే కాంగ్రెస్‌కు పెద్ద సవాల్ అవు తుందన్నారు. ఉద్యోగాల కల్పనలో ఎన్డీ యే విఫలమైందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ రెండు లక్షలు కూడా ఇవ్వలేదన్నారు. నాడు సోనియా గాంధీ మార్గదర్శకాలతో కొన్ని క్లిష్టమైన విషయాలను పరిష్కరిం చామని, పదేళ్ల యూపీఏ పాలనలో ఆమె మార్గదర్శకాలే తనకు ఎంతో బలాన్ని ఇచ్చాయని మన్మోహన్ తెలిపారు. పాకిస్తాన్, చైనాల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానాన్ని తప్పుబట్టారు. జమ్ము కాశ్మీర్ వివాదాన్ని మోడీ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందన్నారు. మన సరిహద్దులు సురక్షితంగా లేవని అర్థమవుతోందన్నారు. మోడీ విధానాల వల్ల ప్రపంచవ్యాప్తంగా భారత్‌కు ఉన్న పేరు చెడిపోతోందన్నారు.

చైనా ప్రధానిగా మళ్లీ లీ కెషాంగ్

నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్(ఎన్‌పీసీ) ఆమోద ముద్ర



బీజింగ్: చైనా ప్రధానిగా లీ కెషాంగ్ మరోమారు లాంఛనంగా ఎన్నికయ్యా రు. మరో ఐదేళ్లపాటు కెషాంగ్‌ను ప్రధానిగా కొనసాగించేలా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ చేసిన ప్రతిపాదనకు ఆ దేశ రబ్బరుస్టాంపు పార్లమెంట్‌గా పిలవబడే నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) ఆమోద ముద్ర వేసింది. చైనా ప్రభుత్వంలోని మరికొన్ని ఉన్నత పదవుల భర్తీకి ఎన్‌పీసీ అంగీకారం తెలిపింది. షి జిన్‌పింగ్‌ను చైనా అధ్యక్షునిగా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ శని వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. ఇటీవల చేపట్టిన రాజ్యాంగ సవరణ నేపథ్యంలో ఆయన జీవిత కాలం ఆ పదవిలో కొనసాగనున్నారు.

ఆసుపత్రిలో చేరిన లాలూ

- హఠాత్తుగా అస్వస్థత
- రిమ్స్‌లో చేర్పించిన జైలు అధికారులు
- హెల్త్ బులిటెన్ విడుదల చేయని వైద్యులు
- ఆర్జేడీలోఆందోళన
- రిమ్స్ చేరుతున్న కార్యకర్తలు
- వైద్యుల్ని కలసిన లాలూ కుమారులు



పాట్నా: దాణా కుంభకోణం కేసులో శిక్ష అనుభవిస్తూ బిర్సా ముండా సెంట్రల్ జైల్లో ఉన్న బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్(69) శనివారం రాత్రి హఠాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఆయన్ని హుటాహుటిన రాజేంద్రఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) ఆస్పత్రిలో చేర్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగం వైద్యులు పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. లాలూ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే లాలూ ఆరోగ్య పరిస్థితిపై ఇప్పటి వరకు ఆసుపత్రి వర్గాల నుంచి ఎలాంటి హెల్త్ బులిటెన్ విడుదల కాలేదు. మరోవైపు లాలూ ఆరోగ్య పరిస్థితిపై ఆర్జేడీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆయనకు సడన్గా ఏమయ్యింది? ఆస్పత్రిలో ఎందుకు చేరాల్సి వచ్చింది? ఇవే ప్రశ్నలు అందర్నీ వెంటాడుతున్నాయి. ఉన్నట్టుండి ఆయన్ను జైలు నుంచి హుటాహుటిన రిమ్స్ ఆస్పత్రిలో చేర్చడం పలు ఆలోచనలకు తావిస్తోంది. తండ్రి అనారోగ్య పరిస్థితి గురించి తెలియగానే తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పాట్నా నుంచి రాంచీకి చేరుకున్నారు. రిమ్స్‌కు వెళ్లి డాక్టర్లతో మాట్లాడారు. లాలూ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్జేడీ సీనియర్ నేత రఘువంశ్ ప్రసాద్ సింగ్తో పాటూ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు రిమ్స్ దగ్గరకు చేరుకున్నారు. లాలూ ఆరోగ్య పరిస్థితిపై వానంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అధినేతను చూసేందుకు అనుమతి ఇవ్వడం లేదని... ఆయన ఆరోగ్యం ఎలా ఉందో కూడా కనీసం సమాచారం ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఆయన అనారోగ్యంతో ఉన్నారని మీడియా ద్వారా తెలుసుకొని తామంతా ఆసుపత్రికి వచ్చినట్లు వారు పేర్కొంటున్నారు.

మళ్లీ రెచ్చిపోయిన పాక్

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి



శ్రీనగర్: పాకిస్తాన్ బలగాలు మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిం చి కాల్పులకు తెగబడ్డాయి. ఆదివారం ఉదయం జమ్మూకశ్మీర్ పూంచ్ జిల్లాలోని బాలకోటే సెక్టార్లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ రేంజర్లు కాల్పులు జరపగా, ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణా లు కోల్పోయారు. మృతులను చౌదరీ రంజా =న్ ఆయన భార్య మల్కా బీ, వారి ముగ్గురు కుమారులుగా గుర్తించారు. పాక్ కాల్పుల్లో రంజాన్ ఇద్దరు కుమార్తెలు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పాక్ కాల్పులకు దిగడంతో భారత బలగాలు కూడా దీటుగా బదులిస్తున్నాయి. ఆదివారం ఉదయం 7:45 గంటల నుంచి పాక్ కాల్పులు ప్రారం భించిందని ఆర్మీ అధికారులు తెలిపారు. జనా వాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడినట్లు చెప్పారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కఠినతరమైన పరిస్థితుల్లో పాకిస్తాన్ కాల్పులకు తెగబడటంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది. పాకిస్తాన్ లోని తమ దౌత్యాధికారులకు వేధింపులు ఎదురవు తుండ టంపై కూడా భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు భారత్‌లోని తమ అధికారులను కూడా వేధిస్తున్నారంటూ పాకి స్తాన్ ఈ నెల ఆరంభంలో అంతర్జాతీయంగా భారత్‌ను ఇరుకున పెట్టేందుకు విఫలయత్నం చేసింది.

శశికళ భర్త పరిస్థితి విషమం

మళ్లీ పెరోల్ ఇవ్వాలని శశికళ వేడుకోలు



చెన్నై: చిన్నమ్మ వీకే. శశికళ భర్త ఎం. నటరాజన్ తీవ్ర అస్వస్థతకు గుర య్యారు. ఆయనకు ఈనెల 16న గుండెనొప్పి రావడంతో హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. ఆయనకు గుండె సంబంధింత ఇన్‌ఫెక్షన్ రావ డంతో గ్లెనగ్లస్ గ్లోబల్ ఆసుపత్రిలో చేర్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నటరాజన్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నటరాజన్‌కు ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆయనకు వెంటిలేటర్ సదుపాయం తో శ్వాస అందిస్తున్నట్లు హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి షణ్ముగ ప్రియన్ వెల్లడించారు. గతేడాది అక్టోబర్‌లో కిడ్నీ ఆపరేషన్ కోసం ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం బాగానే ఉం దని పూర్తిగా కోలుకున్నట్లు బంధువులు తెలిపారు. భర్తను చూసుకునేందుకు శశికళ పెరోల్ ఇవ్వాల్సిందిగా కోరినట్లు సమాచారం. గతంలో కూడా ఆమె భర్త అస్వస్థతకు గురైన సమయంలో పెరోల్‌మీద బయటకు వచ్చారు. ఈ సారి కూడా మరోమారు పెరోల్ ఇవ్వాలని ఆమె జైలు అధికారులను కోరుతున్నట్లు సమాచారం

పాక్ దౌత్య అధికారి రాక మళ్లీ రద్దు?

- డబ్ల్యూటీఓకు హాజరుకారాదని పాక్ నిర్ణయం
- దౌత్యసిబ్బందిపై వేధింపుల ఆరోపణలే కారణం
- భారత్ నిలదీసే అవకాశాలున్నట్లు పాక్ భావన
- హై కమిషన్ లేకుండానే మార్చి23న వేడుకలు
- భారత కమిషన్‌ని వెనక్కి రప్పించబోమన్న భారత్




ఇస్లామాబాద్: తమ దౌత్యఅధికారులను వేధిస్తున్నారని భారత్, పాక్‌లు పరస్పర ఆరోప ణలు చేసుకోవడంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసు కున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చేవారం జరిగే డబ్ల్యూటీఓ మంత్రుల సమావేశాని హాజరుకారదని పాకిస్థాన్ నిర్ణయించింది. అలాగే ఇస్లామాబాద్‌లోని దౌత్య సిబ్బంది, వారి కుటుంబ సభ్యులపై వేధింపుల గురించి పాక్ వాణిజ్య మంత్రి భారత పర్యటన సందర్భంగా నిలదీయాలని భావిస్తుండగా, ఆయన తన పర్యట నను రద్దు చేసుకున్నారు. పాక్ నిర్ణయంపై భారత్ అధికారికంగా స్పందించక పోయినా, ఇరుదేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతోన్న ఉన్నతస్థాయి అధికా రుల వేధింపుల అంశా న్ని ఆ దేశం తప్పక పరిశీలించాల్సిన అవసరం ఉందని భారత అధికారులు డిమాండ్ చేస్తున్నారు. దౌత్యాధికారులను వేధించడం ఇదే తొలిసారి కాదని, గత 12 ఏళ్ల నుంచి ఇది కొనసాగుతోందని పేర్కొంటున్నారు.

మరోవైపు భారత్లోని తన దౌత్యాధికారి సోహయిల్ మహ్మద్‌ను తిరిగి పంప డంలో పాకిస్థాన్ తాత్సారం చేస్తోందని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి చేరుకునే వరకు ఆయన తిరిగి ఇండియా వెళ్లడం కుదరదని పాక్ మీడియాలో కథనాలు కూడా వెలువడు తున్నాయి. మార్చి 23 న ఢిల్లీలోని పాక్ హైకమిషన్ కార్యాలయంలో జరిగే పాకిస్థాన్ దినోత్సవ వేడుకలకు మహ్మద్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉండగా, ఆయన మాత్రం ఎప్పుడు తిరిగివస్తారో తెలియడం లేదు. ఇలా పాక్ హైకమిషనర్ లేకుండా ఈ వేడుకలు జరగడం ఇదే తొలిసారి. మహ్మద్ రాక గురించి సమా చారం లేదని, పార్లమెంటుపై ఉగ్రదాడి తర్వాత 2001-2002లో భారత్ పాక్ మధ్య ఏర్పడిన దౌత్యపరమైన ప్రతిష్టంభనను పునరావృతం కానుందని భారత అధికారులు అంటున్నారు.

అయితే పాక్‌లోని భారత్ హైకమిషనర్ అజయ్ బిసారియాను వెనక్క రప్పించే ప్రయత్నాలను కేంద్రం చేయడంలేదని విదేశాంగ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు స్వల్పకాలిక వ్యూహాత్మక లాభాల కోసం తమపై కక్షసాధింపు చర్యలకు భారత్ పాల్పడుతోందని పాక్ ఆరోపిస్తుంది. ఇరు దేశాలకు చెందిన మహిళలు, వయోవద్ధులై ఖైదీలను అప్పగింతపై భారత్, పాక్‌ల మధ్య మార్చి 7 న ఒప్పందం కుదిరిన తర్వాత పాక్ దౌత్యాధికారులు ఒక్కొక్కరుగా మన దేశం విడిచిపెట్టిపోతున్నారు.

అవిశ్వాస తీర్మానానికి సిపిఎం మద్దతు

జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడి



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వనందుకు నిరసనగా ఎన్డీయే ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి తాము మద్దతిస్తామని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేము అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తున్నాం.. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల విషయంలో భాజపా నిస్సిగ్గుగా ప్రజల్ని మోసం చేసింది. ప్రత్యేక హోదాకు హామీ ఇచ్చింది వేరెవరో కాదు, భాజపాయే. యూపీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించినప్పుడు అప్పటి ప్రధాని ఐదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నప్పుడు... వచ్చేది తమ ప్రభుత్వమే కాబట్టి పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. నేను స్వయంగా ఆ చర్చల్లో పాల్గొన్నాను. అధికారికంగానే వారీమాట చెప్పారు. ఇప్పుడెందుకు చేయడం లేదు? వారిచ్చిన హామీనే వారు ఉల్లంఘిస్తున్నారు. అది ఆమోదయోగ్యం కాదు. అవిశ్వాస తీర్మానంపై చర్చలో వారి మోసాన్ని ఎండగడతాం అని ఏచూరి తెలిపారు.

బెంగళూరు కంపెనీపై ద్రవిడ్ కేసు



బెంగళూరు : రూ.4 కోట్ల మేర తనను మోసం చేశారంటూ భారత మాజీ క్రికెటర్ ద్రవిడ్ బెంగళూరుకు చెందిన ఓ కంపెనీపై కేసు పెట్టారు. మార్చి 12న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన ఓ న్యూస్ ఏజెన్సీకి చెప్పారు. విక్రమ్ ఇన్వెస్టిమెంట్స్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు కంపెనీలో రూ.20కోట్ల మేర పెట్టుబడులు పెట్టినట్లు ఆయన వెల్లడించారు. కానీ రూ.16కోట్లు మాత్రమే వెనక్కి వచ్చాయని, ఇం కా ఆ కంపెనీ రూ.4కోట్లు ఎగ్గొట్టిందని ఆయన ఇందిరానగర్ పోలీసులకు ఇచ్చిన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఫిర్యాదును బనశంకరి పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేశారు. పోంజీ పథకంలో పెట్టుబడులు పెడితే 40శాతం రాబడి వస్తుందని బెంగళూరులోని విక్రమ్ ఇన్వెస్ట్‌మెం ట్ కంపెనీ పలువురు క్రీడాకారులను మోసం చేసింది. దాదావు 800 మందిని రూ.500 కోట్ల మేర మోసగించినట్లు తేలింది. ఈ కంపెనీ యజమానులు రాఘవేంద్ర శ్రీనాథ్‌తో పాటు ఏజెంట్ సూత్రమ్ సురేశ్, నరసింహమూర్తి, కేజీ.నాగరాజ్, ప్రహ్లాద్‌ను బెంగళూరు పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ పోంజీ పథకంలో పెట్టుబడులు పెట్టి మోస పోయి న వారి జాబితాలో సైనా, ప్రకాశ్ పదుకొణె కూడా ఉన్నారు. బాలాజీ అగరబత్తీ కంపెనీ యజమాని పీఆర్ బాలాజీ విక్రమ్ ఇన్వెస్ట్‌మెంట్‌పై ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది.

ట్రై సీరీస్ భారత్ వశం

- నాలుగు వికెట్ల తేడాతో బంగ్లా చిత్తు
- రైనా, ధావన్ విఫలం
- అర్ధ శతకంతో ఆదుకున్న రోహిత్
- మిడిలార్డర్‌లో రాహుల్, పాండ్యా బాధ్యతాయుత ఇన్నింగ్స్
- చివర్లో మ్యాచ్‌ని గెలిపించిన దినేశ్ కార్తీక్
- బంగ్లా యంగ్‌స్టార్ సబ్బీర్ శ్రమ వృధా
- భారత్ ఖాతాలోకి టీ20 మూక్కోణపు సీరీస్





కొలంబో : శ్రీలంకలో జరిగిన ముక్కోణపు టీ 20 సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆఖరు వరకూ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది. దినేశ్ కార్తీక్ చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. 8 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 29 పరుగులు సాధించి కీలక పాత్ర పోషించాడు. భారత్ చివరి మూడు ఓవర్లలో 34 పరుగులు కావాల్సిన సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన దినేశ్ కార్తీక్ చెలరేగి ఆడాడు. విజయం భారత్ చేజారి పోయిందనుకున్న తరుణంలో దినేశ్ కార్తీక్ ఎప్పటికీ గుర్తిండిపోయే ఇన్నింగ్స్‌తో మైమరిపించాడు. ఓవరాల్‌గా ట్రై సిరీస్‌ను దినేశ్ కార్తీక్ గెలిపించి భారత్ అభిమానుల్ని ఆనందంలో ముంచెత్తాడు.

బంగ్లా నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 32 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. శిఖర్ ధావన్(10), రైనా(0)లు తీవ్రంగా నిరాశపరిచారు. కాగా, రోహిత్ శర్మ (56) బాధ్యతాయుతంగా ఆడాడు. 42బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. ఇక మనీష్ పాండే (28), రాహుల్ (24) మోస్తరుగా ఆడారు. అయితే ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన విజయ్ శంకర్ బంతుల్ని అనవసరంగా వృఎథా చేసి మ్యాచ్‌ను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. కాగా, ఆ తరుణంలో దినేశ్ కార్తీక్ టీ20 మ్యాచ్ ఎలా ఆడాలో చూపించి ప్రేక్షకుల్ని కనువిందు చేశాడు. ప్రధానంగా ఆఖరి ఓవర్‌లో 12 పరుగులు రావాల్సిన సమయంలో తొలి రెండు బంతులకు పరుగు మాత్రమే వచ్చింది. ఇక మూడో బంతికి కార్తీక్ పరుగు సాధించగా, నాల్గో బంతికి విజయ్ శంకర్ ఫోర్ కొట్టాడు. ఐదో బంతికి విజయ్ శంకర్ క్యాచ్ రూపంలో అవుట్ కావడంతో ఆఖరి బంతికి సిక్సర్ అవసరమైంది. అదే సమయంలో స్ట్రైకింగ్‌కు వచ్చిన దినేశ్ కార్తీక్ ఎటువంటి తడబాటు లేకుండా చివరి బంతిని సిక్స్ కొట్టి భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

అంతకుముందు బంగ్లాదేశ్ 167 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. షబ్బీర్ రెహ్మాన్ దూకుడుగా ఆడి బంగ్లాదేశ్‌కు గౌరవప్రదమైన స్కోరు సాధించిపెట్టాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా దాటిగా బ్యాటింగ్ చేసి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. 50 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 77 పరుగులు సాధించాడు. టాస్ గెలిచిన భారత్ ముందుగా బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దాంతో బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లిటాన్ దాస్ (11), తమీమ్ ఇక్బాల్ (15), సౌమ్య సర్కార్ (1)లను స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు. అయితే షబ్బీర్ రెహ్మాన్ మాత్రం సమయోచితంగా చెలరేగి ఆడాడు. మంచి బంతుల్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూనే, చెడ్డ బంతుల్ని బౌండరీ దాటించాడు. మొహ్మదుల్లా(21)తో కలిసి 36 పరుగుల్ని జత చేసిన తర్వాత షబ్బీర్ చెలరేగి ఆడాడు. ఆ క్రమంలోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత మరింత ప్రమాదకరంగా మారాడు. కాగా, షబ్బీర్ ఏడో వికెట్‌గా పెవిలియన్ చేరడంతో బంగ్లాదేశ్ స్కోరులో వేగం తగ్గింది. కాగా, చివర్లో మెహిదీ హసన్(19 నాటౌట్; 7 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్) బ్యాట్ ఝుళిపించడంతో బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. భారత బౌలర్లలో చాహల్ మూడు వికెట్లు సాధించగా, జయదేవ్ ఉనాద్కత్ రెండు వికెట్లు తీశాడు. వాషింగ్టన్ సుందర్‌కు వికెట్ దక్కింది.

షబ్బీర్ ఒంటరి పోరాటం..

పవర్‌ప్లే లోపే బంగ్లాదేశ్ కీలక మూడు వికెట్లు చేజార్చుకోవడంతో ఇన్నింగ్స్ నిలబెట్టే బాధ్యత వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ షబ్బీర్ రహ్మాన్ తీసుకున్నాడు. అనవసరపు షాట్లకు పోకుండా, కేవలం చెత్త బంతులనే శిక్షించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. షబ్బీర్ సహాయంగా ప్రమాదకర ముష్ఫికర్ రహీం 9 (12) నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. కానీ 10.1 ఓవర్‌లో చాహల్ బంతిని ఆడబోయి బౌండరీ లైన్ వద్ద విజయ్ శంకర్ చేతికి చిక్కాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహ్మదుల్లా (21) దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా, 14.2 ఓవర్‌లో లేని పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. అనంతరం 18 ఓవర్‌లో పేస్ బౌలర్ ఉనద్కత్ షబ్బీర్, రుబేల్ హసన్ వరుసగా ఔట్ చేసి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను మరింత కట్టడి చేశాడు. భారత బౌలర్లలో చాహల్ మూడు వికెట్లు తీయగా, ఉనద్కత్ రెండు వికెట్లు తీశాడు.

పరాజయం పరిపూర్ణం

- ఆఖరు వన్డేలోనూ ఆసీస్ విక్టరీ
- 3-0తో సిరీస్ కోల్పోయిన భారత మహిళల జట్టు



వడోదర : ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత మహిళల జట్టు 3-0తో కోల్పోయింది. పరువు నిలబెట్టుకోవడానికి మిగిలిన ఆఖరి వన్డేలోనూ భారత బ్యాట్స్ ఉమెన్ చేతులెత్తేశారు. ఆస్ట్రేలియా నిర్దేశించిన 333 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత మహిళలు 235పరుగులకే ఆలౌట్ అయ్యారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్ హేలీ 133 (115 బంతుల్లో; 17 ఫోర్లు, 2 సిక్సలు) సెంచరీతో కదం తొక్కి జట్టు భారీ స్కోరు సాధిం చేలా తోడ్పాటునందించింది. మరో బ్యాట్స్ ఉమెన్ హేనస్ 43(39బంతుల్లో; 5స4), గార్డనర్ 35 (20 బంతుల్లో 6 ఫోర్లు) చివర్లో దూకుడుగా ఆడటంతో ఆస్ట్రే లియా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 332 పరుగులు సాధించింది.

మళ్లీ తడబడిన భారత్..

సిరీస్ ఆరంభం నుంచి తడబడుతూ వస్తున్న భారత మహిళల జట్టు ఆఖరి వన్డేలోనూ వైఫల్యాల పరంపరను కొనసాగించింది. 333 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు రిడగ్స్ 42 (41 బంతుల్లో; 7 ఫోర్లు), స్మృతి మంథాన 52 (42 బంతుల్లో; 10 ఫోర్లు) శుభారంభం ఇచ్చారు. దీంతో భారత్ 13 ఓవర్లకే 100 పరుగులు చేరుకుంది. కానీ అనంతరం వరుస రెండు బంతుల్లో ఓపెనర్ల వికెట్లు పడిపోవడంతో మిగతా బ్యాట్స్ ఉమెన్ ఒత్తిడికి గురయ్యారు. ఈ క్రమంలో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ మిథాలీ రాజ్ 21 (38 బంతుల్లో; 1 ఫోర్) నిలదొక్కుకునే ప్రయత్నం చేసినా 28.5ఓవర్‌లో జోనాస్సెన్ బౌలింగ్‌లో హేన్స్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. అనంతరం దీప్తి శర్మ 36 (49 బంతుల్లో; 4 ఫోర్), స్మృతి వేర్మా 30 (35 బంతుల్లో; 3 ఫోర్లు, 1 సిక్స్) ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేసినా మిగతా బ్యాట్స్ ఉమెన్ నుంచి ఎలాంటి సహకారం లభించకపోవడంతో భారత్ 44.4 ఓవర్లకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నికోలా కారే, వెల్లింగ్టన్ చెరో ఐదు వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర పోషించారు.

ఔను... మా వాళ్లది తప్పే : బీసీబీ



కొలంబో : మైదానం బయటా, లోపలా అసహానాన్ని ప్రదర్శించి, క్రీడాస్ఫూర్తినే దెబ్బతీసేలా తమ జట్టు ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు పట్ల చింతిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. శుక్రవారం రాత్ర బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో గందరగోళం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనిలోభాగంగా బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబ్ అల్ హసన్ బౌండరీ లైన్ దగ్గర నిల్చొని ఆడకుండా వచ్చేయాలంటూ తమ ఆటగాళ్లకు సంజ్ఞలు చేయడం, మరోవైపు రిజర్వు బెంచ్ ఆటగాడు నూరుల్ హసన్ సైతం నేరుగా శ్రీలంక కెప్టెన్ పెరీరాను వేలు ఎత్తి చూపిస్తూ దూకుడుగా వ్యవహరించడంతో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ చివరి ఓవర్లో గందరగోళ వాతావరణం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో క్రీడా స్ఫూర్తి దెబ్బతినేలా ప్రవర్తించినందుకు గానూ తమ జట్టు ఆటగాళ్లను మందలించినట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పేర్కొంది. అదేవిధంగా మైదానంలో తమ జట్టు ఆటగాళ్ల ప్రవర్తన తీరు అంగీకార యోగ్యంగా లేదంటూ బీసీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మ్యాచ్‌కు ఉన్న ప్రాధాన్యత మూలంగా ఆటగాళ్లు హద్దులు మీరి ప్రవర్తించి ఉండవచ్చు. కానీ, క్రీడాస్ఫూర్తి దెబ్బతినేలా ప్రవర్తించడం మాత్రం అంగీకరించలేని అంశం. మైదానంలో తమ జట్టు ఆటగాళ్లు చేసింది తప్పేనని బీసీబీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇకపై క్రీడాస్ఫూర్తి దెబ్బతినేలా ప్రవర్తించరాదని ఆటగాళ్లకి బీసీబీ ఆదేశించినట్లు తెలిసింది.

షమీపై ప్రశ్నల వర్షం



న్యూఢిల్లీ : టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీపై భార్య హసీన్ జహాన్ ఆరోపణల నేపథ్యంలో బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. శనివారం షమీ భార్యను ఈ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. నలుగురు అధికారులు షమీ భార్యపై ప్రశ్నల వర్షం కురిపించగా.. ఆమె తడబడుతూ వారికి సమాధానమిచ్చారు. ఈ క్రమంలో తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల బృఎందం ఆదివారం అమ్రోహాలోని పేసర్ షమీ ఇంటికి చేరుకున్నారు. ఆదివారం క్రికెటర్ ఇంటికి చేరుకున్న అవినీతి శాఖ అధికారులు షమీని, కుటుంబసభ్యులను ప్రశ్నిస్తున్నారు. షమీ ప్రవర్తన, అతడు ఎలా ఉండేవాడు అతడికి సంబంధించిన వ్యక్తిగత అంశాలపై కుటుంబసభ్యులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. షమీకి చాలా మంది మహిళలతో వివాహేతర సంబంధాలు ఉన్నాయని, తనపై వేధింపులకు పాల్పడ్డాడని హసీన్ జహాన్ ఆరోపించారు. దాంతో పాటుగా పాకిస్తాన్ మహిళతో నగదు తీసుకుని క్రికెట్ మ్యాచ్‌లు ఫిక్సింగ్ చేశాడంటూ కీలకమైన ఆరోపణలు చేసిన ఆడియో టేపులను అధికారులు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. హసీన్ నా మాజీ భార్య అంటూ, ఆమెతో తనకు ఇద్దరు పిల్లలు పుట్టారంటూ ఓ వ్యక్తి బయటకు రావడంతో షమీ భార్య కాస్త తగ్గినట్లు కనిపించారు.

షమీ భార్య హసీన్ జహాన్ ఫిర్యాదు నేపథ్యంలో సుప్రీం కోర్టు నియమించిన సీవోఏ కమిటీ ఆదేశానుసారం బీసీసీఐ అవినీతి నిరోధక విభాగ అధికారులు విచారణ చేపట్టారు. వారంలో రోజుల్లోగా దీనిపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని గడువు ఇచ్చారు. అధికారుల నివేదిక మీద షమీ క్రికెట్ కెరీర్ (భవిష్యత్తు) ఆధారపడి ఉంటుంది. మరోవైపు భార్య తనపై చేసిన ఆరోపణలు నిజమని తేలితే తనకు మరణశిక్ష విధించాలంటూ షమీ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.



కెరీర్‌ను దెబ్బతీసేందుకే ఈ కుట్ర : షమి

తన కెరీర్‌ను దెబ్బతీసేందుకే తన భార్య హసిన్ జహాన్ ఆరోపణలు చేస్తోందని భారత క్రికెట్ జట్టు బౌలర్ మహ్మద్ షమి అన్నారు. ఆదివారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ చేసేందుకు పోలీసులకు నేను, నా కుటుంబసభ్యులు పూర్తిగా సహకరిస్తున్నాం. నా భార్య నామీద చేసిన ఆరోపణల్లో సగం నిరూపించలేకపోయింది. ఇంకా ఆమె ఏం చేస్తుందో నేను చూస్తాను. ఈ వివాదాన్ని 7-8రోజుల్లో పరిష్కరించాలని ప్రయత్నించాను. కానీ తను బహిర్గతం చేసింది. ఇక నాకు ఎటువంటి అవకాశం లేకుండా చేసింది. అందుకే దీన్ని న్యాయబద్ధంగా పరిష్కరించాలని అనుకుంటున్నాను. నా క్రికెట్‌కు దీనికి ఎటువంటి సంబంధం లేదు. నా కెరీర్‌ను దెబ్బతీసేందుకు పన్నిన కుట్ర ఇది. బీసీసీఐని నేను ఒకటే కోరుకుంటున్నాను. వీలైనంత త్వరగా ఈ కేసు విచారణ ప్రారంభించాలని అభ్యర్థిస్తున్నాను. నేను అమాయకుడిని అని నిరూపితమైతే.. నేను నా ప్రాక్టీస్‌ను మళ్లీ ప్రారంభిస్తా అని ఆయన పేర్కొన్నారు. ఇతర మహిళలతో సంబంధాలు ఉన్నాయని, మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని, హత్యాయత్నం చేశాడని, ఓ పాకిస్థానీ అమ్మాయి నుంచి షమి డబ్బులు తీసుకున్నాడని అతడి భార్య ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సీఓఏ అధినేత వినోద్ రాయ్ విచారణకు ఆదేశించారు.

కోహ్లి సరసన షబ్బీర్



బంగ్లాదేశ్ ఆటగాడు షబ్బీర్ రెహ్మాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒక అంతర్జాతీయ టీ 20 ఫైనల్ మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో షబ్బీర్ ఐదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకలో ముక్కోణపు టీ 20 సిరీస్‌లో భాగంగా భారత్‌తో ఫైనల్ మ్యాచ్‌లో షబ్బీర్ 77 పరుగులు సాధించాడు. ఫలితంగా భారత కెప్టెన్ విరాట్ కోహ్లి సరసన షబ్బీర్ నిలిచాడు. 2014లో లంకేయులతో జరిగిన టీ 20 తుది పోరులో కోహ్లి 77 పరుగులు నమోదు చేశాడు. ఇది టీ 20 ఫైనల్ మ్యాచ్‌ల్లో ఐదో అత్యుత్తమం కాగా, తాజాగా ఆ స్థానంలో షబ్బీర్ కూడా చేరిపోయాడు. ఇక టీ 20 ఫైనల్ మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు శామ్యూల్స్(వెస్టిండీస్) పేరిట ఉంది. 2016లో శామ్యూల్స్ అజేయంగా 85 పరుగులు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

రాజస్థాన్ రాయల్స్ ప్రచారగీతం రిలీజ్



ముంబయి : రెండేళ్ల నిషేధం అనంతరం తిరిగి ఐపీఎల్‌లోకి అడుగుపెడుతున్న రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్‌ను ఘనంగా ఆరంభించే పనిలో ఉంది. ఎప్పుడూ నూతన విధానాలు అవలంబిస్తూ..అందరికంటే విభిన్నంగా ఉండే ఈ జట్టు ఈసారి కూడా అదే రీతిలో ముందుకు సాగుతోంది. ఇప్పటివరకూ కనీసం ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కూడా ఆడని ఆటగాళ్లని ఎంపిక చేసి వారిని క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేయడం, పేరున్న వెటరన్ ఆటగాళ్లని కొనుగోలు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేయడం.. ఇలా ఒక్కటేమిటి రాజస్థాన్ రాయల్స్ ఏది చేసినా అది కొత్తగానే ఉంటుంది. దీనిలో భాగంగా 2018 సీజనులో తొలిసారిగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా తమ జట్టు కెప్టెన్‌ను ప్రకటించి మరోసారి వార్తల్లో నిలిచింది. అనంతరం ఫ్రాంఛైజీలంతా విదేశీ కోచ్‌ల బాట పడుతుంటే రాజస్థాన్ రాయల్స్ మాత్రం స్వదేశీ మాజీ క్రికెటర్ అమోల్ ముజుందార్‌ను బ్యాటింగ్ కోచ్‌గా ఎంచుకుంది. అది కూడా ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఇలా రాజస్థాన్ రాయల్స్ ఏది చేసినా అది కొత్తగానే ఉంటుందని మరోసారి నిరూపించింది. ఇక ఈ సీజనుకు గానూ రాజస్థాన్ రాయల్స్ తమ ప్రచార గీతాన్ని విడుదల చేసింది. రాజస్థాన్ రంగులతో కూడిన ప్రచార గీతం ఎప్పుడూ మాకు ప్రత్యేకమే. ఫిర్ హల్లా బోల్.. అంటూ ప్రారంభమవుతున్న ఈ గీతాన్ని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు అంకితం చేస్తున్నాం. రెండేళ్ల నిషేధం అనంతరం తిరిగి మైదానంలోకి అడుగుపెడుతున్న మేము.. ఈ ప్రచార గీతం అభిమానులను తిరిగి దగ్గర చేస్తుందని ఆశిస్తున్నాం. ఈ గీతం ప్రతి అభిమాని పెదాల మీద ఉంటుందని రాజస్థాన్ రాయల్స్ సహయాజమాని మనోజ్ బదాలే పేర్కొన్నారు. రాజస్థాన్ జానపద గాయకురాలు ఇలా అరుణ్ ఈ గీతాన్ని ఆలపించారు. రాజస్థాన్ గ్రామీణ అందాలతోపాటు, అక్కడి సంస్కృతిని ప్రతిబింబించేలా ఉన్న ఈ ప్రచార గీతం ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·